Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 39 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, బుధవారం 05-02-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9959479375

## పరుగో పరుగు.. గోల్డ్ ఆల్ టైమ్ రికార్డు..



సామాన్యులకు పసిడి ధరలు చుక్కలు చూపెడుతున్నాయి. రోజురోజుకు అందని ద్రాక్షగా బంగారం ధరలు దూసుకుపోతున్నాయి. పెళ్లిళ్ల సీజన్ వేళ పసిడి ధరలు భయపెడుతున్నాయి. ఎప్పుడూ లేనంతగా రికార్డు ధరలు పలుకుతున్నాయి.లక్ష రూపాయల వైపు బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. దీంతో సామన్య ప్రజలు బంగారం కొనలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఇక, మంగళవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు భారీగా పెరిగాయి. 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.1,050 పెరిగి రూ.78,100లకు చేరింది. 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,150 పెరగడంతో రూ.86,000కు పెరిగింది. దీంతో కొనుగోలు దారులు బెంబేలెత్తుతున్నారు. ఇక కేజీ సిల్వర్ రేటు రూ.1,000 తగ్గి రూ.1,06,000లకు చేరింది. ఎపిలోని విజయవాడ, విశాఖపట్నం నగరాల్లోనూ దాదాపు ఇవే ధరలు ఉన్నాయి.

### వాళ్లను పంపేందుకు ముహూర్తం కావాలా..?

## అస్సాం ప్రభుత్వంపై సుప్రీం సీరియస్



**న్యూఢిల్లీ:** అక్రమ వలసదారులపై అమెరికా ఉక్కుపాదం మోపి వారివారి దేశాలకు వెనక్కి పంపుతుంటే.. భారత్‌లో మాత్రం అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి నెలకొంది. అక్రమంగా భారత్‌లో చొరబడి నివసిస్తున్నవారిని వెనక్కి పంపకుండా కాలయాపన చేస్తున్న అస్సాం ప్రభుత్వంపై ఏకంగా సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అక్రమ వలసదారులపై అమెరికా ఉక్కుపాదం మోపి వారివారి దేశాలకు వెనక్కి పంపుతుంటే.. భారత్‌లో మాత్రం

మిగతా 2లో

## ఢిల్లీ సిఎం ఆతిశీపై పోలీసుల ఎఫ్ఐఆర్



**న్యూఢిల్లీ :** ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసిసి)ని ఉల్లంఘించారని, విధి నిర్వహణలోని ప్రభుత్వోద్యోగులను అడ్డుకున్నారని ఆరోపిస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి, కల్కాజి నియోజకవర్గం ఆప్ అభ్యర్థి ఆతిశీపై ఢిల్లీ పోలీసులు మంగళవారం ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీస్ అధికారి ఒకరు తెలియజేశారు. ఫతే సింగ్ మార్గ్‌లో డ్యూటీలో ఉన్న ఒక అధికారిని అడ్డుకున్న

మిగతా 2లో



### ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు

## సర్వం సిద్ధం

- 70 స్థానాలకు ఎన్నికలు
- ఓటు వేయనున్న 1.55 కోట్ల వయోజనులు
- బీజేపీ, ఆప్, క్రాంగ్రెస్ మధ్య త్రిముఖ పోటీ..
- ప్రచారంలో ముందంజలో బీజేపీ ఆప్ సైతం దూకుడు..
- పోలింగ్ నేపథ్యంలో అణువణువునా గస్తీ..
- మొత్తం 35వేల మంది పోలీసుల మోహరింపు
- హాట్ స్పాట్ లలో భారీగా బందోబస్తు
- ముమ్మరంగా వాహనతనిఖీలు
- డబ్బు పంపిణీని అడ్డుకునేందుకు ప్రత్యేక దృష్టి సీసీ కెమెరాలతో నిరంతర నిఘా..


2లో




- అన్ని రాష్ట్రాలలోనూ సర్వేకు వత్తిళ్లు
- కుల గణనతో బిసి, ఎస్సీ, మైనార్టీలకు న్యాయం
- సుప్రీం కోర్టు సూచనలకు అనుగుణంగా రిజర్వేషన్లు
- మీడియాకు వివరాలు అందించిన రేవంత్ రెడ్డి

# కుల గణన దేశానికే మార్గ దర్శకం

**- రేవంత్ రెడ్డి**



అసెంబ్లీలోని తన ఛాంబర్ లో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, 2011 జనాభా లెక్కల తర్వాత మళ్లీ తమ ప్రభుత్వమే ఈ గణన చేపట్టిందని, 2014 లెక్కలు ఎక్కడ ఉన్నాయో, ఎవరు చేసినారో తాము చెప్పలేమని వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు సూచించినట్లుగానే కుల గణనను అమలు చేస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. కుల గణన ఆధారంగానే సీట్ల కేటాయింపు, పదవుల పంపిణీ జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందులో క్రిమిలేయర్ విధానం అమలు చేయడం లేదని స్పష్టం చేశారు.ఎవరైనా అభ్యంతరం వ్యక్తం చేస్తే, మళ్లీ కోర్టును ఆశ్రయించవచ్చని సీఎం అన్నారు. కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకే తమ ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటోందని, మిగిలిన విషయాలకు తావులేదని స్పష్టం చేశారు. కుల గణన విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం, భవిష్యత్‌లో దేశానికి మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన అన్నారు

**హైదరాబాద్ :** కుల గణన ప్రక్రియ ప్రారంభించడంతో దేశవ్యాప్తంగా ప్రధానిపై ఒత్తిడి పెరగనుందని, అన్ని రాష్ట్రాల్లో కూడా కుల గణన చేయాలని డిమాండ్ రాబోతోందని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . ఈ నిర్ణయంతో బీసీ, ఎస్సీ, మైనార్టీలకు న్యాయం జరుగుతుందని సీఎం అన్నారు. భవిష్యత్‌లో తమ ప్రభుత్వం ప్రవేశపెట్టే డాక్యుమెంట్ దేశానికి రిఫరెన్స్ అవుతుందని పేర్కొన్నారు. ఈ రోజు దేశ చరిత్రలో నిలిచిపోయే రోజు అవుతుందని ఆయన పేర్కొన్నారు.







### త్రిముఖ పోరులో

## గెలిచేదెవరు..?

**ఢిల్లీ :** అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. గెలుపుపై అటు ఆప్ నేతలు , ఇటు బీజేపీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈసారి 55 సీట్లలో బీజేపీ గెలుస్తుందన్నారు కేజ్రీవాల్. ఫిబ్రవరి 5వ తేదీన ఆప్‌కు గుణపాఠం తప్పదని, కేజ్రీవాల్ శీష్‌మహల్‌ను సామాన్య ప్రజల కోసం తెరుస్తామన్నారు అమిత్‌షా దేశరాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసింది. ఎల్లుండి 70 స్థానాల్లో పోలింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి 8వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి. ఆప్, బీజేపీ , కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోటీలో ఎవరు గెలుస్తారన్న విషయంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మూడు పార్టీల తరపున అగ్రనేతలు చివరి రోజు కూడా సుడిగాలి ప్రచారం చేశారు. ఆప్ అభ్యర్థులకు మద్దతుగా కేజ్రీవాల్ , సీఎం ఆతిశీ రోడ్‌షో నిర్వహించారు. 2013 నుంచి ఢిల్లీలో ఆప్ జైత్రయాత్ర కొనసాగుతోంది. ఈసారి కూడా ఢిల్లీలో తమదే విజయమన్నారు కేజ్రీవాల్. ఆమ్ ఆద్మీ పార్టీకి ఈసారి 55 సీట్లు రావడం ఖాయమన్నారు. అయితే మహిళలు భారీగా ఓటేస్తే ఆ సంఖ్య 60కి

మిగతా 2లో



2లో

## ఎపి పేరు ప్రస్తావించనంత మాత్రాన నిధులు రానట్లా?: చంద్రబాబు

# కులగణన సర్వేకు కేబినేట్ ఓకే



- ఎస్సీ వర్గీకరణ నివేదికకు ఆమోదముద్ర
- రేవంత్ అధ్యక్షతన జరిగిన కేబినేట్ భేటి
- బిసి రిజర్వేషన్ పెంపుపై సుదీర్ఘ చర్చ
- అసెంబ్లీ సమావేశంలో బిసి రిజర్వేషన్ పెంపు బిల్లు

**హైదరాబాద్ :** కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణ నివేదిక కు రేవంత్ రెడ్డి కేబినేట్ ఆమోద ముద్ర వేసింది. ఈరోజు ఉదయం అసెంబ్లీ కమిటీ హాల్‌లో రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. దీనిలో ఈ రెండింటిపైనా చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులంతా హాజరయ్యారు. ప్రధానంగా రెండు కీలక అంశాలపై చర్చ జరిగింది. అందులో ఒకటి బీసీ రిజర్వేషన్ల పెంపుపై కేబినెట్‌లో చర్చకు వచ్చింది. 2023 అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు కామారెడ్డిలో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ.. తాము అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్‌ను స్థానిక సంస్థల్లో 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చింది. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. దీంతో స్థానిక సంస్థల్లో బీసీ డిక్లరేషన్ పెంచేందుకు సమగ్రంగా కులగణన చేయాలని ప్రభుత్వం నిర్ణయంచి.. ఆ మేరకు 50 రోజుల పాటు ఈ సర్వేను నిర్వహించింది. సమగ్ర కులగణనలో బీసీ జనాభాను 46శాతంగా

మిగతా 2లో



2లో

## సభను వాయిదా వేయడం హాస్యాస్పదం : హరీశ్ రావు

### ట్రంప్, మోదీ బిగ్ మీటింగ్‌కు రంగం సిద్ధం..

## ప్రధాని అమెరికా టూర్ షెడ్యూల్ ఇదే?



**అమెరికా :** నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీ బిగ్ మీటింగ్‌కు రంగం సిద్ధం అవుతోంది. ఫిబ్రవరి 12 నుంచి 14వరకు అమెరికాలో మోదీ పర్యటించనున్నట్లు తెలుస్తోంది. వైట్‌హౌస్‌లో 13వ తేదీన ట్రంప్‌తో మోదీ భేటీ అవుతారు. అక్రమ వలసదారులు, వీసాలు, సుంకాలపై మోదీ, ట్రంప్ మధ్య చర్చలు జరిగే అవకాశం ఉంది. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, ఫస్ట్ టైమ్ ఆయనతో మన ప్రధాని మోదీ సమావేశం అవుతున్నారు. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడిగా

మిగతా 2లో

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**ఢిల్లీ :** అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు రేపు ఓటింగ్ జరగనుంది. ఒక కోటీ 55 లక్షల మంది ఓటర్లు ఢిల్లీకి నూతన ముఖ్యమంత్రిని ఎన్నుకోనున్నారు. ఎన్నికలకు సంబంధించిన సన్నాహాలు ఇప్పటికే పూర్తయ్యాయి. 83.76 లక్షల మంది పురుషులు, 72.36 లక్షల మంది మహిళలు, 1,267 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఓటు వేయనున్నారు. దివ్యాంగ ఓటర్ల కోసం 733 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈసారి ఢిల్లీలో గరిష్ట ఓటింగ్ జరిగేలా చూసేందుకు, ఎన్నికల సంఘం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్ యాప్‌ను ప్రారంభించింది. దీని ద్వారా ఓటర్లు తమ పోలింగ్ బూత్ వద్ద ఎంత జనసమూహం ఉందో సులభంగా తెలుసుకోవచ్చు. కాగా, ఈ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈ నెల 8వ తేదిన చేపట్టి అదే రోజున ఫలితాలు ప్రకటిస్తారు..

**ఆప్, బీజేపీ మధ్య టఫ్ ఫైట్..**

ఈసారి ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ మధ్య గట్టి పోటీ నెలకొంది. దీనికి తోడు కాంగ్రెస్‌కు ఇక్కడున్న బలమైన ఉనికి ఈ ఎన్నికలను త్రిముఖ పోరుగా మార్చింది. 2015లో 67, 2020లో 62 శాసనసభ స్థానాలు గెలుచుకున్న ఆప్ ఈసారి కూడా అదే దూకుడు ప్రదర్శించగలమన్న ధీమాతో ఉంది. గత ఎన్నికల్లో బిజెపి కేవలం ఎనిమిది సీట్లతో సంతృప్తి చెందాల్సి వచ్చింది. ఒకప్పుడు దేశ రాజధానిలో అధికారాన్ని చెలాయించిన కాంగ్రెస్‌కు ఓటర్లు ఒక్క సీటు కూడా ఇవ్వలేదు. 2015 ఎన్నికల్లో బిజెపికి కేవలం మూడు స్థానాలు మాత్రమే దక్కాయి.

**ప్రచారంలో యోధానుయోధులు..**

ఇక ఈ ఎన్నికలలో హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డాతో పాటు పలువురు ముఖ్యమంత్రులు బీజేపీ తరపున ప్రచారం చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ నేత అరవింద్ కేజ్రీవాల్ సీఎం అతిషి నియోజకవర్గంలో మూడు ర్యాలీలు నిర్వహించారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కల్కాజీ, కస్తూర్బా నగర్‌లలో రోడ్ షో చేశారు.

**35 వేల పోలీసులు మోహరింపు..**

కాగా పోలింగ్ నేపథ్యంలో పోలీసులు, భద్రతా దళాలను ఢిల్లీ అంతటా మోహరించారు. ఢిల్లీ పోలీసులు సున్నితమైన ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించారు. 35 వేలకు పైగా పోలీసులను ఎన్నికల విధుల్లో నియమించారు.

220 కంపెనీల కేంద్ర రిజర్వ్ దళాలను కూడా భద్రత కోసం రంగంలోకి దింపారు. 19 వేల మంది హోమ్ గార్డ్ సిబ్బంది కూడా ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారు.

ఆదివారం సాయంత్రం ప్రచారం ముగిసిన తర్వాత బయటి వ్యక్తులు ఢిల్లీ విడిచి వెళ్లాలని పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. అక్రమంగా తిరుగుతున్న పలు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. డబ్బు పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టారు.. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం అన్ని జాగ్రత్తలు తీసుకుంది.. పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఢిల్లీలో సిసి కెమెరా సెల్ ఏర్పాటు చేసింది.

## వాళ్లను పంపేందుకు ముహూర్తం కావాలా..?

# అస్సాం ప్రభుత్వంపై సుప్రీం సీరియస్

అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి నెలకొంది. అక్రమంగా భారత్‌లో చొరబడి నివసిస్తున్నవారిని వెనక్కి పంపకుండా కాలయాపన చేస్తున్న అస్సాం ప్రభుత్వంపై ఏకంగా సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికాలో వీసా గడువు ముగిసిన తర్వాత కూడా అక్కడే ఉంటున్నవారితో పాటు అక్రమ మార్గాల్లో ఆ దేశంలోకి చొరబడి స్థానిక అమెరికన్ల అవకాశాలను కొల్లగొడుతున్నవారు లక్షల సంఖ్యలో ఉన్నారు. వారందరినీ వెనక్కి పంపి స్థానిక అమెరికన్లకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తానంటూ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన ట్రంప్, అధికారంలోకి వచ్చిన మర్నాటి నుంచే ఏరివేత కార్యక్రమం చేపట్టారు. అలా ఆ దేశంలో అక్రమంగా నివసిస్తున్నవారిలో సుమారు 18,000 మంది భారతీయులు ఉన్నారని అమెరికన్ ప్రభుత్వ సంస్థలు గుర్తించాయి. వారందరినీ డిటెన్షన్ సెంటర్లలో పెట్టిన అమెరికా, 205 మందిని మిలటరీ విమానం సీ-17లో ఎక్కించి భారత్‌కు వెనక్కి పంపించింది. టెక్సాస్ నుంచి బయలుదేరిన ఆ విమానం భారత్‌లోని అమృత్‌సర్ చేరుకుంది. నిజానికి భారతీయులను ప్రపంచవ్యాప్తంగా "మోస్ట్ యాక్సెప్టబుల్ కమ్యూనిటీ"గా చెబుతుంటారు. అంటే ఏ దేశానికి వెళ్లినా సరే.. భారతీయులు అక్కడి సంస్కృతి, సాంప్రదాయాలను, చట్టాలను గౌరవిస్తూ.. తమ సంస్కృతిని సైతం కాపాడుకుంటూ జీవనం గడుపుతుంటారు. భారతీయుల కారణంగా స్థానికంగా ఆయా దేశాల్లోని యువతకు ఉపాధి అవకాశాలు తగ్గుతాయి తప్ప శాంతిభద్రతల పరంగా ఎన్నడూ విఘాతం కల్గించిన దాఖలాలు లేవు. అదే పాకిస్తాన్, సిరియా, ఇరాన్, ఇరాఖ్ వంటి మధ్య ఆసియా, పశ్చిమాసియా దేశాల నుంచి శరణార్థులుగా యూరప్ దేశాలకు వెళ్లినవారు శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తూ.. అత్యాచారాలు, హత్యలకు పాల్పడుతూ అక్కడి సమాజంలో అలజడి సృష్టిస్తున్నారు. కొందరైతే ఏకంగా మతోన్మాదంతో ఉగ్రవాద చర్యలకు సైతం తెగబడుతూ మారణహోమాలు సృష్టిస్తున్నారు. ఈ తరహా పరిస్థితులు భారతీయుల కారణంగా తలెత్తలేదు. అయితే అక్రమమార్గాల్లో ఏ దేశానికి ఎవరు వెళ్లినా అది చట్ట విరుద్ధమే. అలా వెళ్లి అమెరికాలో ఉంటున్న భారతీయుల విషయంలో భారత ప్రభుత్వం సైతం అమెరికా ప్రభుత్వానికి సహకరిస్తామని ప్రకటించింది. కానీ భారత్‌లోకి అక్రమంగా చొరబడి నివసిస్తున్నవారి విషయంలో ఏం చేస్తోంది? ఇదే ప్రశ్న ఇప్పుడు సుప్రీంకోర్టు సంధించింది.

**ముహూర్తం కోసం ఎదురుచూస్తున్నారా?**

అక్రమ చొరబాటుదారులుగా గుర్తించినవారిని వెంటనే వెనక్కి పంపకుండా మీనమేషాలు లెక్కిస్తున్న అస్సాం ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ముహూర్తం కోసం ఎదురుచూస్తున్నారా అంటూ జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విరుచుకుపడింది. బంగ్లాదేశ్‌తో సరిహద్దు కల్గిన పశ్చిమ బెంగాల్, అస్సాం వంటి రాష్ట్రాల్లో అక్రమ చొరబాట్ల సమస్య చాలా ఎక్కువగా ఉందన్న విషయం అందరికీ తెలిసిందే. అందులో తృణమూల్ కాంగ్రెస్ పాలిత పశ్చిమ బెంగాల్ బంగ్లాదేశీ అక్రమ వలసదారులకు ఓటర్ ఐడీ కార్డు సహా ప్రభుత్వ ఫలాలన్నీ అందజేస్తూ ఓటుబ్యాంకుగా మార్చుకుంటోంది. అలా వచ్చిన బంగ్లాదేశీ చొరబాటుదారులు స్థానిక ప్రజల ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కొల్లగొట్టడమే కాదు, మతోన్మాదాన్ని ప్రదర్శిస్తూ ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం సరిహద్దు రాష్ట్రాల్లో నేషనల్ రిజిస్ట్ ఆఫ్ సిటిజన్స్‌ని తీసుకొచ్చి అక్రమ చొరబాటుదారులను గుర్తించే ప్రక్రియ చేపట్టింది. అలా గుర్తించినవారిని వెనక్కి పంపే క్రమంలో డిటెన్షన్ సెంటర్లలో పెట్టింది. అలా గుర్తించిన 63 మందిని వెనక్కి పంపకపోవడంపై సుప్రీంకోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. "ఒకసారి ఒక వ్యక్తిని అక్రమ చొరబాటుదారుడిగా గుర్తించాక, ఆ తర్వాత తీసుకోవాల్సిన చర్య వెనక్కి పంపించడం. ఆర్టికల్ 21 ప్రకారం ఎల్లకాలం డిటెన్షన్ సెంటర్లో పెట్టడం కుదరదు. అస్సాంలో ఇలాంటి డిటెన్షన్ సెంటర్లు చాలా ఉన్నాయి. వాటి నుంచి ఎంతమందిని వెనక్కి పంపారు?" అంటూ జస్టిస్ భుయాన్ ప్రశ్నించారు. అక్రమ చొరబాటుదారులు ఏ దేశం నుంచో వచ్చారో తెలిసినా.. వారి చిరునామాలు తెలియక వారిని డిటెన్షన్ సెంటర్లలో ఉంచామన్న సమాధానాన్ని తప్పుబడుతూ.. వారిని ఆయా దేశాల రాజధానులకు పంపించండి అంటూ సుప్రీంకోర్టు సూచించింది. అడ్రస్ తెలియదు అన్న కారణం చూపుతూ ఎంత కాలం డిటెన్షన్ సెంటర్లలో ఉంచుతారంటూ జస్టిస్ ఓకా ప్రశ్నించారు. అక్రమ చొరబాటుదారులను వెంటనే బహిష్కరించాలని ధర్మాసనం పేర్కొంది. "వారి దేశం ఏదో మీకు తెలుసు. వారి చిరునామా తెలిసే వరకు మీరు ఎలా వేచి ఉండగలరు? వారు ఎక్కడికి వెళ్లాలో ఆ దేశం నిర్ణయించుకుంటుంది." అంటూ ధర్మాసనం వ్యాఖ్యానించింది. వారిని వెనక్కి పంపే విషయంలో విదేశాంగ మంత్రిత్వ శాఖ సహాయం కోరుతూ ప్రతిపాదనను ఎందుకు సమర్పించలేదని అస్సాం ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. అమెరికా అనుసరిస్తున్న వైఖరి చూసైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కోవాల్సిన పరిస్థితి ఉంది.

## ట్రంప్, మోదీ బిగ్ మీటింగ్‌కు రంగం సిద్ధం..

# ప్రధాని అమెరికా టూర్ షెడ్యూల్ ఇదే?

ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్‌కి ప్రధాని మోదీ ఫోన్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెండు దేశాల సంబంధాలపై ఇద్దరు నేతలు మాట్లాడుకున్నారు. రెండు దేశాల మధ్య పరస్పర ప్రయోజనకరమైన.. విశ్వాసపూరిత భాగస్వామ్యానికి- భారత్ కట్టుబడి ఉందని ట్రంప్‌కు తెలిపారు మోదీ. భారత్-అమెరికా ప్రజల సంక్షేమానికి, ప్రపంచ శాంతి సౌభాగ్యాల కోసం కలసి పనిచేద్దామని ట్రంప్‌కు వివరించారు మోదీ.

మోదీ, ట్రంప్ చర్చలపై వైట్‌హౌస్ అధికారిక ప్రకటన చేసింది. మోదీని అమెరికా పర్యటనకు ఆహ్వానించడంపై ఈ ఫోన్‌కాల్‌లో చర్చ జరిగిందని తెలిపింది. అలాగే రెండుదేశల మధ్య పరస్పర సహకారం పెంపొందించుకోవడంపై ట్రంప్, మోదీ మధ్య చర్చ జరిగిందని అమెరికా అధ్యక్ష కార్యాలయం ఆ ప్రకటనలో వివరించింది. దీంతోపాటు అమెరికా తయారుచేసిన ఆయుధాల కొనుగోళ్లను పెంచాల్సిన అవసరాన్ని భారత్‌కు విజ్ఞప్తి చేసినట్లు వైట్‌హౌస్ తెలిపింది.

పారదర్శకమైన ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని పెంచాలని కూడా మోదీని ట్రంప్ కోరారు. మరోవైపు రెండుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చ జరిగింది. ఈ ఏడాది తొలిసారి భారత్‌లో క్వాడ్ సదస్సు నిర్వహణపై మోదీ, ట్రంప్ ఈ ఫోన్‌కాల్‌లో చర్చించారని వైట్‌హౌస్ వివరించింది. అయితే ఇప్పటికే అక్రమ వలసదారులపై అమెరికా కొరడా ఝుళిపించింది. అక్రమ వలసలపై మోదీ, సరైన నిర్ణయం తీసుకుంటారని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ మొత్తం పరిణామాల నేపథ్యంలో ట్రంప్- మోదీ బిగ్ మీటింగ్‌లో ఏం జరుగుతుందన్నది ఆసక్తిగా మారింది.



## నార్సింగి పోలీసులను మరోసారి ఆశ్రయించిన నటి లావణ్య..

**హైదరాబాద్:** నార్సింగి పోలీస్ స్టేషన్‌ను సినీ నటి లావణ్య మరోసారి ఆశ్రయించారు. బిగ్ బాస్ ఫేమ్ ఆర్జె శేఖర్ బాషాపై ఆమె ఫిర్యాదు చేశారు. మస్తాన్ సాయి శేఖర్ బాషా తనను డ్రగ్స్ కేసులో ఇరికించేందుకు కుట్ర చేశారంటూ లావణ్య ఆరోపించారు. ఇందుకు సంబంధించి మస్తాన్ సాయి, శేఖర్ బాషా మాట్లాడుకున్న ఆడియో ఆధారాలను పోలీసులకు నటి అందజేశారు. తనతోపాటు మరో యువతిని సైతం డ్రగ్స్ కేసులో ఇరికించేందుకు వారిద్దరూ ప్రయత్నించారని లావణ్య ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా, రాజ్ తరుణ్, నటి లావణ్య కేసు నిన్న(సోమవారం) కీలక మలుపు తిరిగింది. రాజ్ తరుణ్, తాను విడిపోవడానికి కారణం మస్తాన్ సాయినే అంటూ నార్సింగి పోలీసులను ఆమె ఆశ్రయించారు. అతను చాలా మంది అమ్మాయిలకు డ్రగ్స్ ఇచ్చి వారు మత్తులో ఉన్నప్పుడు లైంగిక దాడి చేసేవాడని, అలాగే వారి నగ్న వీడియోలను రికార్డు చేసేవాడని లావణ్య తన ఫిర్యాదులో సంచలన విషయాలను వెల్లడించారు. ఆ వీడియోలతో వారిని బ్లాక్ మెయిల్ చేసేవాడని తెలిపారు. దీనికి సంబంధించి 200 వీడియోలు ఉన్న హర్డ్ డిస్క్‌ను పోలీసులకు ఆమె అందజేశారు. వీటిని మస్తాన్ సాయి ఇంటి నుంచి తెచ్చినట్లు చెప్పుకొచ్చారు. హర్డ్ డిస్క్‌లో హీరో నిఖిల్, వరలక్ష్మి టిఫిన్స్ ప్రభాకర్ రెడ్డికి చెందిన ప్రైవేటు వీడియోలూ ఉన్నట్లు లావణ్య తెలిపారు. ఈ క్రమంలోనే తాను బట్టలు మార్చుకుంటుండగా స్పై కెమెరాలు పెట్టి రికార్డు చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వీడియోలను అడ్డం పెట్టుకుని యువతులపై లైంగిక దాడికి పాల్పడేవాడని ఫిర్యాదు చేశారు. లావణ్య ఫిర్యాదు మేరకు మస్తాన్ సాయిని సోమవారం అరెస్టు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. కాగా, నేడు తాజాగా ఆమె ఆర్జె శేఖర్ బాషాపై ఫిర్యాదు చేశారు..

## తెలంగాణ సచివాలయానికి బెదిరింపు కాల్స్.. నిందితుడు ఎవరంటే..



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి గుర్తుతెలియని దుండగుడు ఫోన్ చేసి బెదిరింపులకు దిగడం తీవ్ర కలకలం రేపుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయంలో అర్జీలు, ఫిర్యాదుల విభాగానికి ఓ దుండగుడు ఫోన్ చేశాడు. అనంతరం ఉద్యోగులు, సిబ్బందిపై బెదిరింపులకు దిగాడు. మూడ్రోజులుగా ఇదే విధంగా కాల్స్ చేస్తూ ఉద్యోగులను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. సీఎంవో కార్యాలయం ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సాంకేతికత సహాయంతో నిందితుడి నంబర్ ట్రేస్ చేశారు. అనంతరం దుండగుడు ఉన్న ప్రాంతానికి వెళ్లి అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఫోన్ చేయడానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. నిందితుడే ఫోన్ చేశాడా? అతని వెనక మరెవరైనా ఉన్నారా?, ఫోన్ చేయడానికి గల కారణాలు ఏంటి? అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. కాగా, తెలంగాణ సచివాలయంలో భద్రతా వైఫల్యం తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. ఇటీవల నకిలీ ఐడీ కార్డుతో ఓ వ్యక్తి సచివాలయంలో హల్‌చల్ చేశాడు. రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఖమ్మం జిల్లాకు చెందిన భాస్కర్ రావు ఫేక్ ఐడీ కార్డు సృష్టించుకున్నాడు.

అనంతరం సచివాలయంలోకి అక్రమంగా ప్రవేశించి దందాలు మొదలుపెట్టాడు. అతని కదలికలు అనుమానాస్పదంగా ఉండడంతో సెక్రటేరియట్ సీఎస్‌వో దేవిదాస్ ఆదేశాల మేరకు ఇంటెలిజెన్స్ సిబ్బంది అతనిపై నిఘాపెట్టారు. భాస్కర్ రావును నకిలీ ఉద్యోగిగా గుర్తించిన ఎస్పీఎఫ్ ఇంటెలిజెన్స్ ఏఎస్ఐ యూసుఫ్, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడికి నకిలీ ఐడీ కార్డు తయారు చేసింది మైనార్టీ డిపార్ట్‌మెంట్ సెక్షన్ ఆఫీసర్ ప్రశాంత్ డ్రైవర్ రవిగా తేల్చారు. అనంతరం అతన్ని సైతం అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఈ ఘటనలు సచివాలయ భద్రతపై ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి..

## తీన్మార్ మల్లన్నకు షాక్..

## డీజీపీకి ఫిర్యాదు చేసిన రెడ్డి సంఘం నేతలు..



**హైదరాబాద్:** కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై రెడ్డి సంఘాల నేతలు మండిపడుతున్నారు. తమ కులాన్ని దూషించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఫిబ్రవరి 28న వరంగల్ వేదికగా బీసీ సభను తీన్మార్ మల్లన్న నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన రెడ్డి కులంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారని, కుక్కలతో పోలుస్తూ దూషించారని ఆరోపణలు వస్తున్నాయి. మల్లన్న వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెడ్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెడ్డి కులాన్ని కించపరిచేలా దూషించారని, అతనిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేస్తున్నారు. ఈ మేరకు ఇప్పటికే హైదరాబాద్ ఉప్పల్ పోలీసులకు రెడ్డి మహిళా సంఘం నేతలు ఫిర్యాదు చేయగా.. నేడు(మంగళవారం) డీజీపీ జితేందర్ రెడ్డిని కలిసిన రెడ్డి సంఘం నేతలు మల్లన్నపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం దీనిపై వెంటనే స్పందించాలని కోరారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆ సంఘం నేతలు డిమాండ్ చేశారు. తెలంగాణ రెడ్డి కులానికి మల్లన్న క్షమాపణలు చెప్పాలని, చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని రెడ్డి సంఘాల నేతలు తీన్మార్ మల్లన్నపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..

## ఢిల్లీ సిఎం ఆతిశీపై పోలీసుల ఎఫ్ఐఆర్

ఆప్ మద్దతుదారులతో ఆతిశీ ఉన్నారని పోలీసులు వెల్లడించారు. ఇద్దరు ఆప్ సభ్యులు ఒక పోలీస్ కానిస్టేబుల్‌పై దౌర్జన్యం చేశారని వారు ఆరోపించారు. 'కల్కాజి ఆప్ అభ్యర్థిపై వివిధ సెక్షన్ల కింద గోవింద్‌పురి పోలీస్ స్టేషన్‌లో ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేశాం. మరింత దర్యాప్తు సాగుతోంది' అని పోలీస్ అధికారి తెలిపారు. ఆప్ అభ్యర్థి 5070 మంది మద్దతుదారులు, 10 వాహనాలతో ఫతే సింగ్ మార్గ్‌లో కనిపించినందున ఈ చర్య తీసుకున్నట్లు ఆయన వివరించారు. ఎంసిసి మార్గదర్శకసూత్రాల ప్రకారం ఆ ప్రాంతం నుంచి వెళ్లిపోవలసిందిగా వారిని పోలీసులు ఆదేశించినట్లు, కానీ వారు విధి నిర్వహణలో ఉన్న ఒక అధికారికి ఆటంకం కలిగించినట్లు ఆయన తెలిపారు. 'మంగళవారం మధ్యాహ్నం 12.59 గంటలకు గోవింద్‌పురి బాబా ఫతే సింగ్ మార్గ్‌లో ఒక గుంపు చేరినట్లు సమాచారం అందింది.

హెడ్ కానిస్టేబుల్ కౌశల్ పాల్ స్పందించి, వీడియోగ్రఫీ ప్రారంభించారు. ఆప్ సభ్యులు అశ్మిత్, సాగర్ మెహతా అడ్డుకుని, ఆయనపై దౌర్జన్యం చేశారు' అని డిసిపి (ఆగ్నేయం) అధికారిక 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేశారు. కాగా, తనపై పోలీస్ కేసు నమోదు చేసినందుకు ఎన్నికల కమిషన్‌ను ఆతిశీ 'ఎక్స్'లో విమర్శించారు. కల్కాజి బిజెపి అభ్యర్థి రమేష్ బిధూరి, ఆయన కుటుంబ సభ్యులు 'గూండాయిజానికి' పాల్పడుతున్నారని, అయితే, వారిపై ఎటువంటి చర్యా తీసుకోలేదని, కానీ తనపై కేసు దాఖలు చేశారని ఆతిశీ 'ఎక్స్' పోస్ట్‌లో ఆరోపించారు.

## ఎపి పేరు ప్రస్తావించనంత మాత్రాన నిధులు రానట్లా?: చంద్రబాబు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ పేరు ప్రస్తావించనంత మాత్రాన రాష్ట్రానికి నిధులు రానట్లు కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. కేంద్ర బడ్జెట్ లో ఎపి పేరు ప్రస్తావించలేదనే విమర్శలపై ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. కొన్ని పథకాలకు ఎప్పటిలాగే నిధులు కేటాయించారని తెలియజేశారు. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన పథకాల నిధులను గరిష్టంగా ఉపయోగించుకునే అవకాశం ఎపికే ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇది వరకే తాము ఆయా రంగాల్లో పాలసీలు తీసుకొచ్చామని, విభజన కన్నా గత వైసిపి ప్రభుత్వ పాలనలోనే ఎపికి ఎక్కువ నష్టం జరిగిందని ఆరోపణలు చేశారు. ఈ రెండు అంశాల్ని ఆర్థిక సంఘానికి వివరించి ఎక్కువ నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతామన్నారు.

## త్రిముఖ పోరులో గెలిచేదెవరు..?

చేరుతుందన్నారు కేజ్రీవాల్. తాము మూడు సీట్లు మాత్రమే గెలుస్తామని బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. బీజేపీ అభ్యర్థుల తరపున కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ ప్రచారం చేశారు. కేజ్రీవాల్‌పై ఆఖరి ప్రచారసభలో విరుచుకుపడ్డారు అమిత్‌షా. ఈసారి బీజేపీ గెలుపు ఖాయమని, బీజేపీ అధికారం లోకి రాగానే శీష్‌మహల్‌ను సామాన్యప్రజల కోసం తెరుస్తామన్నారు. ఆప్ అవినీతికి ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ ప్రజలు గుణపాఠం చెప్పబోతున్నారని అన్నారు. బడ్జెట్‌లో 12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ చేయడంతో మధ్యతరగతి ప్రజల ఓట్లు తమకే భారీగా పోలవుతాయన్న అంచనాలో బీజేపీ నేతలు ఉన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రియాంకాగాంధీ రోడ్‌షో నిర్వహించారు. ఆప్, బీజేపీ పార్టీల ప్రచారంతో పోలిస్తే కాంగ్రెస్ కాస్త వెనుకబడింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను బీజేపీ చాలా ప్రతిష్మాత్మకంగా తీసుకుంది. ప్రధాని మోదీ కూడా బీజేపీ అభ్యర్థుల తరపున సుడిగాలి ప్రచారం చేశారు. ఎన్డీఏ పార్టీల నేతలు కూడా బీజేపీ అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. యమునా కాలుష్యం పైనే మూడు పార్టీలు ప్రచారం చేశాయి. బీజేపీ 68 స్థానాల్లో పోటీ చేస్తోంది. మిత్రపక్షాలు జేడీయూ, ఎల్‌జేపీకి ఒక్కొక్క సీటు కేటాయించింది. మూడు పార్టీలు కూడా ఓటర్లపై ఉచితాల మంత్రాన్ని ప్రయోగించాయి. ఉచితాలతో ఏ పార్టీ ఓటర్లను ఆకట్టుకుందన్న విషయం ఫిబ్రవరి 8వ తేదీన తేలబోతోంది. కోటి 50 లక్షల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోబోతున్నారు. మహిళా ఓటర్లను ఆకట్టుకోవడానికి అన్ని పార్టీలు పోటీ పడుతున్నాయి.

## సభను వాయిదా వేయడం హాస్యాస్పదం : హరీశ్ రావు

**హైదరాబాద్ :** సబ్జెక్టు, నోట్స్ సిద్ధం చేయలేదని శాసన సభను వాయిదా వేయడం హాస్యాస్పదమని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో స్పందిస్తూ.. అసెంబ్లీని వాయిదా వేయడంపై కీలక వ్యాఖ్యలు చేశారు.

అసెంబ్లీ ప్రారంభమైన రెండు నిమిషాలకే వాయిదా వేయటం ఏంటి? అని ప్రశ్నించారు. కేబినెట్ సమావేశం ఇంకా కొనసాగుతోందని.. సబ్జెక్టు, నోట్స్ సిద్ధం చేయలేదని సభను వాయిదా వేయడం హాస్యాస్పదని.. నాడు ప్రతిపక్షంలో ఉన్నా కాంగ్రెస్ నాయకులు సిద్ధంగా లేరని.. నేడు పాలక పక్షంలో ఉన్నా సిద్ధంగా లేరని హరీశ్‌రావు సెటైర్ వేశారు. కాగా, మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన అసెంబ్లీ ప్రత్యేక సమావేశం సభ వ్యవహారాల శాఖ మంత్రి కోరిక మేరకు స్పీకర్ గడ్డ ప్రసాద్ కుమార్ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు.

## కులగణన సర్వేకు కేబినేట్ ఓకే




చేర్చింది. ముస్లింలలో ఉన్న బీసీలతో కలిపితే 56 శాతంగా తేల్చారు. సమగ్ర కులగణనపై సబ్‌కమిటీ నివేదిక కేబినెట్‌కు చేరగా.. దీనిపై చర్చించారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ నివేదిక, సమగ్ర కులగణనకు సంబంధించిన సర్వే నివేదికను కేబినెట్ ఆమోదించింది. దీన్ని అమలు చేయాలంటే కేంద్రం చట్ట సవరణ చేయాల్సిన అవసరం ఉంటుంది కాబట్టి.. ఈ నివేదికను ఆమోదించి అసెంబ్లీలో చర్చించిన తర్వాత కేంద్రానికి పంపాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. దాంతో పాటు ఎస్సీ వర్గీకరణకు సంబంధించి అంశంపై రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి షమీం అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదికలో ఏ, బీ, సీ మూడు వర్గాలుగా విభజించి.. ఏ గ్రూప్‌కు ఒక శాతం సంచార జాతులను చేర్చగా, బీ గ్రూప్‌లో మాదిగ, మాదిగ ఉపకులాలు - 9శాతం, సీ గ్రూప్‌లో మాల మాల ఉపకులాలకు 5శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రతిపాదించినట్లుగా తెలుస్తోంది.

ఈ నివేదికపై సమగ్రంగా చర్చించి కేబినెట్‌లో ఓ నిర్ణయం తీసుకుని ఆమోద ముద్ర వేశారు. ఇక నేడు జరగనున్న శాసనసభ, మండలిలో ప్రవేశపెట్టి ఈ రెండు నివేదికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేయనున్నారు. దీనిపై లఘు చర్చ పెట్టి విపక్షాల అభిప్రాయాలను తీసుకోనున్నారు. కౌన్సిల్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటన చేయబోతున్నారు.

సత్యమేవ జయతే



## ఈరోజు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం



**సత్యమేవ జయతే – హైదరాబాద్** హైదరాబాద్ : వారి ఆధ్వర్యంలో కే విద్యాసాగర్ గారి 55 జయంతి కార్యక్రమం రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఏసీ ఘాట్ ఆఫీసులో నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమాన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కోశాధికారి సభాధ్యక్షులు బాపనపల్లి ప్రమోద్ కుమార్ వారి ఆధ్వర్యంలో జరపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ విద్యాసాగర్ గారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలను ఆలోచన విధానాన్ని ప్రజలలో తీసుకెళ్తూ ఎంతోమంది యువకులను అంబేద్కర్ సిద్ధాంతాల వైపు నడిపించినటువంటి వ్యక్తి మరియు ఎవరికి ఎక్కడ అన్యాయం జరిగిన నేనున్నా అని ముందుండి నడిపించినటువంటి గొప్ప నాయకుడు మానవతవాది అటువంటి దళిత నాయకున్ని కోల్పోవడం చాలా బాధాకరమని వక్తలు మాట్లాడడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కడారం వినయ్ కుమార్ స్థానిక పంచాయతీ కమిటీ చింతల్ బస్తి ప్రధాన కార్యదర్శి ఎస్ఎం అజయ్ కృష్ణ మాజీ అధ్యక్షులు జీ వినయ్ కుమార్ మాజీ కోశాధికారి ఏ నర్సింగ్ రావు అడ్వైజర్ జి సత్యనారాయణ స్థానిక పంచాయతీ కమిటీ వీరు నగర్ మాజీ ప్రధాన గంట మోహన్ కార్యదర్శి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం చింతల్ బస్తి కోశాధికారి కె విజయ్ ఉపాధ్యక్షుడు హరికృష్ణ చక్రధర్ మాల సంఘాల జేఏసీ కన్వీనర్ సాతిరి ప్రవీణ్ ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి ఎం వెంకటస్వామి శశి అశోక్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం లో క్యాన్సర్ వ్యాధి నియంత్రణపై పూర్తిస్థాయి దృష్టి సారించాం రాష్ట్ర వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.




**సత్యమేవ జయతే – హైదరాబాద్** క్యాన్సర్ పై అవగాహన పెంపొందించడానికి, నివారణ, గుర్తింపును, ప్రారంభ దశలో చికిత్సను ప్రోత్సహించేందుకు ప్రతియేటా ఫిబ్రవరి 4 వ తేది నీ పురస్కరించకుని ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు రాష్ట్ర వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ. రాష్ట్రం లో క్యాన్సర్ వ్యాధి నియంత్రణపై పూర్తిస్థాయి దృష్టి సారించామన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో రాష్ట్రం లో క్యాన్సర్ అవగాహన, స్క్రీనింగ్ సెంటర్ లు ఏర్పాటు, ఉచితంగా ఆధునిక చికిత్సాను, పాలియెటివ్ డెర్ సెంటర్ లను ఏర్పాటు చేశామన్నారు. వరల్డ్ క్యాన్సర్ డిక్లరేషన్ లక్ష్యాలకు మద్దతుగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కృషి చేస్తున్నామన్నారు. క్యాన్సర్ వల్ల అనారోగ్యం, మరణాలను గణనీయంగా తగ్గించటమే తెలంగాణ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ.

### ఎస్టీ వర్గీకరణ అంశంపై జస్టిస్ షమీర్ అక్తర్ కమిషన్ నివేదికను మంగళవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ రేవంత్ రెడ్డి కేబినెట్ ఆమోదించి మాల ఉప కులాలకు తీరని ద్రోహం



**సత్యమేవ జయతే – హైదరాబాద్** హైదరాబాద్: ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అంశంపై జస్టిస్ షమీర్ అక్తర్ కమిషన్ నివేదికను మంగళవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ రేవంత్ రెడ్డి కేబినెట్ ఆమోదించి మాల ఉప కులాలకు తీరని ద్రోహం, వెన్నుపోటు పొడిచారాని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ వి.ఎల్.రాజు ప్రకటించారు.నివేదనలో మాదిగ కులాలకు 9 శాతం మాల కులాలకు 5 శాతం, ఎస్సీ సంచార కులాలకు 1 శాతం రిజర్వేషన్ లు కేటాయిస్తూ పూర్తిగా మాదిగలకు అధికంగా అవకాశం కల్పించి, మాలలకు అన్యాయం చేశారని ఆరోపించారు.మాలల భవిష్యత్ ను దెబ్బ తీశారని ఆందోళన వ్యక్తం చేశారు.నివేదిక శాస్త్రీయంగా జరగలేదని, అది పూర్తిగా కాంగ్రెస్, బీజేపీ, ఎమ్మార్పీఎస్ లతో రాజకీయంగా కుమ్మక్కై మాదిగలకు పక్షపాతం చూపారని విమర్శించారు.జాతికి వెన్నుపోటు పొడిచిన మంత్రులు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్పీకర్, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, వినోద్ తదితరులు నమ్ముకున్న మాలలకు ద్రోహం చేసి సీఎం రేవంత్ రెడ్డికి పాలేర్లుగా మారారని విమర్శించారు.ఈ నివేదికపై కోర్టులో సవాల్ చేస్తామని ప్రకటించారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి మాలలు సిద్ధం కావాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు జె.ఎన్.రావు, ప్రధాన కార్యదర్శి నక్క దేవేందర్ రావు, దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బీసీ యుద్ధభేరి సమావేశంలో రాజ్యం మనది

### - రాజ్యాధికారం మనది అని బీసీలకు పిలుపునిచ్చిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



**సత్యమేవ జయతే – వరంగల్** వరంగల్ : వరంగల్ బీసీ యుద్ధభేరి విజయవంతం చేసిన బీసీ నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం మృత్తిదాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ రాష్ట్ర సలహాదారి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం వ్యవస్థాపకులు సౌధ అని భూమన్న యాదవ్ లు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈరోజు బీసీ యుద్ధభేరి బహిరంగ సభ వరంగల్ జిల్లా ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్లో లో జరిగిన బీసీ జేఏసీ యుద్ధభేరి బహిరంగ సభకి ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఎంపీ ఆర్ కృష్ణయ్య యాదవ్ గారు తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు ముఖ్య అయ్యారు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపిఆర్ కృష్ణయ్య గారు మాట్లాడుతూ బీసీలందరూ ఏకం కావాలి అని రాజ్యాధికారం దిశగా బీసీలందరూ సమైక్యంగా నడవాలని అధిక జనాభా ఉన్న బీసీలు రాజకీయ రంగంలో ముందుకు సాగాలని అన్నారు అదేవిధంగా మాట్లాడుతూ బీసీలను చిన్న చూస్తున్న అగ్రవర్గాలకు బుద్ధి చెప్పాలని బీసీ లందరూ ఏకమై రాజ్యాధికార దిశగా ముందుకు సాగాలని బీసీల పేరుతో అది అగ్రవర్ణాలు అభివృద్ధికి ముందుకు వెళుతున్నారు బీసీలను అనుగదొక్కుతూ కాబట్టి బీసీలందరూ ఏకమై రాజ్యాధికారం దిశగా ముందుకు నడవాలని ప్రతి ఒక్కరికి పేరుపేరునా సభ వేదిక సమక్షంలో పిలుపునిచ్చినారు ఎమ్మెల్సీ తీర్మారు మల్లన్న సభ సమక్షంలో బీసీ నాయకులందరి ఐక్యంగా ఉండి రానున్న ఎమ్మెల్సీ స్థానిక ఎలక్షన్లు ప్రతి ఒక్కరు బీసీలు పాల్గొని రాజకీయంలో ముందుకు పోవాలని అన్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ గారు మాట్లాడుతూ బీసీలంతా ఐక్యమై బీసీల రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని మన గొంతులను గట్టిగా లేవనెత్తి బీసీల రాజ్యం సాధించుకోవాలని దీనికోసం ప్రతి బీసీ నాయకుడు ముందడుగు వేసి ప్రజలను మేలుకొలిపి బీసీల రాజ్యాన్ని సాధించుకోవాలని అన్నారు. రాజ్యం మనది రాజ్యాధికారం మనది అని బీసీలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు అందేల కుమార్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు బోయిని తిరుపతి యాదవ్ బెల్లంపల్లి మండల అధ్యక్షులు పాయవేనికి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అంజి రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలి దేశ్ పాండే







సంగారెడ్డి జిల్లా సదాశివపేట్ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ సి. అంజిరెడ్డి గారిని గెలిపించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శులు మాణిక్ రావు గారు, రాజశేఖర్ రెడ్డి గారు, సదాశివపేట్ మండల ప్రెసిడెంట్ ఆదిత్య గారు, సదాశివపేట పట్టణ అధ్యక్షులు ఓదెల రాజేష్ గారు. స్టేట్ కౌన్సిల్ మెంబర్ తోట చంద్రశేఖర్ గారు, శ్రీనివాస్ గారు, శ్రీకాంత్ గారు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ మెడికల్ కళాశాలను ఆకస్మికంగా తనికి చేసిన కలెక్టర్



**సత్యమేవ జయతే:మెదక్** మెదక్ , పిల్లి కోటాల్ లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య విద్యార్థుల తో వారి విద్య భోదన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కళాశాల క్యాంటీన్ నిర్వహణ, ల్యాబ్ నిర్వహణ, హాస్టల్ వసతుల గురించి ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్ర కుమార్ కలెక్టర్ కు వివరించారు. విద్యార్థులకు ఏవిదమైన ఇబ్బందులు లేకుండా అన్నీ ఆదునిక సౌకర్యాలతో విద్య భోదన చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జయ , సూపరిండెంట్ శివదయాళ్ విద్యార్థిని, విద్యార్థులు బోధన సిబ్బంది పాల్గొన్నారు.






# టీచర్ల గొంతుకగా పనిచేస్తా

### టీచర్ల గొంతుకగా పనిచేస్తా

### డబ్బుసంచులతో వస్తున్న వారిని నిలువరిద్దాం

### ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి

### టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై. అశోక్ కుమార్



**సత్యమేవ జయతే:మెదక్** తాను టీచర్ ఉద్యోగం పొందినప్పటి నుంచి రిటైర్డ్ అయ్యేంత వరకు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేశానని, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి గా ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి గా గెలిపిస్తే టీచర్ల గొంతుకగా పనిచేస్తానని టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై. అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని టిఎన్జిఓ భవన్ లో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అశోక్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.కార్పొరేట్ శక్తులు తమ స్వప్రయోజనాల కోసం డబ్బుసంచులతో వస్తున్న వారిని నిలువరిద్దామన్నారు.ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. పేదలకు ప్రభుత్వ విద్య దూరమవుతున్న పట్టించుకునే కరువయ్యారని ఆరోపించారు. ధన రాజకీయాలను ఓడించి ఉద్యమ నాయకులను ఎమ్మెల్సీ లు గా ఎన్నుకున్నట్లయితే ప్రభుత్వ విద్య బలోపేతం అవుతుందని అన్నారు.గత 35 సంవత్సరాలుగా నేను పూర్తిగా ఉపాధ్యాయ ఉద్యమంతో పాటు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిగా మీ ముందుకు వస్తున్నానన్నారు. ఉపాధ్యాయ సంక్షేమం, ప్రభుత్వ విద్యా రంగ పటిష్టతకు కృషి చేస్తూ విద్యా వ్యవస్థ పటిష్ఠతకు కృషి చేస్తామని తెలిపారు.ఈ సమావేశం లో టిఎస్ యూటీఎఫ్, టీపీటిఎఫ్ రాష్ట్ర నాయకులు లక్ష్మారెడ్డి, తిరుపతి రెడ్డి, టిఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మారావ్, శ్రీనివాస్, టీపీటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగోటి యాదగిరి, వెంకట్రామి రెడ్డి,టీపీటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి ఆయా సంఘాల జిల్లా నాయకులు సంగయ్య, హిరలాల్, రవీందర్ రెడ్డి, రజిత తదితరులు పాల్గొన్నారు.

## మండలిలో టీచర్ల గొంతుకనవుతా




### టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య

**సత్యమేవ జయతే:మెదక్** శాసనమండలిలో టీచర్ల గొంతుకనవుతానని తపస్ బలపర్చిన టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య స్పష్టం చేశారు.తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం మెదక్ పట్టణంలోని గీతా హైస్కూల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్క కొమురయ్య మాట్లాడుతూ శాసనమండలిలో ఉద్యోగ ఉపాధ్యాయ గొంతుక అవుతానని, ఉపాధ్యాయులు స్థానికత కోల్పోయేలా చేసిన 317 జీవో స్థానికత సమస్య పరిష్కారం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా కూడా ప్రయత్నిస్తానన్నారు.317 జీవో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, నెలనెలా ప్రమోషన్ లు వచ్చే విధంగా ప్రయత్నిస్తానని తెలిపారు. పెండింగ్లో ఉన్న డి ఏ లను,జిపిఎఫ్ నిధులు వెంటనే విడుదల చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు.

ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యలు కేంద్ర ప్రభుత్వ సహకారంతో పరిష్కరించి న్యాయపరమైన ఇతర అడ్డంకులు తొలగించి ఉపాధ్యాయులకు ఎంఈఓ డైట్ లెక్చరరు జూనియర్ లెక్చరర్లు ప్రమోషన్లు ఇప్పించడానికి కృషి చేస్తానన్నారు.నెలవారీ ప్రమోషన్లు స్కూల్ అసిస్టెంట్లు, పీజీహెచ్ఎంల ప్రమోషన్లు, ఎటువంటి ఖాళీలు లేకుండా ఎప్పటికప్పుడు ప్రమోషన్లు భర్తీ చేసేలా ప్రమోషన్లు క్యాలెండర్ కృషి చేస్తానన్నారు.ప్రతి సంవత్సరం వేసవి సెలవుల్లో బదిలీలు జరిగేలా చర్యలు చేపడుతానని తెలిపారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేలా రాష్ట్ర ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేస్తానన్నారు.మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా జీతాలు వచ్చే విధంగా ప్రయత్నిస్తానని పేర్కొన్నారు.రెసిడెన్షియల్, కేజీబీ సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపారు. తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు మాట్లాడుతూ బిజెపి పార్టీ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో తపస్సు ఎప్పుడు ముందుంటుందని, జీవ 317 విషయంలో ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహించామని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

నవాత్ సురేష్, ఆర్ వి రామారావు,దుబాషి భాస్కర్, దేశ్ భాస్కర్, మెదక్ జిల్లా తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ , మహిళా సభ్యులు బాల్ శెట్టి రేఖ, జిల్లా బాధ్యులు వెంకట్ స్వామి, రంగా రెడ్డి, నాగిరెడ్డి, నరేందర్ గౌడ్,రాజేశ్వర్, సుమతి, అమరేశ్వరి, శ్రీనివాస్, వినోద్,కృష్ణ మూర్తి, శ్రీధర్ రెడ్డి,నందు, లక్ష్మీనారాయణ,ఆయా మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

### సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలి

### అని అఖిల్ భారతీయ సాధుసంత్ ప్రతినిధి సత్యమేవజయతేబినారాయణఖేడ్

**సత్యమేవజయతే నారాయణఖేడ్**నారాయణఖేడ్ మండలం కొండాపూర్ హనుమాన్ మందిర్ ఆశ్రమంలో సంగ్రామ్ మహారాజ్ మరియు రమేష్ చౌహాన్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఉన్న తాండాల పూజారులు నాయక్ కారోబారీల సమావేశం నిర్వహించడం జరిగిందని వారు పత్రిక ప్రకటనలు తెలిపినారు ఈ సమావేశంలో బంజారా సేవాలాల్ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కర్ర రమేష్ చౌహన్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన జరిగే సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలని పిలుపు ఇవ్వడం జరిగిందని అన్నారు సేవాలాల్ మహారాజ్ జయంతి 15న ఉన్నందున ప్రతి వారి వారి తండాల్లో భోగ్ బండార్ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నందున అందుకు బంజారలకు సమయం సరిపోక సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఒక్క రోజు ముందుగా 14న నిర్వహించాలని సంగ్రామ్ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్ణయించడం జరిగిందని వారు తెలియజేసినారు అదేవిధంగా సంగ్రామ్ మహారాజ్ మాట్లాడుతు సేవాలాల్ మహారాజ్ మన బంజారా సమాజంలో పుట్టడం మన అదృష్టంగా భావించి మన యొక్క శక్తిని మన యొక్క భక్తిని నిరూపించుకునే సమయం ఆసన్నమైందని కావున ఈనెల 14వ తేదీన సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు నిర్వహించుటకు నిర్ణయించికున్నామని ప్రతి ఒక్క గిరిజన తండాల నుండి అధిక సంఖ్యలో ర్యాలీ బోగ్ భండార్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని వారు కోరినారు అదేవిధంగా మీ మీ తాండాలలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ యొక్క జయంతిని ఫిబ్రవరి 15న గొప్పగా నిర్వహించాలి అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమ తమ మందిరాల దగ్గర పచ్చని తోరణాలతో శ్రీ జగదాంబ భవాని మాత సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ యొక్క విగ్రహాలను అలంకరణ చేసి మందిరాలను శుభ్రపరిచి ప్రతి ఒక్కరు తాండాలలో అలుకు పూత నిర్వహించి సామూహికంగా భజన కార్యక్రమం నిర్వహించి అన్నదాన కార్యక్రమలు తాండాలో నిర్వహించుకోవాలని పూజారులు నాయక్ కార్భారీలు తదితరులు పాల్గొన్నారు



## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సూర్యాపేట లో జానారెడ్డి దిష్టి బొమ్మ దహ్నం

**సత్యమేవ జయతే - సూర్యాపేట** బీసీలని రాజకీయంగా, సామాజికంగా ఆగదొక్కటానికే బీసీల జనాభాను తక్కువగా చేసి చెబుతున్నారని,దానికి అంతర్గతంగా జానారెడ్డి కుట్రలు పన్నుతున్నారని ఆరోపిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్లో జానారెడ్డి దిష్టిబొమ్మను బీసీ జేఏసీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు .. 2014లో కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేతో పోల్చితే 2024 లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన బీసీ కులగణన సర్వేలో 21 లక్షల మంది బీసీ జనాభాను తగ్గించడం కాకుండా 16 లక్షల మంది ఓసి జనాభా పెరిగినట్లుగా కుట్ర పూరితంగా తప్పుడు లెక్కలు చూపారని, ఈ కుట్రలో జానారెడ్డి హస్తం ఉందని బీసీ జేఏసీ నాయకులు ఆరోపించారు... తక్షణమే తప్పుల తడకగా ఉన్న ఈ సర్వేను రద్దుచేసి మళ్లీ పూర్తి స్థాయి లో సర్వే ను నిర్వహించాలని తద్వారా బీసీలకు న్యాయంగా దక్కాల్సిన వాటా రాజకీయంగా సామాజికంగా దక్కేవరకు బీసీ జేఏసీ పోరాడుతుందని నాయకులు అన్నారు ఈకార్యక్రమంలో కుంభం నాగరాజు, చాంద్ పాషా,వల్లాల సైదులు యాదవ్, మీర్ అక్బర్, ఆవుల అంజయ్య,సూపర్ సైదులు,చింతకాయల




జానయ్య,బడుగులు నాగార్జున, అవుదొడ్డి శ్రీకాంత్,గుంటూరు విజయ్, ఉప్పునూతల కోటేష్,అన్వేష్,సేవ్య నాయక్,సుమన్,బీసీ సంఘాల నాయకులు మహిళలు మరియు బీసీలు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ఉంటాం

## కాంగ్రెస్ నాయకులు







**సత్యమేవ జయతే/న్యూస్ హత్నూర:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని శేర్ ఖాన్ పల్లి గ్రామ శివారులో వెలసిన శ్రీ పలుగు పోచమ్మ ఆలయం వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాలను ఫారెస్ట్ అధికారులు కూల్చివేయగా బాధితులను మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు మంగళవారం పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. బ్రతుకుతెరువు కోసం చిరు వ్యాపారం చేసుకునే షెడ్లను కూల్చివేశారని న్యాయం చేయాలని కోరగా ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి తగిన న్యాయం చేస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారు. బాధితులకు న్యాయం చేయాలని కూల్చిన షెడ్లకు నష్టపరిహారం అందించేలా చూడాలని పలుగు పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మల్ల గౌడ్ కోరారు. అంతకుముందు కాంగ్రెస్ నాయకులు పలుకు పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రే కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, బుచ్చిరెడ్డి, మాజీ చైర్మన్ సుదర్శన్ గౌడ్, మణిదీప్, హకీమ్, శేఖర్ గౌడ్, వరల నర్సింలు, బిక్షపతి, ప్రవీణ్ గౌడ్, బాబా, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ సందీప్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి




**సత్యమేవజయతేనారాయణఖేడ్**నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం రాపర్తి గ్రామానికి చెందిన గోపాల్ తల్లి కొద్దీ రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని మంగళవారం వారి ఇంటికి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్ వెళ్లి గోపాల్ ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు వారితో పాటు నారాయణాఖేడ్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకాంత్ పటేల్, నారాయణఖేడ్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సోఫి రహిమాన్,హన్మడ్లు , ఖాలేద్ తదితరులు కలరు





**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్** రాష్ట్ర ముఖ్యమంత్రి తనయుడు ఎనుముల తిరుపతిరెడ్డి వికారాబాద్ పరిధిలోని వెంకటపూర్ తాండ భవాని మాత సేవలాల్ మహారాజ్ ఉత్సవాలకు విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు తిరుపతిరెడ్డి వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి శాలువతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్టిఏ సభ్యుడు ఎరవల్లి జాఫర్ వికారాబాద్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్ మాజీ జడ్పీటిసి పీల్లారం మహిపాల్ రెడ్డి నాయకులు మురళీ శ్రీనివాస్ ముదిరాజ్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

### ప్రముఖ న్యాయవాది మృతి



**సత్యమేవజయతే నాగల్ గిద్ద** నారాయణఖేడ్ బార్ అసోసియేషన్ సభ్యులు ప్రముఖ న్యాయవాది బి. కిషన్ రావు గతనెల 31న రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయాలతో ఆసుపత్రి పాలై మృత్యువుతో పోరాడినా ఫలితం లేక మంగళవారం తుదిశ్వాస విడిచారు, విధి బలీయం, ఎంతటి వారికైనా మృత్యువు తప్పనిది, కాని అందరికీ తలలో నాలుకలా ఉంటూ, ఎప్పుడూ చలాకీగా ఉండే వ్యక్తి అనుకోని విధంగా ప్రమాదానికి గురై తనువు చాలించడం, అందరినీ విడిచివెళ్ళడం చాలా బాధాకరం, వారి అంత్యక్రియలు బుధవారం 05.02.25 మ. 1 గం. కు వారి స్వగ్రామం ఏస్గి లో ఉంటాయి. అంతిమయాత్ర లో భాగంగా వారి మరణానికి సంఘీభావంగా బుధవారం ఉదయం 10.30 గం. కు శ్రద్ధాంజలి సమావేశం బార్ అసోసియేషన్ లో ఉంటుంది, అనంతరం కోర్టు విధులకు దూరంగా ఉండాలని కార్యవర్గం సమిష్టి నిర్ణయించింది అని ఒక ప్రకటనలో తెలిపారు.

# వామ్మో.. మానవాళికి మరో పెనుముప్పు!



**న్యూఢిల్లీ:** ఓ ల్యాబ్ నుంచి ఒక వైరస్ పొరబాటున బయటకు రావడం వల్ల కోట్లాది ప్రాణాలు బలవ్వాల్సి వచ్చింది. అదే వందల వైరస్ లు ల్యాబ్ నుంచి బయటకు వస్తే.. అదే జరిగింది ఆస్ట్రేలియాలో. ఇది జరిగి ఏడాదిన్నర పూర్తవుతున్నా.. వాటి జాడ ఇంతవరకూ బయటపడలేదు. ఎప్పుడు.. ఎటునుంచి.. ఏ ప్రమాదం తరుముకొస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది..%కరోనా వైరస్ ప్రళయతాండవం ఇంకా కళ్లముందే మెదులుతుంది. చైనాలోని ఓ ల్యాబ్ నుంచి ఈ వైరస్ బయటకు రావడం వల్లనే ప్రపంచ వ్యాప్తగా కోట్లాది ప్రాణాలు గాల్లోకలిసి పోయినట్లు ఇప్పటికే పలు అధ్యయాలు వెల్లడించాయి కూడా. ఇలాంటి మరో ప్రాణాంతక వ్యాధి మళ్లీ మళ్లీ రాకూడదని యావత్ ప్రపంచం ఎన్నో దేవుళ్లకు మొక్కింది. ఇప్పుడిప్పుడే ఊపిరి పీల్చుకుంటున్న జనాలకు మరో షాకింగ్ న్యూస్ వెలుగులోకి వచ్చింది. అదేంటంటే తాజాగా మరో ల్యాబ్ నుంచి ఏకంగా వంద ప్రాణాంతక వైరస్‌లను గుర్తు తెలియని వ్యక్తులు తస్కరించారు. ఈ మేరకు ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్‌లోని అధికారులు వెల్లడించారు. అక్కడి ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ల్యాబ్ నుంచి హెండ్రా వైరస్‌తో సహా దాదాపు 100 ప్రాణాంతకమైన వైరస్ నమూనాలు చోరీకి గురైనట్లు తెలిపారు. ఈ బయోసెక్యూరిటీ ఉల్లంఘనపై అధికారులు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. 2021లో వైరాలజీ లేబొరేటరీలో జరిగిన ఈ సంఘటన సేఫ్టీ ప్రోటోకాల్స్‌లో అతిపెద్ద లోపంగా అభివర్ణించింది. క్వీన్స్‌ల్యాండ్ హెల్త్ నివేదికల ప్రకారం.. హెండ్రా వైరస్, లైసావైరస్, హాంటావైరస్ కలిగిన నమూనాలను నిల్వ చేసే ఫ్రీజర్ విచ్ఛిన్నం అయినట్లు గుర్తించారు. అందులో ఉన్న దాదాపు 100 శాంపిల్స్ కనిపించకుండా పోయినట్లు వెల్లడించింది. ఆస్ట్రేలియన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (%ూదీజ%) మీడియా సమావేశంలో ఆరోగ్య మంత్రి టిమ్ నికోల్స్ ఈ విషయాన్ని తెలిపారు. ఇది ఆగస్ట్ 2023లో జరిగిందని చెప్పారు. అయితే వీటిని చోరీ చేశారా? పూర్తిగా నాశనం చేశారా? అన్న దానిపై ల్యాబ్ స్పష్టత ఇవ్వలేదు. ఈ శాంపిల్స్ కనబడకుండా పోయిన ల్యాబ్‌లో వివిధ వ్యాధికారక రోగనిర్ధారణ, పరిశోధన, నిఘాలకు సంబంధించిన వాటిపై రీసెర్చ్ జరుగుతుందని మంత్రి టిమ్ నికోల్స్ పేర్కొన్నారు. ఇక్కడి ల్యాబ్ నుంచి వైరస్ శాంపిల్స్ చోరీకి గురైనప్పటికీ.. వాటివల్ల సమాజానికి ఎటువంటి ముప్పు లేదని చీఫ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జాన్ గెరార్డ్ తెలిపారు. కనబడకుండా పోయిన వైరస్ శాంపిల్స్ మనుగడకు అతితక్కువ ఉష్ణోగ్రతలు అవసరం. అలాంటి వాతావరణం లేకుంటే అవి చాలా వేగంగా క్షీణిస్తాయి. పైగా గత ఐదేళ్లుగా క్వీన్స్‌లాండ్‌లో హెండ్రా, లైసావైరస్ కేసులు ఒక్కటీ నమోదు కాలేదు. ఆస్ట్రేలియా ప్రజలకు హాంటావైరస్ ఇన్‌ఫెక్షన్లు సోకిన దాకలాలు కూడా లేవని డాక్టర్ గెరాడ్ తెలియజేశారు. అయినప్పటికీ మరికొందరు నిపుణులు మాత్రం ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. చోరీకి గురైన వైరస్ శాంపిల్స్‌లో హాంటావైరస్ చాలా ప్రమాదకరమైనది. ఇది %జూ౦×ఱ%-19 కంటే ఎక్కువ మరణాలకు దారి తీస్తుంది. మిగిలిన ట్యూబ్‌లలో లైసావైరస్ 223 నమూనాలు ఉన్నాయి. ఇది కూడా అధిక మరణాల రేటు కలిగించే రాబిస్‌ను పోలి ఉండే ఒక వైరస్. అలాగే హాంటావైరస్ పల్మనరీ సిండ్రోమ్ (%నూూ%)కి కారణమవుతుందని తెలిపారు. ఇది సుమారుగా 38 శాతం మరణాల రేటును కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హెండ్రా వైరస్ జంతువుల నుంచి మానవులకు ప్రసారం చేయగల జూనోటిక్ వైరస్ మాదిరి పనిచేస్తుంది. రాబిస్‌తో కూడిన లైసావైరస్‌కు చికిత్స చేయకుండా వదిలేస్తే ప్రాణాంతకం కావచ్చు. అలాగే %ఖూ% సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (%జఙజ%) ప్రకారం హాంటావైరస్ తీవ్రమైన అనారోగ్యాం, మరణానికి కూడా దారి తీస్తుందని చెబుతున్నారు. ప్రస్తుతం ఆ శాంపిల్స్ ఎలా మిస్సయ్యాయి.. ఇంత కాలం ఎందుకు కనిపించకుండా పోయాయి అనే కోణంలో మాత్రమే విచారణ జరుగుతోంది. అసలు సమస్యను పరిష్కరించామని ఆ దేశ ఆరోగ్య మంత్రి చెబుతున్నా.. వీటి వల్ల ఎట్నుంచైనా ప్రమాదం దాడి చేసే అవకాశం లేకపోలేదని నిపుణులు చెబుతున్నారు

# భారత్‌తో బలపడుతున్న గల్ఫ్ దేశాల బంధం.. మోదీ హయాంలో 8 రెట్లు పెరిగిన విదేశీ పెట్టుబడులు




**న్యూఢిల్లీ:** నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక దేశంలో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. ప్రస్తుతం, వ్యూహాత్మకంగా ముఖ్యమైన రంగాలు మినహా, చాలా రంగాలు ఎఫ్‌డీఐ అనుమతినిచ్చింది మోదీ ప్రభుత్వం. ఈ నేపథ్యంలోనే గల్ఫ్ కోఆపరేటివ్ కౌన్సిల్ దేశాల నుండి భారతదేశానికి వస్తున్న లు గత 10 సంవత్సరాలలో 8శాతం పెరిగాయి. %భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి. అప్పటి నుంచి భారత్‌తో గల్ఫ్ దేశాల సంబంధాలు మరింత బలపడ్డాయి. ఈ దేశాల నుంచి భారత్‌కు వస్తున్న పెట్టుబడులే ఇందుకు తాజా ఉదాహరణ. వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఇటీవల విడుదల చేసిన డేటా ప్రకారం, గత 10 సంవత్సరాలలో పెట్టుబడి 8 రెట్లు పెరిగింది. గల్ఫ్ సహకార మండలి దేశాల నుండి భారతదేశంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు సెప్టెంబర్ 2013 నుంచి సెప్టెంబర్ 2024 మధ్య 24.54 బిలియన్ డాటర్లకు పెరిగింది. ఏప్రిల్ 2000 నుంచి సెప్టెంబర్ 2013 మధ్య ఈ దేశాల నుండి 3.046 బిలియన్ డాలర్లతో పోలిస్తే, 8 రెట్లు పెరుగుదల నమోదు చేసుకుంది. గల్ఫ్ కోఆపరేటివ్ కౌన్సిల్ % దేశాల నుండి భారతదేశానికి వస్తున్న లో 89 శాతం గత 10 సంవత్సరాలలో వచ్చాయని గణాంకాలు చెబుతున్నాయి. ఇది భారతదేశం %-% గల్ఫ్ ప్రాంతం మధ్య బలపడుతున్న ఆర్థిక సంబంధాలను ప్రతిబింబిస్తుంది. ప్రస్తుతం కువైట్ గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (కి అధ్యక్షత వహిస్తోంది. కాబట్టి ప్రధాని నరేంద్ర మోదీ ఎమిరేట్స్ పర్యటన బహ్రెయిన్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యుఎఇ, కువైట్‌లతో భారత్ సత్సంబంధాలు కొనసాగిస్తోంది. శనివారం(డిసెంబర్ 21) మధ్యాహ్నం కువైట్ చేరుకున్న ప్రధాని మోదీ 43 ఏళ్ల తర్వాత గల్ఫ్‌లో పర్యటించిన తొలి భారత ప్రధానిగా రికార్డు సృష్టించారు. కువైట్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ భారత్‌లో 10 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టిందని, దీంతో ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలపడిందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. సావరిన్ వెల్త్ ఫండ్ అయిన కువైట్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ భారతదేశంలో గణనీయమైన పెట్టుబడులు పెట్టిందని, ఇప్పుడు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి పెరుగుతోందని ప్రధాని మోదీ ప్రస్తావించారు. కువైట్ న్యూస్ ఏజెన్సీ (%ఖఖచీూ%)కి ఇచ్చిన ఇంటర్వ్యూలో, కువైట్ %-% భారత్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు వర్తక, వాణిజ్యం ముఖ్యమైన స్తంభాలుగా ఉన్నాయని, రెండు దేశాల మధ్య వాణిజ్యం వృద్ధి చెందుతుందని ప్రధాని మోదీ అన్నారు. వర్తక, వాణిజ్యం మన ద్వైపాక్షిక సంబంధాలకు ముఖ్యమైన స్తంభాలుగా ఉన్నాయని ప్రధాన మంత్రి %జఖచీూ% డైరెక్టర్ జనరల్ ఫాత్మా అల్-సలేమ్‌తో అన్నారు. మన ద్వైపాక్షిక వాణిజ్యం పెరుగుతోంది. భారత్ శక్తి భాగస్వామ్యం ద్వైపాక్షిక వాణిజ్యానికి ప్రత్యేక విలువను ఇస్తున్నట్లు తెలిపారు. కువైట్ భారతదేశానికి ముఖ్యమైన భాగస్వామి, ముడి చమురు సరఫరాలో ఆరవ అతిపెద్ద దేశంగా ఉంది. భారతదేశ ఇంధన అవసరాలలో 3 శాతం తీరుస్తుంది. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 2023-24లో 10.47 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. భారతీయ ఎగుమతులు సంవత్సరానికి 34.7 శాతం పెరుగాయి. ఇదిలా ఉండగా, దేశాలతో భారతదేశ వాణిజ్యం 2022-23లో 184.46 బిలియన్ డాలర్లకు చేరుకుంది. కువైట్‌లో ముఖ్యంగా ఆటోమొబైల్, ఎలక్ట్రికల్, మెకానికల్ మెషినరీ, టెలికమ్యూనికేషన్ రంగాలలో మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులు కొత్త మార్కెట్ క్రియేట్ చేస్తున్నందుకు సంతోషంగా ఉన్నామని ప్రధాని మోదీ వార్తా సంస్థతో అన్నారు. నేడు భారతదేశం ప్రపంచ స్థాయి ఉత్పత్తులను అతి తక్కువ ధరతో తయారు చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పెంపొందించడానికి చమురుయేతర వాణిజ్యాన్ని వైవిధ్యపరచడం కీలకమని మోదీ స్పష్టం చేశారు.

# భారతదేశంలో ప్రత్యేక రైల్వే స్టేషన్లు.. వీటి ప్రత్యేకత ఏంటో తెలుసా?


మన భారతదేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థ ఏదీ అంటే అది రైల్వే అని చెప్పక తప్పదు. ప్రపంచంలో భారత రైల్వే నాలుగో స్థానంలో ఉంది. ప్రతి రోజు లక్షలాది మంది వివిధ రైళ్లలో ప్రయాణిస్తున్నారు. అయితే కొన్ని రైల్వే స్టేషన్‌లకు ఎంతో ప్రత్యేకత ఉంది. అవేంటో తెలుసుకుందాం..%ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్‌లో భారతదేశం ఒకటి. భారతీయ రైల్వేలు ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన రవాణా సంస్థల్లో రైల్వే ఒకటి. అందుకే లక్షలాది మంది భారతీయులు తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవడానికి రైలు ప్రయాణంపై ఆధారపడుతున్నారు. టికెట్ ఛార్జీలు సైతం తక్కువగా ఉండటంతో అన్ని వర్గాల ప్రజలు ఉపయోగించుకునేంత అనుకూలంగా ఉంటుంది. భారతదేశంలో మొత్తం 7,308 రైల్వే స్టేషన్లు ఉన్నాయని డేటా చూపిస్తుంది. ఈ రైల్వే స్టేషన్లలో కొన్ని వాటి ప్రత్యేకత, అందాలకు ప్రసిద్ధి చెందాయి. ఆ విధంగా మీరు భారతదేశంలోని కొన్ని ప్రత్యేకమైన రైల్వే స్టేషన్ల గురించి తెలుసుకుందాం. భవానీ మండి రైల్వే స్టేషన్ ఢిల్లీ-ముంబై రైలు మార్గంలో ఉంది. ఇది వెస్ట్ సెంట్రల్ రైల్వే జోన్ పరిధిలోకి వస్తుంది. ఈ రైల్వే స్టేషన్ రెండు రాష్ట్రాల మధ్య విభజించబడింది. ఈ రైల్వే స్టేషన్ ఉత్తర భాగం మధ్యప్రదేశ్‌లోని మందసూర్ జిల్లాలో ఉంది. దాని దక్షిణ భాగం రాజస్థాన్‌లోని ఝులావర్ జిల్లాలో ఉంది. దీని ప్రకారం రాజస్థాన్ రాష్ట్రంలోని టికెట్ కౌంటర్ లో టికెట్ కొని మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఆగే రైలు ఎక్కాలి. స్టేషన్‌కు ఒక చివర రాజస్థాన్ జెండా, మరొక చివర మధ్యప్రదేశ్ జెండా ఉంటుంది.

అత్తారి రైల్వే స్టేషన్. ఇది పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్ జిల్లాలో ఉంది. ఈ రైల్వే స్టేషన్‌కు పంజాబ్‌లో జనరల్‌గా ఉన్న సంజసింగ్ పేరు పెట్టారు. ఈ రైల్వే స్టేషన్ నుండి ఎక్కేటప్పుడు లేదా దిగేటప్పుడు వీసా తప్పనిసరిగా ఉండాలి. భారత్-పాకిస్థాన్ సరిహద్దులో ఉన్న ఈ రైల్వే స్టేషన్‌లో వీసా లేకుండా దిగడం శిక్షార్హమైన నేరం. ఇక్కడ 24 గంటల పర్యవేక్షణ ఉంటుంది.



నవాపూర్ రైల్వే స్టేషన్ భారతదేశంలోని ప్రత్యేక రైల్వే స్టేషన్లలో ఒకటి. ఈ రైల్వే స్టేషన్ 2 రాష్ట్రాలలో ఉంది. ఈ రైల్వే స్టేషన్‌లో సగం మహారాష్ట్రలో, మిగిలినది గుజరాత్‌లో ఉంది. అందువల్ల ఇక్కడ నాలుగు భాషలలో హిందీ, ఇంగ్లీష్, గుజరాతీ, మరాఠీలలో ప్రకటన చేస్తారు. పశ్చిమ బెంగాల్‌లోని ఓ రైల్వే స్టేషన్ పేరు లేకుండా నడుస్తోంది. ఈ స్టేషన్ రాయ్ నగర్, రైనా అనే రెండు గ్రామాల మధ్య ఉంది. ఈ రైల్వే స్టేషన్‌కి రాయ్ నగర్ రైల్వే స్టేషన్ అని పేరు పెట్టారు. కానీ అది రైనా గ్రామంలో ఉందని ప్రజలు నిరసన తెలిపారు. దీనిని అనుసరించి, రెండు గ్రామస్తులతో తరచుగా సమస్యల కారణంగా భారతీయ రైల్వే స్టేషన్ పేరును తొలగించింది. రైనా/రాయ్ నగర్ టిక్కెట్లలో ఉపయోగించబడింది. ఇది బయటి నుండి వచ్చేవారికి గందరగోళాన్ని కలిగిస్తుంది. కానీ ఆ రైల్వే స్టేషన్లు పేరు ప్రస్తావించకుండానే పనిచేస్తాయి.

## ఇక లోన్ యాప్స్ ఆటలు సాగవు.. రూ.కోటి వరకు ఫైన్, 10 ఏళ్లు జైలు




అనుమతులు లేకుండా రుణాలు అందించే యాప్లపై కేంద్ర ప్రభుత్వం కొరడా ఝుళిపించనుంది. నిబంధనలు అతిక్రమించి రుణాలు అందిస్తే భారీగా ఫైన్ విధించేందుకు సిద్ధమవుతోంది. రూ.కోటి వరకు జరిమానాతో పాటు 10 ఏళ్ల జైలు విధించాలని ప్రభుత్వం భావిస్తోంది. లోన్ యాప్‌లకు చెక్ పెట్టే పెట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం కొత్త ముసాయిదా బిల్లును రూపొందించింది.

%అనియంత్రిత రుణాలు (అన్‌రెగ్యులేటెడ్ లోన్లు)పై కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. లోన్ యాప్‌లకు చెక్ పెట్టే పెట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం కొత్త ముసాయిదా బిల్లును రూపొందించింది. నిబంధనల్ని అతిక్రమించిన వారికి పెద్ద మొత్తంలో జరిమానాతో పాటు 10 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించేలా మార్గదర్శకాలు రూపొందించింది. ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ఇష్టారీతిన రుణ సదుపాయం కల్పించే సంస్థలకు అడ్డుకట్ట వేయనుంది. ఈ మేరకు అవలంబించాల్సిన విధివిధానాలపై ఒక నివేదికను ఇప్పటికే ఆర్బీఐ సమర్పించింది. 2021 నవంబర్‌లో ఆర్బీఐ 'వర్కింగ్ గ్రూప్ ఆన్ డిజిటల్ లెండింగ్' అనే రిపోర్ట్‌ను సమర్పించింది. దీని ప్రకారం తాజా ముసాయిదా బిల్లులోని ప్రతిపాదనలు ఏంటో ఇప్పుడు చూద్దాం.

ఆర్బీఐ లేదా ఇతర నియంత్రణ సంస్థల అనుమతి లేకుండా లోన్లు ఇచ్చే వ్యక్తులు లేదా సంస్థలపై నిషేధం విధించాలి. రుణాల్ని డిజిటల్ లేదా ఏ రూపంలో అందిస్తున్నా చట్టాల పరిధిలోకి రాని పక్షంలో అది ఉల్లంఘన కిందికి వస్తుంది. కేంద్రం తీసుకొచ్చే నిబంధనల్ని ఎవరైనా ఉల్లంఘిస్తే కనీసం రెండేళ్ల నుంచి ఏడేళ్ల వరకు జైలుతో పాటు రూ. 2 లక్షల నుంచి గరిష్టంగా రూ. కోటి వరకు జరిమానా ఉంటుంది. చట్టవ్యతిరేక పద్ధతుల్లో రుణాలను ఇచ్చి, వినియోగదారుల్ని వేధించే వారికి, రికవరీ చేసే వారికి కనీసం మూడేళ్ల నుంచి పదేళ్ల పాటు జైలు సహా జరిమానా ఉంటుంది. ఎవరైనా లోన్లు ఇచ్చేవారు, తీసుకునేవారు, వారి ఆస్తులు వేర్వేరు రాష్ట్రాలు లేదా కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉన్నా, లేదా ప్రజా ప్రయోజనాల్ని దెబ్బతీసే స్థాయిలో ఎక్కువ మొత్తం రుణాలు ఇచ్చినా అప్పుడు ఆ కేసుకు సంబంధించి దర్యాప్తును సీబీఐకి బదిలీ చేయొచ్చు.

సరైన ధ్రువీకరణ లేని చాలా లోన్ యాప్స్ ద్వారా పెద్ద సంఖ్యలో ప్రజలు మోసపోతున్నారు. ఇలా లోన్ ఇచ్చి తిరిగి వసూలు కోసం చేపడుతున్న చట్ట వ్యతిరేక పద్ధతులతో పాటు వేధింపుల వల్ల ఆత్మహత్యలు కూడా పెరిగాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో 2022-23 మధ్య దాదాపు 2 వేలకుపైగా మోసపూరిత లోన్ యాప్స్‌ను ప్లే స్టోర్ నుంచి గూగుల్ తొలగించింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు కొత్త ప్రతిపాదనలతో కేంద్రం బిల్లును తీసుకొస్తోంది.

## గాంధీ కుటుంబం మొత్తం క్వాలిటీ రెస్టారెంట్‌లో ప్రత్యక్షం.. ఐకానిక్ రెస్టారెంట్‌లో లంచ్..!



చలికాలంలో వేడి వేడి రుచికరమైన ఆహారాన్ని రుచి చూడడానికి ఎవరు ఇష్టపడరు..! ఈ క్రమంలోనే గాంధీ ఫ్యామిలీ కూడా ఈ సీజన్‌ని ఫుల్‌గా ఎంజాయ్ చేస్తోంది. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రాబర్ట్ వాద్రాలు ఓ రెస్టారెంట్‌లో భోజనం చేస్తూ కనిపించారు. ఈ ప్రత్యేక సందర్భానికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఆదివారం(డిసెంబర్ 22) ఢిల్లీలో తన కుటుంబంతో కలిసి చోలా-భతురాను తింటూ కనిపించారు. ఆయన వెంట తల్లి సోనియా గాంధీ, సోదరి ప్రియాంక గాంధీ, బావ రాబర్ట్ వాద్రా, మేనకోడలు మిరాహ్ కూడా ఉన్నారు. రాబర్ట్ వాద్రా తల్లి మౌరీన్ కూడా హాజరయ్యారు. లోక్‌సభ ఎన్నికలు 2024 నుండి అసెంబ్లీ ఎన్నికల వరకు నెలల తరబడి సాగిన ఎన్నికల ప్రచారాల తర్వాత, ఆదివారం గాంధీ కుటుంబానికి విశ్రాంతి, రిఫ్రెష్ వారాంతంగా గడిపింది. రాహుల్ గాంధీ, అతని సోదరి ప్రియాంక కాంగ్రెస్ ఎంపీలుగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. తమ అధికారిక కార్యక్రమాల నుండి విరామం తీసుకుని, నగరంలోని ఐకానిక్ క్వాలిటీ రెస్టారెంట్‌కు వచ్చారు. కొంత సమయాన్ని కుటుంబసభ్యులతో కలిసి గడిపారు. వారి వెంట తల్లి సోనియా గాంధీ, ప్రియాంక భర్త రాబర్ట్ వర్ద్రా, కూతురు మిరాయా వాద్రా, ప్రియాంక అత్తగారు కూడా ఉన్నారు. లంచ్ టైమ్‌లో రాహుల్ తన కుటుంబంతో సహా కన్నాట్ ప్రాంతానికి చేరుకున్నారు. ఇక్కడి ప్రసిద్ధ క్వాలిటీ రెస్టారెంట్‌లో అందరూ చోలా-భతురా తిన్నారు. రాహుల్ లంచ్ ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ అవ్వడంతో తెగ వైరల్ అవుతున్నాయి. రాహుల్ గాంధీ తన వాట్సాప్ స్టేటస్‌లో కుటుంబంతో కలిసి కూర్చుని భోజనం చేస్తున్న కొన్ని ఫోటోలను కూడా పంచుకున్నారు. సోషల్ మీడియాలో వచ్చిన ఈ చిత్రాలు నెటిజన్ల నుండి అనేక లైక్‌లు, కామెంట్స్ కూడా చేశారు. వీరిలో చాలామంది డైనింగ్ టేబుల్‌పై కొన్ని ప్రత్యేక క్షణాలను పంచుకున్న కుటుంబాన్ని అభినందించారు. ఫోటోలలో, రాహుల్ ఇతర కుటుంబ సభ్యులు రెస్టారెంట్‌లోని హాయిగా కూర్చుని వారి ముఖాలపై విశాలమైన చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు. రాహుల్ తన స్టేటస్‌పై ఫోటోలను ఉంచుతూ, "ఐకానిక్ క్వాలిటీ రెస్టారెంట్‌లో కుటుంబ భోజనం" అని రాశారు.

## తవ్వకాలు జరుపుతుండగా బయటపడింది చూసి ఆశ్చర్యం..

యూపీ లోని సంభల్‌లో శివాలయం బయటపడ్డ కొద్దిరోజులకే శతాబ్దాల చరిత్ర ఉన్న పురాతన మెట్లబావి బయటపడింది. 1857లో సిపాయిల తిరుగుబాటు తరువాత బ్రిటీష్ సైన్యం నుంచి తప్పించుకోవడానికి పోరాట యోధులు ఈ టన్నెల్‌ను ఉపయోగించినట్టు తెలుస్తోంది.

%ఉత్తరప్రదేశ్‌లోని సంభల్‌లో రోజుకో వింత వెలుగులోకి వస్తోంది. ఎక్కడ తవ్వితే అక్కడ చరిత్ర వెలుగుచూస్తోంది. సంభల్ జిల్లా చందౌసీ ప్రాంతంలో జరిపిన తవ్వకాల్లో పాత మెట్లబావి బయటపడింది.. ఇది రాజా రాణి సురేంద్రవాలా ఎస్టేట్‌గా చెబుతున్నారు. 400 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ మెట్లబావి ఉందని సంభల్ జిల్లా మేజిస్ట్రేట్ రాజేంద్ర పెన్సియా చెప్పారు. ఇందులో నాలుగు గదులు ఉన్నాయని, ఇందులో మూడు అంతస్తులను మార్బుల్‌తో నిర్మించారనీ, ఆపై అంతస్తులు ఇటుకలతో నిర్మించారని ఆయన వివరించారు. 150 ఏళ్ల క్రితం ఈ బావిని నిర్మించినట్టు తెలుస్తోంది. ఈ బావి నుంచి బంకే బిహారి ఆలయానికి దారి ఉన్నట్టు చెబుతున్నారు. మెట్లబావి సమీపంలోని ఆక్రమణలు తొలగించినట్టు తెలుస్తోంది. అయితే ఇప్పటిదాకా 210 చదరపు మీటర్ల ప్రాంతాన్ని తవ్వారు. సంభల్‌లో నాలుగు దశాబ్దాల తరువాత బయటపడ్డ శివాలయంలో ఇప్పటికే పూజలు జరుగుతున్నాయి. సంభల్‌లో బయటపడ్డ ఆలయంలో గత రెండు రోజుల నుంచి పురావస్తు శాఖ దర్యాప్తును చేపట్టింది. అయితే 1857లో సిపాయిల తిరుగుబాటు సందర్భంగా ఈ బావిని నిర్మించినట్టు స్థానికులు చెబుతున్నారు. బ్రిటీష్ వాళ్ల కళ్లగప్పి తప్పించుకోవడానికి ఆనాటి పోరాట యోధులు ఈ టన్నెల్‌ను ఉపయోగించినట్టు తెలుస్తోంది.

## షట్‌డౌన్ అయితే ఏమవుతుంది?



స్వల్పకాలిక నిధుల బిల్లును ఆమోదించడానికి కాంగ్రెస్ మల్లగుల్లాలు పడుతుండటంతో అమెరికా ఆర్థిక ప్రతిష్టంభన(షట్‌డౌన్) ప్రమాదంలో పడింది.యూఎస్ ప్రభుత్వం దగ్గర ప్రస్తుతం ఒక్కరోజుకు సరిపడా నిధులు మాత్రమే ఉన్నాయి.అంతేకాదు, రిపబ్లికన్ల అనుమతితో గురువారం రాత్రి అత్యవసరంగా ప్రవేశపెట్టిన సవరించిన ఖర్చుల బిల్లు కూడా తిరస్కరణకు గురైంది.

ప్రతినిధుల సభలో బిల్లు ఆమోదం పొందాలంటే 2/3 వంతు మెజార్టీ కావాలి.కానీ, ప్రతినిధుల సభ దీనిని 235-174 ఓట్లతో తిరస్కరించింది.అంటే డెమొక్రాట్లతో పాటు 38 మంది రిపబ్లికన్లు సైతం బిల్లుకు వ్యతిరేకంగా ఓటేశారు. బిల్లు ఆమోదం పొందితే అమెరికాకు షట్‌డౌన్ ముప్పు తొలగిపోయిండేది.హౌస్ స్పీకర్ మైక్ జాన్సన్, డెమొక్రాట్లు రూపొందించిన మునుపటి బిల్లును అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనల్డ్ ట్రంప్ వ్యతిరేకించారు.బిలియనీర్ ఎలాన్ మస్క్ విమర్శల అనంతరం ఈ ద్వైపాక్షిక ఒప్పందాన్ని ట్రంప్ అడ్డుకున్నారు.దాని స్థానంలో తీసుకొచ్చిన ప్రత్యామ్నాయ బిల్లుకు ట్రంప్ అంగీకరించారు.రెండేళ్ల పాటు రుణాలపై సీలింగ్‌ను సస్పెండ్ చేయడం వంటి డిమాండ్లు ఇందులో ఉన్నాయి. అయితే, దీనికి కూడా ఆమోదం దక్కలేదు.సభ మైనార్టీ నాయకుడు, డెమొక్రాట్ల అగ్రనాయకుల్లో ఒకరైన హకీమ్ జెఫ్రీస్ ఈ ప్రతిపాదనను హాస్యాస్పదమైనదిగా అభివర్ణించారు.

కుటుంబాలను విడదీయను.. ఫ్యామిలీ మొత్తాన్ని అమెరికా నుంచి పంపించేస్తాను: ట్రంప్

సెప్టెంబరులో కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. డిసెంబర్ నిధుల డెడ్‌లైన్ సమీపించడంతో స్పీకర్ జాన్సన్ ఆరు నెలల నిధుల పొడిగింపు బిల్లును ఆమోదించడానికి ప్రయత్నించారు. ఇందులో సేవ్ యాక్ట్ కూడా ఉంది, దాని ప్రకారం అమెరికాలో ఓటు వేయాలంటే పౌరసత్వ రుజువు అవసరం. దీంతో చాలామంది డెమొక్రాట్లు బిల్లును వ్యతిరేకించారు.దీంతో ప్రభుత్వానికి నిధులు అందించే ద్వైపాక్షిక ఒప్పందాన్ని కాంగ్రెస్ ప్రతిపాదించింది. డిసెంబర్‌కు నిధులు అయిపోతాయని, అందుకే అన్నింటికీ ఓటువేయాల్సిన అవసరం లేదని, ఖర్చులకు సంబంధించిన అత్యవసర బిల్లు ఆమోదించాల్సి ఉందని రిపబ్లికన్ కాన్ఫరెన్స్‌లో జాన్సన్ విజ్ఞప్తిచేశారు.ఖర్చుల బిల్లుకు సంబంధించిన వివరాలను కాంగ్రెస్ నాయకులు మంగళవారం (డిసెంబర్ 17న) విడుదల చేశారు. సభ్యుల సెలవులకు మూడురోజుల ముందు ఇది జరిగింది. ఈ బిల్లు మొత్తం 1,547 పేజీలు ఉంది.ఈ బిల్లుతో మార్చి 14 వరకు ప్రభుత్వానికి నిధులు సమకూరుతాయి. ఈ బిల్లు ఆమోదం పొందితే ట్రంప్ వైట్‌హౌస్‌లో తిరిగి అడుగుపెట్టిన తర్వాత 3 నెలల వరకు ప్రభుత్వ ఖర్చులకు ఇబ్బంది ఉండదు.ఇందులో 110 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 9.34 లక్షల కోట్లు) అత్యవసర విపత్తు సాయం, రైతులకు 30 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ. 2.54 లక్షల కోట్లు) సాయం వంటివి ఉన్నాయి.2009 తర్వాత తొలిసారి చట్టసభ్యులకు జీతాలు పెంచడం, బాల్టిమోర్‌లో కూలిపోయిన బ్రిడ్జి పునర్ నిర్మాణం, ఆరోగ్య రంగంలో సంస్కరణలు, మోసపూరిత ప్రకటనల నుంచి హోటళ్లు, ప్రత్యక్ష కార్యక్రమ వేదికలను నిరోధించే నిబంధనలు ఉన్నాయి.

అయితే, ప్రాథమిక వ్యయ బిల్లును తీసుకురాలేకపోయారని జాన్సన్‌ను కొంతమంది రిపబ్లికన్లు విమర్శించారు. డెమొక్రాట్ల మద్దతు పొందేందుకు బిల్లులో పెట్టిన విషయాలను వారు వ్యతిరేకించారు.అయితే, ఈ ఒప్పందాన్ని జాన్సన్ సమర్థించారు. విపత్తు సాయం, రైతులకు మద్దతు వంటి నిబంధనలు అదనంగా చేర్చాలని అన్నారు. అయినప్పటికీ ఆ బిల్లుకు రిపబ్లికన్ల ఆమోదం దక్కలేదు. మరోవైపు, తాజాగా జాన్సన్, రిపబ్లికన్లు ప్రవేశపెట్టిన సవరణ 'ఖర్చుల బిల్లు' కూడా ఆమోదం పొందలేకపోయింది.బిల్లుపై సొంతపార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడంతో జాన్సన్‌కు డెమొక్రాట్ల మద్దతు అవసరం. అయితే సవరణ బిల్లుపై జాన్సన్‌కు మద్దతుగా నిలిచేందుకు డెమొక్రాట్లు సిద్ధంగా లేరు. ద్వైపాక్షిక ఒప్పందాన్ని తిరస్కరించడంపై వారు అసంతృప్తితో ఉన్నారు."దైపాక్షిక ఒప్పందాన్ని మీరు తిరస్కరించారు. దాని పర్యవసానాలకు మీరే బాధ్యత వహించాలి" అని డెమొక్రటిక్ హౌస్ మైనార్టీ లీడర్ హకీమ్ జెఫ్రీస్ ఎక్స్‌లో పోస్టుచేశారు. ప్రజాప్రతినిధి కాని మస్క్ ఆదేశాలు పాటిస్తున్నట్లు కనిపిస్తున్న రిపబ్లికన్లపై మరికొందరు విమర్శలు చేశారు.ప్రతినిధుల సభలో డెమొక్రటిక్ అగ్రనేతల్లో ఒకరైన కనెక్టికట్ రిప్రజెంటేటివ్ రోసా డీలారో గురువారం సభలో.. 'ప్రెసిడెంట్ మస్క్' అనగానే ఇతర డెమొక్రాట్లు బిగ్గరగా నవ్వారు.

"ఇవేమీ చేయకండి. ప్రభుత్వాన్ని షట్‌డౌన్ చేయండి అని అధ్యక్షుడు మస్క్ చెప్పారు" అని ఆమె అన్నారు.బిల్లు ఆమోదం కోసం డెమొక్రాట్ల మద్దతుకు ఇప్పటికీ జాన్సన్ దారులు వెతకాల్సి ఉంది. ఎందుకంటే, సొంత పార్టీలోనే ఆయనపై వ్యతిరేకత ఉంది. అయితే, ఇప్పుడున్న పరిస్థితుల్లో సమయం చాలా ముఖ్యమైనది. ఇలాంటి సంప్రదింపులు సాధారణంగా వారాల తరబడి సాగుతుంటాయి.ప్రభుత్వాల పాలన సాగాలంటే వార్షిక నిధుల కేటాయింపే ఆధారం. ఖర్చులకు సంబంధించిన 12 బిల్లులను పాస్ చేయడంలో కాంగ్రెస్ విఫలమైతే ఖర్చు పెట్టడానికి నిధులుండవు. అత్యవసరం కాని విధులను ఆయా సంస్థలు నిలిపివేయాల్సి ఉంటుంది.

సరిహద్దు భద్రత, వైద్యసేవలు, చట్టాల అమలు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వంటి అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం ఉండదు.కానీ ప్రభుత్వ ఉద్యోగులకు చాలామందికి జీతాలుండవు. సామాజిక భద్రత, వైద్యావసరాలు వంటి వాటికి కార్డుల జారీ నిలిచిపోతుంది. అనుబంధ పోషకాహార కార్యక్రమానికి నిధులు తప్పనిసరి. కానీ షట్‌డౌన్ వల్ల వాటిపై ప్రభావం పడుతుంది. దీనికి సంబందించిన కార్యక్రమాల అమలు కూడా ఆలస్యమవుతుంది.ఇతర సంస్థలు కార్యకలాపాలు మొత్తంగా నిలిచిపోతాయి. ఆహార భద్రత తనిఖీలను ఫుడ్, డ్రగ్ అధికార యంత్రాంగం నిలిపివేస్తుంది. పర్యావరణ పరిరక్షణ ఏజెన్సీ తనిఖీలు ఆగిపోతాయి. నేషనల్ పార్కులను మూసివేస్తారు.ప్రస్తుత రిపబ్లికన్లపై ట్రంప్ ప్రభావానికి ఇది పెద్ద పరీక్ష. గురువారం జరిగిన ఓటింగ్‌లో పలువురు బిల్లును తిరస్కరించారు.స్పీకర్ జాన్సన్‌కు ఇది సవాలుగా మారింది. కాంగ్రెస్ తర్వాతి స్పీకర్ కోసం 15 రోజుల్లో ఎన్నిక జరగాల్సి ఉంది. ఇంతకుముందు జాన్సన్ గెలుపు ఖాయమనుకోగా, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు.

ట్రంప్, మస్క్ నుంచి ఇప్పటికే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న జాన్సన్ ఇప్పుడు నిధుల నిర్వహణలో సొంత పార్టీ నుంచి అనేక ప్రశ్నలు ఎదుర్కోవాల్సి ఉంటుంది.

జాన్సన్‌కు ఓటు వేయబోమని, సభకు నేతృత్వం వహించే అవకాశం ఆయనకు కల్పించబోమని చాలామంది రిపబ్లికన్లు అంటున్నారు. అయితే, రిపబ్లికన్ల మద్దతు కోల్పోవడంపై ఆయన దృష్టి లేదు. ఎందుకంటే కాంగ్రెస్‌లో పార్టీకి కేవలం ఐదు సీట్ల మెజార్టీ మాత్రమే ఉంది.

2023 జనవరిలో కాలిఫోర్నియా రిపబ్లికన్ కెవిన్ మెక్‌కార్తీ స్పీకర్‌గా గెలుపొందారు. అయితే, 10 నెలల తర్వాత రిపబ్లికన్లు ఆయన్ను తొలగించారు. ఖర్చులను తగ్గించడంలో విఫలమైనందుకు, షట్‌డౌన్‌ను నివారించడానికి డెమొక్రట్లతో కలిసి పనిచేసినందుకు రిపబ్లికన్లు ఆయనకు సాగనంపారు.

## అమెరికా వెళ్లే భారతీయులకు గుడ్‌న్యూస్..

గతంలో వీసా కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తులు ఇకపై ఇంటర్వ్యూ ఇవ్వాల్సిన అవసరం లేదు. అంతే కాకుండా ఇది వేచి ఉండే సమయాన్ని తగ్గిస్తుంది. కొత్త అప్లికేషన్‌లను ప్రాసెస్ చేయడానికి పాత రికార్డులు ఉపయోగించబడతాయి. కొత్త నియమాలు తరచుగా యుఎస్‌కి వెళ్లేవారికి లేదా మంచి వీసా చరిత్ర ఉన్నవారికి..%చదువుకోవడానికి లేదా ఉద్యోగం చేయడానికి అమెరికా వెళ్లే వ్యక్తులు కొత్త వీసా నిబంధనల గురించి తెలుసుకోవాలి. జనవరి 1, 2025 నుండి భారతదేశంలోని యుఎస్ ఎంబసీలో వీసా అపాయింట్‌మెంట్‌ల కోసం సుదీర్ఘ నిరీక్షణను తగ్గించడానికి అనేక మార్పులు చేయనుంది. అదే సమయంలో యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ కూడా వీసా ప్రోగ్రామ్‌లో పెద్ద మార్పును తీసుకురాబోతోంది. ఈ మార్పులు భారతీయ సాంకేతిక నిపుణుల కోసం వీసా ప్రక్రియను సులభతరం చేస్తాయి. అలాగే వేగవంతం చేస్తాయి.

వీసా అపాయింట్‌మెంట్ కోసం కొత్త నిబంధనల ప్రకారం.. ఇప్పుడు ఎటువంటి అదనపు రుసుము చెల్లించకుండా అపాయింట్‌మెంట్‌ని ఒకసారి రీషెడ్యూల్ చేయవచ్చు. కానీ మీరు రెండోసారి రీషెడ్యూల్ చేసినా లేదా అపాయింట్‌మెంట్‌ని మిస్ చేసినా, మీకు కొత్త అపాయింట్‌మెంట్ అవసరం. దీని కోసం మీరు మళ్లీ %వి%185 (దాదాపు రూ. 15,730) నాన్-రిఫండబుల్ ఫీజు చెల్లించాలి. అపాయింట్‌మెంట్ రోజున ప్రజలు సమయానికి చేరుకోవాలని, తద్వారా వీసా ప్రక్రియ సజావుగా కొనసాగుతుందని, ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగదని యుఎస్ ఎంబసీ తెలిపింది. వీసా దుర్వినియోగం చేయబడుతోంది. దీనిని నిరోధించడానికి ప్రభుత్వం కొన్ని మార్పులు చేసింది. తద్వారా నైపుణ్యం కలిగిన నిపుణులు మాత్రమే వర్క్ పర్మిట్‌లను పొందవచ్చు. జనవరి 17, 2025 నుండి %ఎ-1దీ% వీసా కోసం దరఖాస్తు చేసుకునే దరఖాస్తుదారులు తమ విద్యార్హత నేరుగా వారు దరఖాస్తు చేస్తున్న ఉద్యోగానికి సంబంధించినదని నిరూపించుకోవాలి. కొత్త నిబంధనల వల్ల ఎలాంటి స్పెషలైజేషన్ లేని వారు హెచ్-1బీ వీసా పొందడం కష్టమవుతుంది.సరళంగా చెప్పాలంటే, రంగ ఉద్యోగాల కోసం మీరు కంప్యూటర్ సైన్స్ లేదా ఇంజనీరింగ్‌లో డిగ్రీని కలిగి ఉంటే మాత్రమే మీకు వీసా లభిస్తుంది. అలాగే, ఇప్పుడు %ఎ-1దీ% వీసా పొడిగింపు ప్రక్రియ కూడా సులభతరం కానుంది.

# 'కాందహార్' విమానం హైజాక్: 25 ఏళ్ల కిందట ఏం జరిగింది?





అఫ్ఘానిస్తాన్: హైజాకర్ల అదుపులో ఉన్న విమానం ఎక్కడైన దిగిందంటే, సాధారణంగా దాని చుట్టూ పెద్ద ఎత్తున భద్రతా సిబ్బంది కనిపిస్తారు. ఆ విమానం దగ్గరికి వాహనాల రాకపోకలు కూడా ఎక్కువగా ఉంటాయి.కానీ, 1999లో అఫ్గానిస్తాన్‌లోని కాందహార్ విమానాశ్రయంలో దీనికి భిన్నమైన దృశ్యాలు కనిపించాయి. హైజాక్ అయిన విమానం అక్కడ దిగిన తర్వాత దాని చుట్టూ వాహనాలు కాదు... ఓ వ్యక్తి సైకిల్‌పై తిరుగుతూ కనిపించాడు.అది ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం. కొందరు మిలిటెంట్లు దాన్ని హైజాక్ చేశారు. మూడు విమానాశ్రయాల్లో దిగిన తర్వాత చివరికి అది కాందహార్‌కు వచ్చింది.అఫ్గానిస్తాన్ చరిత్రలో ఆ దేశ రాజధాని కాబూల్‌కు తీసిపోని స్థానం కాందహార్‌ది. అయితే, 90వ దశకానికి ముందు అంతర్జాతీయ మీడియా దృష్టి కాందహార్‌పై అంతగా ఉండేది కాదు.

ఆ తర్వాత ఈ నగరంలో జరిగిన రెండు పెద్ద ఘటనలు అంతర్జాతీయంగా చర్చనీయమయ్యాయి.

మొదటిది తాలిబాన్లు ఆ నగరంపై నియంత్రణ సాధించడం, రెండోది ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని కొందరు మిలిటెంట్లు హైజాక్ చేసి అక్కడికి తీసుకురావడం.ఈ హైజాక్ వ్యవహారం వారం రోజులపాటు సాగింది. మిలిటెంట్లు తమ డిమాండ్లు నెరవేరడంతో డిసెంబర్ 31న బందీలను వదిలేసి వెళ్లిపోయారు.1999 డిసెంబర్ 24న ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసీ814 నేపాల్ రాజధాని కాఠ్‌మాండూ నుంచి లఖ్‌నవూకు ప్రయాణం ప్రారంభించింది. అందులో 176 మంది ప్రయాణికులు, మరో 15 మంది సిబ్బంది ఉన్నారు.మీడియా కథనాల ప్రకారం ఆ విమానం భారత గగనతలంలోకి రాగానే ముసుగు ధరించిన ఓ మిలిటెంట్ కాక్‌పిట్ వైపు వెళ్లాడు. విమానాన్ని లాహోర్‌కు తీసుకువెళ్లాలని, లేదంటే బాంబుతో విమానాన్ని పేల్చేస్తానని పైలట్‌ను బెదిరించాడు.

ఆ వెంటనే ముసుగులు ధరించిన మరో నలుగురు మిలిటెంట్లు సీట్లలో నుంచి లేచి, విమానంలోని నాలుగు వేర్వేరు చోట్ల నిల్చున్నారు.కాందహార్, విమానం హైజాక్, తాలిబాన్, నేపాల్ ఫొటో విమాన కెప్టెన్ దేవీ శరణ్ విమానాన్ని లాహోర్ వైపు మళ్లించారు. అయితే, అందులో ఇంధనం తక్కువగా ఉంది. దీంతో విమానాన్ని అమృత్‌సర్‌లో దించారు.మీడియా కథనాల ప్రకారం అక్కడ ఆ విమానం ల్యాండ్ కాగానే హైజాకర్లపై చర్యలు తీసుకునేందుకు భద్రత దళాలు ఏర్పాట్లు చేసుకున్నాయి. ఈ విషయాన్ని హైజాకర్లు గ్రహించారు. దీంతో ఇంధనం నింపుకోకుండానే విమానాన్ని లాహోర్ తీసుకువెళ్లేలా పైలట్‌పై ఒత్తిడి తెచ్చారు.మొదట ఆ విమానం దిగేందుకు పాకిస్తాన్ అనుమతి ఇవ్వలేదు. లాహోర్ విమానాశ్రయంలో లైట్లు కూడా ఆఫ్ చేయించింది. అయితే, ఇంధనం నింపుకునేందుకు ఆ విమానం లాహోర్ ఎయిర్‌పోర్టులో దిగడం తప్పనిసరి అయ్యింది. దీంతో ల్యాండింగ్‌కు అనుమతి వచ్చింది.ఇంధనం నింపుకున్న వెంటనే లాహోర్ విమానాశ్రయం నుంచి విమానం వెళ్లిపోవాలని పాకిస్తాన్ చెప్పింది.ఆ తర్వాత విమానం దుబాయి విమానాశ్రయానికి వెళ్లింది. అక్కడ హైజాకర్లు 27 మంది ప్రయాణికులను విడుదల చేశారు.మీడియా కథనాల ప్రకారం దుబాయి విమానాశ్రయంలో హైజాకర్లపై చర్యలు చేపట్టేందుకు యూఏఈని భారత్ అనుమతి కోరింది. అయితే, యూఏఈ అందుకు అనుమతినివ్వలేదు.అనంతరం విమానం అఫ్గానిస్తాన్‌లోని రెండో అతిపెద్ద పట్టణమైన కాందహార్‌కు చేరుకుంది. హైజాక్ ఉదంతం ముగిసేవరకూ అక్కడే ఉంది.

లూచిస్తాన్ రాజధాని క్వెట్టాకు సమీపంలో కాందహార్ ఉంది. దీంతో ముందుగా క్వెట్టాలో అంతర్జాతీయ మీడియా సంస్థలకు చెందిన పాత్రికేయులు పోగయ్యారు.క్వెట్టా నుంచి కాందహార్‌కు మొదటగా వెళ్లిన పాత్రికేయుల్లో బీబీసీ పాష్తో సర్వీస్ ప్రతినిధి అయ్యూబ్ తరీన్ కూడా ఉన్నారు. ఆ తర్వాత సీనియర్ పాత్రికేయుడు శహ్జాదా జుల్ఫికర్, ఏఎఫ్‌పీ వార్తాసంస్థలో పనిచేసిన ప్రముఖ ఫొటోగ్రాఫర్ బనారస్ ఖాన్ కూడా వెళ్లారు.తాము అప్పుడు మొదటి రోజు కాందహార్‌లోని ఓ హోటల్‌లో బస చేశామని, అది రంజాన్ మాసమని అయ్యూబ్ తరీన్ గుర్తు చేసుకున్నారు."గెడ్డాలు లేని ఈ వ్యక్తులు ఎవరోనని మమ్మల్ని ఆ హోటల్‌లో జనం విచిత్రంగా చూశారు. భారతీయ విమానం హైజాక్ అయ్యి, అక్కడికి వచ్చిందన్న విషయం వారికి అప్పటికి తెలియదు" అని తరీన్ చెప్పారు.

కాందహార్‌లో విమానాశ్రయానికి సైకిల్ మీద ఓ వ్యక్తి వచ్చి, అలాగే విమానం చుట్టూ తిరగడం తనకు అప్పుడు విచిత్రంగా అనిపించిందని శహ్జాదా జుల్ఫికర్ అన్నారు.ఆ విమానాశ్రయంలో భద్రత ఏర్పాట్లు చూసుకునే సిబ్బంది సైకిళ్లు, మోటార్ సైకిళ్లనే వాడతారని బనారస్ ఖాన్ చెప్పారు."సాధారణంగా ఇలాంటి ఉదంతాల సమయంలో విమానం దగ్గరికి ఆయుధాలతో ఉన్న వాహనాలు వస్తాయి. కఠినమైన భద్రత చర్యలు తీసుకుంటారు. కానీ, అలాంటివేమీ జరగలేదు. సైకిల్ మీద వచ్చి, విమానం చుట్టూ తిరిగిన ఆ వ్యక్తి అక్కడ ఎస్‌హెచ్‌ఓ స్థాయి అధికారి అని నాకు తర్వాత తెలిసింది" అని శహ్జాదా జుల్ఫికర్ అన్నారు.అప్పుడు కాందహార్‌లో విపరీతమైన చలి ఉందని, విమానాశ్రయం సమీపంలో ఉండేందుకు సరైన ఏర్పాట్లు లేవని శహ్జాదా జుల్ఫికర్ అన్నారు.

"చలి నుంచి తప్పించుకునేందుకు వాహనాల్లో ఉండటం తప్ప మాకు మరో మార్గం లేకపోయింది. అక్కడ ఉన్నన్ని రోజులూ వాహనాలను ఎప్పుడూ ఆన్ చేసే పెట్టుకుని, వాటిలో కూర్చునేవాళ్లం. రెండు, మూడు రోజుల వరకూ నేను కనీసం బూట్లు కూడా తీయలేదు" అని ఆయన చెప్పారు.విమానాశ్రయంలో చలి నుంచి తప్పించుకునేందుకు సరైన వసతులు లేవని, అక్కడున్న తాలిబాన్లు ఖాళీ మైదానంలో మంట వేసుకుని, చలి కాచుకునేవారని తరీన్ చెప్పారు. ఆ మంట కూడా విమానానికి అతిదగ్గరగా వేసుకునేవారని అన్నారు."విమానం కింద ఇలా ఎవరూ మంట వేయరు. కానీ, తాలిబాన్లు అలాంటివేమీ పట్టించుకోలేదు" అని ఆయన వివరించారు.వసతులతోపాటు అన్నపానీయలకు కూడా అక్కడ ఇబ్బందులు ఎదుర్కొన్నామని శహ్జాదా జుల్ఫికర్ అన్నారు.


"ఒకట్రెండు రోజులు చాలా ఇబ్బందులు పడ్డాం. ఆ తర్వాత రెడ్ క్రాస్ విమానంలో ఆహారం రావడం మొదలైంది. కొందరు పాత్రికేయులు తినేందుకు నగరానికి వెళ్లి వచ్చేవారు" అని ఆయన చెప్పారు.విమానంలో ఉన్నవారి కోసం తాలిబాన్ల నుంచి అన్నపానీయాలు వెళ్లేవని అయ్యూబ్ తరీన్ అన్నారు."తాలిబాన్లు పంపే ఆహారపు పొట్లాల్లో రొట్టె, చికెన్ లెగ్ పీస్ వంటివి ఉండేవి. అయితే, ఎప్పుడూ ఒకే రకమైన ఆహారం తినలేమని ప్రయాణికులు అభ్యంతరం వ్యక్తం చేసేవారు. ఆ తర్వాత ఇస్లామాబాద్ నుంచి ఐరాస విమానంలో ఫైవ్ స్టార్ హోటల్ భోజనం తెప్పించే ఏర్పాటు చేశారు" అని ఆయన వివరించారు.'ఒకట్రెండు రోజులు గడిచినా వ్యవహారం పరిష్కారమవుతున్న పరిస్థితి కనిపించలేదు. తాలిబాన్లు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. వారికి ప్రధానమైన భద్రతాదళం అంటూ లేదు. విమానాశ్రయంలో పనిచేసే తాలిబాన్ సిబ్బందికే వాయుసేన యూనిఫామ్ తొడిగారు. తమకు ఏ నష్టం జరగకూడదన్న ఉద్దేశంతో తాలిబాన్లు ఏ చర్యా తీసుకోలేదు. వారికి ఇలాంటి సమస్యలను పరిష్కరించిన అనుభవం కూడా లేదు" అని బనారస్ ఖాన్ అన్నారు.భారత్ కమాండో యాక్షన్ తీసుకుంటామని కోరినా, అఫ్గానిస్తాన్ అనుమతించలేదు. విదేశీ సైన్యాన్ని తమ భూభాగంలో చర్యలు చేపట్టేందుకు అనుమతించబోమని చెప్పింది.

కాందహార్, విమానం హైజాక్, తాలిబాన్, నేపాల్ ఫొటో

విమానం హైజాక్ అయిన తర్వాత మూడో రోజు విమానంలోని ఎయిర్ కండీషనింగ్ వ్యవస్థ (ఏసీ) పనిచేయడం ఆగిపోయిందని, ప్రయాణికులు ఇబ్బందిపడ్డారని బనారస్ ఖాన్ చెప్పారు."భారత సిబ్బంది కాందహార్ విమానాశ్రయానికి వచ్చారు. వారిలో ఇంజినీర్లు కూడా ఉన్నారు. ఒక ఇంజినీర్ లోపలికి వెళ్లి, పని చేసి బయటకు వచ్చారు. లోపల పరిస్థితి ఎలా ఉందని ఆయన్ను పాత్రికేయులు అడిగారు. సమస్య ఉన్న చోటుకు తనను తీసుకువెళ్లారని మాత్రమే ఆయన చెప్పారు. ఆయన చెప్పిన విషయాలను బట్టి హైజాకర్లకు విమానం గురించి చాలా అవగాహన ఉందని అర్థమైంది" అని వివరించారు."విమానం శుభ్రం చేసేందుకు ఓ వ్యక్తిని హైజాకర్లు లోపలికి రానిచ్చేవారు. ప్రయాణికులు ఎలా ఉన్నారన్నది ఆ వ్యక్తి ద్వారానే తెలిసేది. అయితే, హైజాకర్లు ఆ వ్యక్తిని లోపల ప్రయాణికులతో మాట్లాడనిచ్చేవారు కాదు" అని శహ్జాదా జుల్ఫికర్ అన్నారు.అప్పుడు భారత అధికారులు, తాలిబాన్ల మధ్య నిత్యం చర్చలు జరుగుతూనే ఉన్నాయని శహ్జాదా జుల్ఫికర్ అన్నారు."హైజాకర్ల షరతులు ఒప్పుకోకుండా ఉండేందుకు భారత అధికారులు చాలా ప్రయత్నించారు. కానీ, అది సాధ్యం కాదని వారికి అర్థమైంది. హైజాకర్ల డిమాండ్లకు అంగీకరించి, మిలిటెంట్లను విడుదల చేయకతప్పలేదు. హైజాక్ వ్యవహారం మొత్తం ముగిసేవరకు భారత అధికారులు, తాలిబాన్ అధికారులు కాందహార్ విమానాశ్రయంలోనే ఉన్నారు. అప్పుడు భారత విదేశాంగ మంత్రిగా ఉన్న జశ్వంత్ సింగ్ రెండు సార్లు కాందహార్ వచ్చారు" అని ఆయన వివరించారు."ఓసారి హైజాకర్లతో సంప్రదింపుల కోసం వచ్చారు. రెండోసారి హైజాకర్లు కోరినట్లుగా మిలిటెంట్లు మౌలానా మసూద్ అజహర్, ముస్తాక్ జర్గర్, అహ్మద్ ఉమర్ సయీద్ షేక్‌లను భారత్‌లోని జైళ్ల నుంచి కాందహార్ విమానాశ్రయానికి తీసుకువచ్చారు" అని చెప్పారు.హైజాక్ ఉదంతానికి తెరపడిన రోజు భారత్ నుంచి కాందహార్‌కు రెండు విమానాలు వచ్చాయని...ఒకదానిలో జశ్వంత్ సింగ్, మరొకదానిలో మసూద్ అజహర్ సహా ముగ్గురు మిలిటెంట్లు ఉన్నారని జుల్ఫికర్ అన్నారు.

హైజాక్ ఉదంతం ముగిసే సమయంలో విమానం వద్దకి ఓ అంబులెన్స్ వచ్చిందని, ముసుగుల్లో ఉన్న ఐదుగురు హైజాకర్లు దానిలో ఎక్కారని జుల్ఫికర్ చెప్పారు."మసూద్ అజహర్ సహా విడుదలైన మిలిటెంట్లను నేను చూశా. వాళ్లు కూడా హైజాకర్లతోపాటు అదే అంబులెన్స్‌లో పారిపోయి ఉంటారు. విమానాశ్రయం నుంచి వాళ్లు ఏవైపు వెళ్లారో తెలియదు. తాలిబాన్లు మాత్రం రెండు గంటల్లోపు అఫ్గానిస్తాన్ దాటి వెళ్లిపోవాలని వారిని ఆదేశించారు" అని ఆయన వివరించారు."హైజాక్ అయిన విమానం దగ్గరే పాత్రికేయులు ఉన్నారు. అయితే, అందులో నుంచి దిగుతున్న ప్రయాణికుల వద్దకు మమ్మల్ని వెళ్లనివ్వలేదు. వాళ్లందరూ మరో విమానం ఎక్కారు. ప్రాణాలతో బయటపడ్డామన్న ఆనందం వారి ముఖాల్లో కనిపించింది" అని జుల్ఫికర్ అన్నారు.

## వస్తువుల బరువు తగ్గించే బ్యాక్‌ప్యాక్



బీజింగ్: బ్యాగ్‌లో సర్దుకున్న వస్తువుల బరువును తగ్గించే వినూత్నమైన 'బ్యాక్‌ప్యాక్'ను చైనా పరిశోధకులు తయారుచేశారు. రెగ్యులర్ బ్యాగ్‌లతో పోల్చితే, కొత్త డిజైన్‌తో తయారుచేసిన ఈ బ్యాక్‌ప్యాక్‌లు తేలిగ్గా ఉంటాయని, శ్రమ శక్తిని 11% తగ్గించాయని పరిశోధకులు చెబుతున్నారు. బ్యాగ్‌ను ధరించటాన్ని సౌకర్యవంతం చేసిందని, ఎక్కువ దూరం బరువులు మోయగలిగేలా సహాయపడిందని 'నమూనా ప్రయోగం'లో తేలింది.'హార్బిన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ' రోబోటిక్స్, సిస్టమ్స్ ల్యాబ్ పరిశోధకుల బృందం తయారుచేసిన 'సెల్ఫ్ లైటెనింగ్ బ్యాక్‌ప్యాక్' నమూనా ప్రయోగాల్లో అనూహ్య ఫలితాలు వెలువడ్డాయి. బ్యాగ్‌లోని వివిధ రకాల వస్తువులు నిలువుగా కదలటం వల్లే ఆ బ్యాగ్ బరువుగా మారుతున్నదని, దీనిని నివారించిట్టయితే బ్యాగ్ తేలిగ్గా మారుతుందన్న విషయాన్ని పరిశోధకులు కనుగొన్నారు.వస్తువుల కదలికలను నియంత్రించే 'మైక్రోకంట్రోలర్ల'ను బ్యాక్‌ప్యాక్‌లో ఏర్పాటుచేస్తూ ఒక కొత్త డిజైన్‌తో కూడిన బ్యాగ్‌ను రూపొందించారు. వీటిని త్వరలోనే మార్కెట్లోకి తీసుకొచ్చే ఆలోచన ఉందని పరిశోధకులు చెప్పారు.

## ట్రూడో తప్పుకోవాలి..

## భారత సంతతి ఎంపీ లేఖ



టొరంటో, డిసెంబర్ 22: కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోకు వరుసగా కష్టాలు చుట్టుముడుతున్నాయి. సొంత పార్టీ ఎంపీల నుంచే ఆయన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. ప్రధాని పదవి నుంచి తప్పుకోవాలని కోరుతూ తాజాగా భారత సంతతికి చెందిన కెనడా ఎంపీ చంద్ర ఆర్య ప్రధాని ట్రూడోకు లేఖ రాశారు. పదవి నుంచి తప్పుకోవలసిన సమయం ఆసన్నమైందని లేఖలో స్పష్టం చేశారు.ట్రూడో స్థానంలో బాధ్యతలు చేపట్టడానికి మాజీ ఆర్థిక మంత్రి క్రిస్టియా ఫ్రీల్యాండ్ సమర్థురాలని చంద్ర తన లేఖలో ప్రతిపాదించారు. జస్టిస్ ట్రూడో రాజీనామా కోరుతూ ప్రతిపక్ష పార్టీలు ఏకమైన నేపథ్యంలో ప్రధాని బాధ్యతల నుంచి తప్పుకోవాలంటూ ఆయనపై సొంత పార్టీ నుంచి ఒత్తిళ్లు తీవ్రమవుతున్నాయి.

# సిరియా: అసద్ ప్రభుత్వం తమను వ్యతిరేకించినవారిని బంధించిన భూగర్భ చీకటి గదులు ఎలా ఉన్నాయో చూశారా

సిరియన్లు భయపడినట్లే, ప్రభుత్వ వ్యతిరేకుల్ని బంధించి హింసించారు. బీబీసీ ప్రతినిధి ఫెరస్ కిలాని, గత ప్రభుత్వం అండర్‌గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన రహస్య ప్రాంతాల్ని పరిశీలించారు. కేవలం కొద్దిమందికి మాత్రమే అనుమతి ఉన్న ప్రపంచం ఇది.సిరియా రక్షణ ప్రధాన కేంద్రంలో దేశపు నిఘా విభాగం రహస్యంగా నిర్వహించిన నెట్‌వర్క్‌ను బీబీసీ గుర్తించింది. ఒళ్లు జలదరించేలా ఉన్న ఈ నెట్‌వర్క్, దశాబ్దాల పాటు దేశాన్ని పాలించిన వారి అరాచకానికి సాక్ష్యంగా కనిపిస్తోంది.ఇందులో ఏర్పాటు చేసిన చిన్న చిన్న గదులకు బలమైన మందపాటి ఇనుప తలుపులు ఉన్నాయి. ఒకదాని తర్వాత మరొకటి వరుసగా ఉన్న గదుల్లో ఖైదీలను ఉంచేవారు.ఒక గది లోపలకు చూస్తే, అది కేవలం రెండు మీటర్ల పొడవు, ఒక మీటరు వెడల్పుతో మురికి గోడల మీద, ఎండిపోయిన మరకలు కనిపిస్తాయి.గది పైన ఏర్పాటు చేసిన చిన్న కిటికీల ద్వారా వచ్చే సూర్యరశ్మి వల్ల కొద్దిపాటి వెలుతురు వస్తుంది.బందీలను నెలల తరబడి ఈ గదుల్లోనే ఉంచి విచారణ పేరుతో హింసించేవారు.సిరియా రాజధాని డమాస్కస్‌లో రద్దీగా ఉండే కాఫర్ సౌసా డిస్ట్రిక్ట్‌లో ఇది వీధికి కొంత దిగువ భాగంలో ఉంది.ప్రతీరోజూ ఈ మార్గం గుండా వందల మంది సాధారణ సిరియన్ పౌరులు వెళుతూ వస్తూ ఉంటారు. తమ తోటి పౌరులను బంధించి, హింసించిన ప్రదేశానికి కొన్ని మీటర్ల దూరంలోనే వారు తమ రోజువారీ జీవితాన్ని గడుపుతున్నారు.నేల మాళిగలోని వరండాలో పదవి కోల్పోయిన బషర్ అల్ అసద్ చిరిగిపోయిన చిత్రాలు ఉన్నాయి. దేశంలోని గూఢచార సంస్థలు లక్షల మంది పౌరుల కార్యకలాపాలను పర్యవేక్షించడానికి ఉపయోగించే ఫైళ్లు కుప్పలు కుప్పలుగా ఉన్నాయి.ఖైదీలను ఇక్కడ కొంత కాలం ఉంచిన తర్వాత, వారిని డమాస్కస్ శివార్లలో ఉన్న భయంకరమైన సేడ్నేయా జైలులాంటి లాంగ్ టర్మ్ డిటెన్షన్ సెంటర్లకు తరలించేవారు.ఇది సిరియా గత ప్రభుత్వం నిర్వహించిన విస్తృతమైన నెట్‌వర్క్‌లో ఒక భాగం మాత్రమే.

సిరియా, డమాస్కస్, బషర్ అల్ అసద్, రెబల్స్, ఇంటెలిజెన్స్

ఫొటో క్యాప్షన్,సిరియాలో ఉన్నత వర్గాలకు చెందిన వ్యక్తుల చిరిగిన చిత్రాలు ఇప్పటికీ గోడలకు వేలాడుతున్నాయి.



2011లో అల్ అసద్‌కు వ్యతిరేకంగా పోరాటం మొదలైనప్పటి నుంచి 2024 జులై వరకు 15,102 మందిని ఈ జైళ్లలో చిత్రహింసలు పెట్టి చంపేసినట్లు స్వతంత్ర పర్యవేక్షణ గ్రూప్ సిరియన్ నెట్‌వర్క్ ఫర్ హ్యూమన్ రైట్స్ తెలిపింది.2024 ఆగస్టులోనే లక్ష 30వేల మందిని అరెస్ట్ చెయ్యడం లేదా బలవంతంగా అదుపులోకి తీసుకోవడంలాంటివి జరిగి ఉండొచ్చని ఆ సంస్థ అంచనా వేసింది.అసమ్మతిని అణచివేసేందుకు చిత్రహింసలు పెట్టడం లేదా కనిపించకుండా చెయ్యడాన్ని అల్ అసద్ ప్రభుత్వం దశాబ్దాలుగా ఒక పాలసీలాగా అమలు చేసిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ చెప్పింది.సిరియాలోని నిఘా వర్గాలు జవాబుదారీతనం లేకుండా వ్యవహరించాయని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ అభివర్ణించింది.బషర్ అల్ అసద్: కంటి డాక్టర్ 'కఠిన పాలకుడు' ఎలా కాగలిగారు.. చివరకు దేశం నుంచి ఎందుకు పారిపోయారుషర్ అల్ అసద్, రెబల్స్, ఇంటెలిజెన్స్

ఫొటో క్యాప్షన్,సర్వర్ రూమ్‌ను పరిశీలిస్తున్న బీబీసీ ప్రతినిధి ఫెరస్ కిలానిదేశ రక్షణ ప్రధాన స్థావరం నుంచి కొన్ని వందల మీటర్ల దూరంలో ఈ సంస్థ ప్రజల దైనందిన వ్యవహారాల్లో ప్రతీ చిన్న అంశం మీద కూడా నిఘా పెట్టేదని అసద్ ప్రభుత్వ వ్యతిరేకులు ఆరోపించేవారు.లోపల, మేమ ఒక కంప్యూటర్ సర్వర్ రూమ్‌ను గుర్తించాం. ఈ రూమ్‌లో నేల, గోడలు తెల్లగా ఉన్నాయి. ఇందులో ఒక దాని తర్వాత మరొకటి డేటాను నిల్వ చేసే యూనిట్లు ఉన్నాయి.డమాస్కస్‌లోని అనేక ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అయితే ఈ ప్రాంతం ముఖ్యమైనది కావడంతో దీనికి స్వీయ విద్యుత్ సరఫరా వ్యవస్థ ఉంది.డేటాను డిజిటల్‌గా స్టోర్ చేసే వ్యవస్థలు ఉన్నప్పటికీ, పేపర్ రికార్డులు కూడా భారీగా ఉన్నాయి. అవన్నీ చక్కగా అమర్చినట్లు కనిపించాయి.

గదిలో వరుసగా ఏర్పాటు చేసిన ఇనుప అరల్లో ఫైల్స్ నిండిపోయి ఉన్నాయి. మరి కొన్ని అరల్లో గది పైకప్పు వరకు నోట్‌బుక్స్ పెట్టారు.అల్ అసద్ ప్రభుత్వం కూలిపోయిన తర్వాత ఆయన పారిపోవడానికి ముందు ఇక్కడ పని చేసిన వారికి ఈ పత్రాలు, రికార్డులను ధ్వంసం చేయడానికి కూడా సమయం లేనట్లు అనిపించింది.కొన్నేళ్లుగా ఉన్న ఈ రికార్డుల్లో దేన్ని కూడా ధ్వంసం చెయ్యలేదు. అంతే కాకుండా ఇక్కడ ఉపయోగించిన బుల్లెట్ల కాట్రిడ్జ్‌లున్న పెట్టెలను మేం గుర్తించాం.డమాస్కస్‌ను స్వాధీనంలోకి తీసుకున్న ఇస్లామిక్ మిలిటెంట్ గ్రూప్ హెచ్‌టీఎస్ ఫైటర్లు మాకు తోడుగా వచ్చారు. ఆయుధాలు ఇక్కడ ఎందుకు ఉన్నాయని నేను వారిలో ఒకరిని అడిగాను.అసద్ పాలనాకాలంలో రష్యా సహకారంతో "ప్రభుత్వ వ్యవస్థలన్నీ సిరియన్ ప్రజలకు వ్యతిరేకంగా పోరాడటంలో ప్రధాన కేంద్రాలుగా మారాయి" అని అతను మాతో చెప్పారు.సిరియా ప్రజల్ని బంధించి, చిత్రహింసలు పెట్టిన వారిపై భవిష్యత్‌లో విచారణ జరిగితే జనరల్ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ కార్యాలయం గదుల్లో గుట్టలుగా పోగు పడిన పత్రాలు, కంప్యూటర్ రికార్డులు కీలకంగా మారతాయి.అల్ అసద్ ప్రభుత్వ పాలనా కాలంలో ప్రజల్ని హింసించడం, బందీలను చంపెయ్యడంలో భాగస్వాములైన వారిని వేటాడతామని, వారికి క్షమాభిక్ష ప్రసక్తే లేదని హెచ్‌టీఎస్ నాయకుడు ఒక ప్రకటనలో వెల్లడించినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది."సిరియాలో వాళ్లెక్కడ ఉన్నా పట్టుకుంటాం. విదేశాలకు పారిపోయిన వారిని మాకు అప్పగించాలని అడుగుతాం. వాళ్లను అప్పగిస్తేనే బాధితులకు న్యాయం జరుగుతుంది" అని ఆయన టెలిగ్రామ్‌లో ఒక సందేశం పోస్ట్ చేశారు.అయితే సిరియన్ సెక్యూరిటీ నెట్‌వర్క్ విధ్వంసం దేశ సరిహద్దులను దాటి విస్తరించింది.

ఇరాక్, లెబనాన్, జోర్డాన్‌కు చెందిన అనేక ఫైళ్లను మేము అక్కడ గుర్తించాం.ఈ పత్రాలన్నీ బహిర్గతమైతే, అసద్ పాలనాకాలంలో ప్రముఖ వ్యక్తుల మధ్య సంబంధాలు, అసద్ సెక్యూరిటీ సర్వీసెస్ మధ్య సంబంధాలు కూడా బయటకు వస్తాయి. అవి ఈ ప్రాంతాన్ని కుదిపివెయ్యవచ్చు.

బషర్ అల్ అసద్ మాజీ భద్రత విభాగానికి సంబంధించి మరికొన్ని అంశాలు బహిర్గతమైతే పరిణామాలు తీవ్రంగా మారే అవకాశం ఉంది.

# సెడ్నేయా జైలు: 'ఎటుచూసినా ఉరితాళ్లు, రోజుకు 50 మందిని ఉరి తీశారు..

సిరియాలో బషర్ అల్ అసద్ పాలన అంతం కావడంతో ఇకనైనా తమ ఆత్మీయుల ఆచూకీ తెలుస్తుందేమోనన్న ఆశతో దేశంలోనే అత్యంత క్రూరమైన జైలుగా ముద్రపడిన సెడ్నేయాకు పెద్ద ఎత్తున జనం వస్తున్నారు.రాజధాని డమాస్కస్‌కు ఉత్తరాన 30 కిలోమీటర్ల దూరంలోని ఒక చిన్న పట్టణంలో 1980ల ప్రారంభంలో ఈ జైలు ఏర్పాటైంది. తమ పాలనను వ్యతిరేకించిన వారిని దశాబ్దాలుగా అసద్ కుటుంబం ఈ జైల్లో నిర్బంధించేది.ఈ జైలును హక్కుల సంస్థలు 'మానవ కబేళా'గా అభివర్ణించాయి. ఈ జైలులో 2011 సిరియా అంతర్యుద్ధం నాటి నుంచి వేలాది మంది నిర్బంధానికి, హింసకు గురయ్యారు.ఇక్కడ ఎంతో మందిని ఉరితీశారు.

సెడ్నేయా జైలును చాలా రహస్యంగా ఉంచారు, గతంలో ఎప్పుడూ ఈ జైలు లోపలి చిత్రాలు బయటికి రాలేదు.అక్కడ పనిచేసిన మాజీ గార్డులు, ఖైదీలు చెప్పిన వివరాల ఆధారంగా ఆ జైలు ఎలా ఉండేదో తెలిసేది.కానీ, హక్కుల సంఘాలు, అమెరికా విదేశీ వ్యవహారాల శాఖ సమాచారం ప్రకారం.. ఈ జైలు అసద్‌ల క్రూరమైన అణచివేతకు చిహ్నమని చెప్పొచ్చు.దశాబ్దాల పాటు సిరియన్ మిలటరీ పోలీస్, ఇంటెలిజెన్స్ నిర్వహణలో ఉంది ఈ జైలు. దీని నిర్మాణం 1980లలో ప్రారంభంలో మొదలైంది. సుమారు 1.4 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ జైలులో 1987 నుంచి ఖైదీలను నిర్బంధించడం ప్రారంభమైంది. బషర్ తండ్రి హాఫీజ్ అల్ అసద్ పాలనలో తొలిసారి ఖైదీలను ఈ జైలుకి తరలించారు.ఈ జైలులో ప్రధానంగా రెండు బ్లాకులు ఉండేవి. వాటిలో ఒకటి వైట్ బిల్డింగ్. హక్కుల సంఘాలు తెలిపిన వివరాల ప్రకారం.. తమ పాలనపై విధేయత ప్రకటించని సైనిక అధికారులు, బలగాలను ఇందులో నిర్బంధించేవారు. ఆగ్నేయ దిశలో ఎల్ ఆకారంలో ఈ బ్లాక్ ఉంటుంది.రెండోది రెడ్ బిల్డింగ్. దీన్ని ప్రధాన జైలుగా చెబుతారు. తమ రాజకీయ ప్రత్యర్థుల (తొలినాళ్లలో ఇస్లామిస్ట్ గ్రూపుల సభ్యులు)ను నిర్బంధించేవారు. వై ఆకారంలో ఉండే ఈ భవన సముదాయం.. మధ్యలో కేంద్రంలా ఉండి, మూడు భాగాలు ఫ్యాన్ రెక్కల్లా విస్తరించినట్లు కనిపిస్తుంది. ఈ రెండు భవన సముదాయాల మధ్య కనీసం 10 వేల నుంచి 20 వేల మంది ఉండొచ్చని జైలు నుంచి విడుదలైన ఖైదీలు చెప్పినట్లు హక్కుల సంఘాలు తెలిపాయి.డజన్ల కొద్దీ జైలు గదులు, సీసీటీవీ స్క్రీన్‌లతో నిండిన ఒక పెద్ద నిఘా గది ఉన్నట్లు చూపుతున్న జైలు వీడియోలు ఆదివారం నుంచి ఆన్‌లైన్‌లో కనిపిస్తున్నాయి.2011 సిరియా అంతర్యుద్ధం ప్రారంభమైన తర్వాత బషర్ అల్ అసద్ పాలనకు వ్యతిరేకంగా నిరసనల్లో పాల్గొన్న వారిని నిర్బంధించడం కోసం వైట్ బిల్డింగ్ నుంచి ఖైదీలను ఖాళీ చేయించారని జైల్లో పనిచేసిన మాజీ గార్డులు చెప్పినట్లు 2017లో విడుదల చేసిన నివేదికలో ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ పేర్కొంది.'2011 తర్వాత సెడ్నేయా సిరియాలో ప్రధాన రాజకీయ జైలుగా మారింది" అని మాజీ అధికారి ఒకరు చెప్పారని ఆమ్నెస్టీ తెలిపింది.రెడ్ బిల్డింగ్‌లో బందీలుగా ఉన్నవారిని తరచూ హింసించేవారని, తీవ్రంగా కొట్టడంతో పాటు రేప్ చేయడం, ఆహారం, వైద్యసాయం అందకుండా చేయడం వంటివి చేసేవారని మాజీ ఖైదీలు సాక్ష్యం చెప్పినట్లు ఆమ్నెస్టీ తన నివేదికలో పేర్కొంది.రెడ్ బిల్డింగ్‌లో ఉన్న ఖైదీలను ఉరి తీసేందుకు వైట్ బిల్డింగ్ కిందనున్న గదికి తీసుకెళ్లేవారని, దానిని వారు "ఎగ్జిక్యూషన్ రూమ్(ఉరితీసే గది)"గా చెప్పారని ఆమ్నెస్టీ తెలిపింది."మధ్యాహ్నం భోజనం సమయానికి ఉరి తీయాల్సిన వారి జాబితా వచ్చేది. ఉరి తీయాల్సిన వారిని బలగాలు బేస్‌మెంట్‌లోని ఒక సెల్‌కు తీసుకెళ్తాయి, కొన్నిసార్లు 100 మంది వరకు ఉండేవారు, అక్కడ వారిని కొట్టేవారు" అని అక్కడి మాజీ గార్డు చెప్పారు.రెడ్ బిల్డింగ్‌లోని బందీలను అర్ధరాత్రి నుంచి తెల్లవారుజామున 3 గంటల మధ్యలో అక్కడికి తీసుకెళ్లేవారని ఖైదీలు ఆమ్నెస్టీకి చెప్పారు.ఖైదీల కళ్లకు గంతలు కట్టి, మెట్లు దించుతూ వైట్ బిల్డింగ్‌లో ఆగ్నేయం వైపునున్న "ఉరితీసే గది"కి తీసుకెళ్లి, అక్కడ పది తాళ్లు బిగించి వున్న ఒక మీటర్ ఎత్తైన ప్లాట్‌ఫాంపైకి తీసుకెళ్లి ఉరితీసేవారని చెప్పారు.2012లో ఆ గదిని మరింత విస్తరించినట్లు, మరో 20 ఉరితాళ్లతో రెండో ప్లాట్‌ఫాం నిర్మించినట్లు ఆమ్నెస్టీ పేర్కొంది.అసద్ పాలన అంతమైన తర్వాత రెబల్స్ అనుబంధ మీడియా విడుదల చేసిన ఫుటేజీలో అక్కడి గదుల్లోని డజన్ల కొద్దీ ఉరితాళ్లు కనిపించాయి.2011 నుంచి 2018 మధ్యకాలంలో దాదాపు 30 వేల మందికి పైగా ఖైదీలు ఉరి, చిత్రహింసలు, వైద్యసాయం అందకపోవడం, ఆకలితో అలమటించడం వంటి కారణాలతో చనిపోయి ఉంటారని మానవ హక్కుల సంఘాలు అంచనా వేశాయి.2018 నుంచి 2021 మధ్య కనీసం 500 మందిని ఉరితీసి ఉంటారని ఇటీవల జైలు నుంచి విడుదలైన వారు చెప్పిన దానిని బట్టి అర్థమవుతోందని ది అసోసియేషన్ అండ్ డీటెయినీస్ ఇన్ సిరియా ప్రిజన్ (ఏఎండీఎస్‌పీ) 2022లో తెలిపింది.మృతదేహాల దహనానికి 2017లో అక్కడ ఒక స్మశానవాటికను కూడా నిర్మించినట్లు అమెరికా విదేశీ వ్యవహారాల శాఖ చెబుతోంది.వైట్ బిల్డింగ్‌కు ఆనుకుని ఉన్న ఒక చిన్న రెక్కలాంటి నిర్మాణాన్ని పైచిత్రంలో చూడొచ్చు.సెడ్నేయా జైల్లో జరుగుతున్న సామూహిక హత్యలను కప్పిపుచ్చే ప్రయత్నాల్లో భాగంగా దీనిని నిర్మించినట్లు విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు.అమెరికన్ నిఘా వర్గాలు విడుదల చేసిన శాటిలైట్ చిత్రాలు ఒక నిర్మాణాన్ని చూపుతున్నాయి. అందులో కనిపిస్తున్న చిన్న భవనాన్నే స్మశానవాటికగా మార్చినట్లు వారు చెబుతున్నారు.భవనంపై మంచు కరిగిపోయిన ఆనవాళ్లు కూడా తమ వాదనలకు బలం చేకూరుస్తున్నాయని అమెరికా అధికారులు తెలిపారు. అప్పట్లో, ఆ జైలులో రోజుకు కనీసం 50 మందిని ఉరితీసి ఉంటారని అంటున్నారు.ఏఎండీఎస్‌పీ 2022లో విడుదల చేసిన నివేదిక ప్రకారం.. జైలు లోపల అంతర్గత భద్రతను మిలటరీ పోలీసు విభాగం పర్యవేక్షిస్తుండగా, జైలు వెలుపల 200 మంది మిలటరీ సిబ్బందితో పాటు 250 మంది మిలటరీ ఇంటెలిజెన్స్ బలగాలు పెట్రోలింగ్ విధుల్లో ఉండేవి.పాలకులకు అత్యంత విధేయులైన ఆర్మీ మూడో డివిజన్‌లోని 21వ బ్రిగేడ్ బలగాలను జైలు రక్షణ కోసం ఎంపిక చేశారు. అధ్యక్షుడు బషర్ అల్ అసద్ వర్గమైన అలవైట్ మైనారిటీ వర్గానికి చెందిన వారు ఆ సైనికులకు కమాండింగ్ అధికారులుగా ఉండేవారు.అసద్ పాలన ముగిసిన తర్వాత జైలు సరిహద్దుల దగ్గరికి వెళ్లవద్దని ప్రజలకు హెచ్చరికలు వచ్చాయి. జైలు బయట భారీగా తవ్వకాలు జరుగుతున్నాయని మానవ హక్కుల సంఘాలు చెబుతున్నాయి. జైలు చుట్టూ యాంటీ ట్యాంక్ మైన్స్, లోపల యాంటీ పర్సనల్ మైన్స్ ఉన్నాయి.జైలు చుట్టూ ముళ్ల తీగలతో ఎత్తైన గోడలు ఉన్నాయని సిరియన్ సివిల్ డిఫెన్స్ గ్రూప్ వైట్ హెల్మెట్స్ షేర్ చేసిన చిత్రాలు చూపిస్తున్నాయి. చుట్టూ గార్డు టవర్లు కూడా ఉన్నాయి. అంతర్జాతీయ గ్రూపుల నుంచి వచ్చిన ఆరోపణలను అసద్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ఖండిస్తూ ఉండేది. అవన్నీ అవాస్తవమని, రుజువులు లేకుండా చేస్తున్న ఆరోపణలని పేర్కొనేది.తమ కుటుంబీకులను సెడ్నేయాలో ఉంచారని చాలామంది నమ్ముతున్నారు. అసద్ పాలన అంతం కావడంతో ఇకనైనా తమ ఆత్మీయుల ఆచూకీ తెలుస్తుందేమోనన్న ఆశతో బంధువులు ఎదురుచూస్తున్నారు.



## ప్రపంచంలోని చివరి రహదారి.. ఒంటరిగా ప్రయనించడంపై నిషేధం.. కారణం తెలిస్తే షాక్



ఐరోపా: ఓ దేశంలోని రోడ్డుపై ఒంటరిగా ప్రయాణించడం నిషేధం. ప్రమాదకరమైన వాతావరణం, భౌగోళిక స్థానం కారణంగా ఒంటరిగా ఆ రోడ్డుమీద ప్రయాణించడాన్ని ప్రభుత్వం నిషేధించింది. 129 కి.మీ పొడవైన రహదారి నార్వే లో ఉంది. ఇది 69 హైవే .. దీనిని ప్రపంచం చివరి రహదారిగా పిలుస్తారు. దీనికి కారణం తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఉత్తర ధ్రువానికి దగ్గరగా ఉన్న ఈ రహదారి శీతాకాలంలో మంచుతో కప్పబడి ఉంటే వేసవిలో భారీ వర్షాలు కురుస్తుంది. భద్రతా కారణాల దృష్ట్యా ఈ రహదారిపై ప్రయాణించే విషయంలో నిషేధాజ్ఞలు ఉన్నాయి.%ఒంటరిగా ప్రయాణించాలంటే భయపడే రహదారి ఒకటి ఉందని మీకు తెలుసా.. ఈ రహదారిపై ఎవరూ ఒంటరిగా వెళ్లడానికి అనుమతించరు. ఇలాంటి రోడ్డు ప్రపంచంలో ఒకటే ఉంది. అది నార్వేలోని %జు%-69 రహదారి. ఇది ప్రపంచంలోని చివరి రహదారిగా పరిగణించబడుతుంది. ఈ రహదారి పశ్చిమ ఐరోపాకు ఉత్తరాన ఉంది. దీని పొడవు 129 కిలోమీటర్లు. ఈ రహదారి ఐరోపాలోని చివరి బిందువు అయిన నార్త్ కేప్‌కు దారి తీస్తుంది. ఇక్కడ వాతావరణం చాలా అనూహ్యంగా మారుతుంది. అత్యంత ప్రమాదకరమైనదిగా పరిగణించబడుతుంది. కనుక ఈ రహదారిపై ఒంటరిగా ప్రయాణించడం నిషేధించబడింది. ఈ రోడ్డు ప్రత్యేకత ఏంటంటే..ఈ రహదారి ఉత్తర ధ్రువానికి చాలా దగ్గరగా ఉంటుంది. శీతాకాలంలో ఇది పూర్తిగా మంచుతో కప్పబడి ఉంటుంది. కనుక ప్రయాణం కొంచెం కష్టంగా ఉంటుంది.ఈ దారిలో నడుస్తుంటే చుట్టూ మంచుతో పాటు సముద్రం ఆకాశాన్ని తాకుతున్నట్లు ఉండే దృశ్యాన్ని చూడవచ్చు. వేసవిలో భారీ వర్షాలు కురుస్తాయి. శీతాకాలంలో మంచు కురుస్తుంది. ఈ రహదారిని 1999 జూన్‌లో నిర్మించారు. ఇక్కడికి చేరుకోవాలంటే ముందుగా పడవ సాయం తీసుకోవాలి. నార్వేలో 6 నెలలు సూర్యుడు ఉదయించడు. కనుక 6 నెలలు చీకటిగా ఉంటుంది. మిగిలిన 6 నెలలు సూర్యుడు కనిపిస్తాడు.ఇది చాలా ప్రమాదకరమైన ప్రదేశం కావడంతో పాటు వాతావరణంలో వేగంగా వచ్చే మార్పుల కారణంగా ఈ రోడ్డులో ఒంటరిగా వెళ్లడం నిషేధమని.. ఈ రోడ్డులో ప్రయాణించాలనుకుంటే ముగ్గురు లేదా నలుగురు ఇలా కొంత మంది కలిసి బృందంగా వెళ్ళాలని అధికారులు సూచిస్తారు.

## యునెస్కో సాంస్కృతిక వారసత్వ హెూదాను సొంతం చేసుకున్న వెయ్యి ఏళ్ల నాటి డ్రింక్.. ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా..



జపనీస్ సుషీ గురించి ప్రతి ఒక్కరికీ తెలుసు. అయితే యునెస్కో కల్చరల్ హెరిటేజ్ హెూదా పొందిన జపాన్‌కు చెందిన ప్రసిద్ధ పానీయం గురించి మీకు తెలుసా..! వెయ్యి ఏళ్ల క్రితం నాటి ఈ ఆల్కహాల్ బేస్డ్ డ్రింక్ తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి.%ప్రపంచంలోని వివిధ దేశాలకు సొంత సంప్రదాయాలు, విభిన్న వంటకాలు ఉన్నాయి. అటువంటి దేశాలకు చెందిన కొన్ని వంటకాలను ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల వారు ఇష్టపడతారు. చైనా స్ప్రింగ్ రోల్స్, ఇటలీ పిజ్జా, జపాన్ సుషీ వంటివి. అయితే జపాన్‌లో సుషీ మాత్రమే కాదు.. చాలా ఇష్టపడే పానీయం కూడా ఉంది. ఈ పానీయానికి యునెస్కో బుధవారం సాంస్కృతిక వారసత్వ హెూదాను ఇచ్చింది. దీన్ని బట్టి జపాన్ పానీయం ఎంత ప్రసిద్ధి చెందిందో.. ఎంత మంది ఎంతగా ఇష్టపడుతున్నారో ఊహించవచ్చు.

అవును జపాన్ లోని ఈ ప్రసిద్ధ పానీయం పేరు 'సాకే'. ఈ పానీయం యునెస్కో నుంచి సాంస్కృతిక వారసత్వ హెూదా జాబితాలో చోటు సంపాదించుకుంది. ఈ జపాన్ కు చెందిన సాక్ డ్రింక్ ని చాలా ఇష్టపడతారు. అక్కడ జరిగే చాలా ఈవెంట్‌లలో ఈ డ్రింక్ తప్పనిసరి. దీనిని సాంప్రదాయ పద్ధతిలో తయారు చేస్తారు. దీనిని తాగడానికి ఓచోకో (చిన్న గాజు)ని ఉపయోగిస్తారు. ఒక్క సిప్‌లో సాకే ను తాగేస్తారు.సాకే డ్రింక్ అనేది ఒక రకమైన మద్యం. దీని తయారీకి జపాన్‌కు చెందిన బ్రౌన్ రైస్‌ని ఉపయోగిస్తారు. దీనిని తయారుచేయడానికి.. బియ్యం పై పొర తొలగిస్తారు. దీని తరువాత బియ్యాన్ని కడుగుతారు. బియ్యాన్ని కడిగిన తర్వాత ఆ బియ్యాన్ని పులియబెడతారు. ఈ మొత్తం ప్రక్రియ తర్వాత ఆల్కహాల్ పులిసిన బియ్యానికి జోడిస్తారు.జపనీస్ సాకే డ్రింక్.. ఒక రకమైన మద్యం. అయితే ఈ మద్యాన్ని తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ సాకే డ్రింక్ లో అధిక మొత్తంలో అడెనోసిన్ ఉంటుంది, ఇది రక్త నాళాల సంకోచాన్ని తగ్గిస్తుంది. అంతేకాదు ఇందులో గ్లుటామైడ్ ఆమ్లం, అర్జినిన్ ఉన్నాయి. ఇది రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. దీనిలో లభించే పెప్టైడ్స్ రక్తపోటు, మధుమేహాన్ని సమతుల్యంగా ఉంచడంలో కూడా సహాయపడతాయి. దీనితో పాటు ఈ డ్రింక్ ను తాగడం వల్ల చర్మానికి గ్లో వస్తుంది. చర్మం రంగు మారకుండా చేస్తుంది. జపాన్‌లో ఇది చాలా ఇష్టపడటానికి.. ఎక్కువగా ఈ డ్రింక్ ప్రజాదరణ పొందటానికి ఇదే కొన్ని కారణాలు అని చెప్పవచ్చు.

## 2025లో పెను యుద్ధాలు.. భయపెడుతున్న బాబా వంగా జోస్యాలు ఇవే!

'బాబా వంగా'గా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన వాంజెలియా పాండేవా గుష్టెరోవా అనే బల్గేరియా అంధ ఆధ్యాత్మికవేత్త గురించి అందరికీ తెలిసిందే. ఆమె చెప్పే జోస్యాలు నిజమవుతాయనే భావన ఇందుకు కారణంగా ఉంది. కాగా, మరికొన్ని రోజుల్లోనే ఆరంభమవనున్న నూతన సంవత్సరం 2025కి సంబంధించి బాబా వంగా చెప్పిన జోస్యాలు చర్చనీయాంశంగా మారాయి. అంతర్జాతీయంగా అశాంతిని రాజేసేవి, విధ్వంసాలకు మూలమయ్యే అంచనాలు ఉండడం ఆందోళన కలిగిస్తోంది.

పశ్చిమ దేశాల్లో యుద్ధం పుడుతుందని, పెను విధ్వంసం జరుగుతుందని బాబా వంగా అంచనా వేశారు. "సిరియా పతనం ముగిసిన వెంటనే పశ్చిమ, తూర్పు దేశాల మధ్య భారీ యుద్ధం ఉండొచ్చు. వసంతకాలంలో యుద్ధం ఆరంభమవుతుంది. మూడవ ప్రపంచ యుద్ధం ఉంటుంది. తూర్పులో మొదలయ్యే యుద్ధం పశ్చిమాన్ని నాశనం చేస్తుంది" అని బాబా వంగా జోస్యం చెప్పినట్టు 'డైలీ స్టార్' కథనం పేర్కొంది. సిరియా విజేత కాళ్ల మీద పడుతుందని, అయితే ఒక్కరు కాదని పేర్కొంది.

2025లో గ్రహాంతర వాసులతో మానవులకు కాంటాక్ట్ ఏర్పడవచ్చని బాగా వంగా అంచనా వేశారు. ఈ పరిణామం బహుశా ప్రపంచ సంక్షోభానికి లేదా అంతానికి దారి తీయవచ్చని హెచ్చరించారు. కాగా, గ్రహాంతర వాసులకు సంబంధించిన అన్ని ఫైల్స్‌ను విడుదల చేస్తానంటూ డొనాల్డ్ ట్రంప్ వాగ్దానం చేసిన నేపథ్యంలో ఈ జోస్యానికి ప్రాధాన్యత ఏర్పడింది.ఇక 2025 చివరి నాటికి టెలిపతి అందుబాటులో వస్తుందని, మనుషులు నేరుగా మెదడు నుంచి మెదడు మధ్య సంభాషణ జరుపుకుంటారని పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ విప్లవాత్మక మార్పులు తీసుకొస్తుందని బాగా వంగా పేర్కొన్నారు. అంతేకాదు 2025లో ముఖ్యమైన శాస్త్రీయ ఆవిష్కరణలు ఉంటాయని పేర్కొన్నారు.

## ఎడిటోరియల్

# భూ పందేరం

అభివృద్ధి పేరుతో కార్పొరేట్లకు పెద్ద ఎత్తున భూ పందేరం చేయడానికి తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సిద్ధమౌతోంది. తాజాగా విడుదల చేసిన టూరిజం పాలసీ ఇందుకొక నిదర్శనం. పర్యాటక, ఆతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి రాష్ట్ర వ్యాప్తంగా భారీ రాయితీలతో పాటు, భూములు కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని విధాన పత్రం పేర్కొంది. అంతేకాదు, ఎటువంటి వివాదాలు లేని (ఎన్‌కంబరెన్స్ ఫ్రీ) భూ బ్యాంకులను టూరిస్టు ప్రాజెక్టుల కోసం గుర్తించి, ప్రత్యేక కేటాయింపులు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. 200 నుండి 500 కోట్ల రూపాయలు, అంతకుపైన పెట్టుబడులతో వచ్చే మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టులకు 'టైలర్ మేడ్'గా ఈ రాయితీలు అందించనుంది. ఇక్కడ ముఖ్యమైన విషయమేమిటంటే, వివిధ రకాల పారిశ్రామిక అవసరాల పేరిట ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఎకరాల భూమిని సేకరించి ఉన్నారు. సమైక్య రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఏర్పడిన రెండు ప్రభుత్వాల్లోనూ ఈ సేకరణ ప్రక్రియ సాగింది. నయానో, భయానో ప్రజల నుంచి భూములను లాగేసుకుని పరిశ్రమల పేరుతో అస్మదీయ సంస్థలకు పందేరం చేశారు. ఇప్పటికీ ఆ భూముల్లో ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు కాలేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలూ రాలేదు. ఆ భూముల్లో కొంత భాగం రియల్ ఎస్టేట్‌కు వాడుకున్నారు. ఇప్పుడు పర్యాటక రంగం కోసం కాబట్టి ఎంపిక చేసిన ప్రత్యేక ప్రదేశాల్లోనే భూ సేకరణ చేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించిన విధివిధానాలను నామమాత్రంగా కూడా ప్రకటించక పోవడం గమనార్హం.

విభజన తరువాత రాష్ట్రంలో మొట్టమొదట ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధి పేరుతో 2015 అక్టోబర్ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 7.82 లక్షల ఎకరాలను సేకరించింది. వీటిలో అప్పటికప్పుడు కేటాయించేందుకు వీలుగా 2.73 లక్షల ఎకరాలు ఉన్నాయని కూడా తెలిపింది. ఇలా తక్షణ కేటాయింపు కోసం కొన్ని చట్టాల్లో సవరణలు కూడా తీసుకొచ్చింది. ఇవిగాక, మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ (ఎంఎస్ఎంఇ) పార్కుల పేరిట ప్రతి నియోజకవర్గానికి కనీసం 7,500 ఎకరాలు సేకరించడాన్ని అప్పట్లో లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనిని చాలా వరకు పూర్తి చేశారు కూడా! రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున సాగిన ఈ భూ లావాదేవీలు, కేటాయింపుల వ్యవహారంలో భారీ కుంభకోణం చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. 2019 ఎన్నికల్లో గెలిచిన తరువాత ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం కూడా చేయకముందే ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి వివరాలను ఇవ్వాలని ఆదేశించిన జగన్మోహన్‌రెడ్డి ఆ తరువాత ఆ విషయాన్ని పట్టించుకోలేదు. మరోవైపు వైసిపి ప్రభుత్వ హయాంలోనూ భూ దందా యథేచ్ఛగా కొనసాగింది. తాజా ఎన్నికల్లో గెలుపొందిన తరువాత ముఖ్యమంత్రి హెూదాలో చంద్రబాబు నాయుడు గనులు, అటవీశాఖపై విడుదల చేసిన శ్వేతపత్రంలో వైసిపి ప్రభుత్వంలో లక్షల ఎకరాల్లో భూ అక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. ఆ భూములను వెనక్కి తీసుకుని పేదలకు పంచాలని, మొత్తం వ్యవహారంపై న్యాయ విచారణ జరిపించాలన్న డిమాండ్‌ను మాత్రం ఆయన ఇప్పటివరకు పట్టించుకోలేదు.రెండు ప్రభుత్వాలు రకరకాల పేర్లతో లక్షల ఎకరాల భూములను రైతుల నుండి లాక్కొని కార్పొరేట్లకు, ఆశ్రిత పెట్టుబడిదారులకు పందేరం చేస్తున్నాయి. అయితే ఎక్కడా 2013 భూసేకరణ చట్టం ప్రకారం గ్రామ సభలు నిర్వహించడం, రైతుల ఆమోదం తీసుకోవడం, న్యాయమైన పరిహారం ఇవ్వడం వంటివి జరిగిన దాఖలాలు లేవు. తాతలు, తండ్రుల కాలం నుండి సాగు చేస్తున్న ప్రభుత్వ, ఫారెస్టు, బంజరు భూములకు హక్కు పత్రాలు లేవనే సాకుతో పరిహారం నిరాకరిస్తున్నారు. పట్టా భూములకు నామమాత్రపు పరిహారం చెల్లించి చేతులు దులిపేసుకుంటున్నారు. గిరిజనుల భూములు సేకరిస్తే భూమికి భూమి ఇవ్వాలని, పునరావాసం కల్పించాలని చట్టం ఉన్నా దానిని బేఖాతరు చేస్తున్నారు. అదే సమయంలో నివాస స్థలాల కోసం నిరుపేదలు ఏళ్ల తరబడి అధికారుల చుట్టూ తిరుగుతున్నా జానెడు స్థలం కూడా ఇవ్వడం లేదు. సామాన్యులను విస్మరించి, కార్పొరేట్ ప్రయోజనాలకే పట్టం కట్టే ఈ తరహా విధానాలను ప్రభుత్వం ఇప్పటికైనా విడనాడాలి. లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.

# సహకార రంగంలో పాడి పరిశ్రమను కాపాడుకుందాం



విశాఖ డెయిరీ (శ్రీ విజయ విశాఖ మిల్క్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్) పరిధిలో రైతుల నుంచి పాల సేకరణ ధర లీటరుకు రూ.3 తగ్గించారు. నవంబరు నెల మొదటి పేమెంటు నుండి ధర తగ్గింపు అమల్లోకి వచ్చింది. తగ్గిన ధరలతో వచ్చిన బిల్లు చూసి రైతులు ఆందోళన చెందారు. ఇప్పటికే పాల ధర గిట్టుబాటు కావడం లేదు. గ్రామాల్లో గతంలో మాదిరిగా పచ్చిక బయళ్లు లేవు. గడ్డి, దాణా, పశువైద్యం, కృత్రిమ గర్భధారణ%ొ%అన్నింటికీ ధరలు పెరిగాయి. ఖర్చుల పెరుగుదల నిష్పత్తిలో పాల సేకరణ ధర పెంచాలని పాల రైతులు అడుగుతున్నా విశాఖ డెయిరీ యాజమాన్యం పట్టించుకోవడం లేదు. ఇప్పటివరకూ ఇస్తున్న ధరనూ తగ్గించడంతో పాల రైతాంగం భగ్గుమన్నది. నిరసనలతో వివిధ ప్రాంతాల్లో తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నది.విశాఖ డెయిరీకి ఏడు జిల్లాల నుంచి సుమారు 3.85 లక్షల మంది రైతులు రోజూ 9 లక్షల లీటర్ల పాలు పోస్తున్నారు.

తగ్గించిన ధర వల్ల రైతులు రోజుకు సుమారు రూ.20 లక్షలు నష్టపోతున్నారు. ఇంతగా ధర కోసిన సందర్భం ఇంతకు ముందు ఎప్పుడూ లేదు. 1973లో కార్పొరేషన్‌గా ఏర్పడి, 1981లో మూడంచెల సహకార వ్యవస్థలోకి వచ్చింది. 1983లో జిల్లా సహకార సంఘంగా ఏర్పడి అంచెలంచెలుగా అభివృద్ధి చెందింది. ఏడు జిల్లాలకు విస్తరించింది. పాల రైతుల స్వేదం, కష్టంతో అభివృద్ధి చెందిన విశాఖ డెయిరీకి వేల కోట్ల ఆస్తులు సమకూరాయి. మార్కెట్లో మంచి బ్రాండ్ ఇమేజ్ వచ్చింది. అయినప్పటికీ ఈ అభివృద్ధిలో వచ్చిన ఫలాలేవీ రైతుకు దక్కకుండా దారి మళ్లుతుండటం పెద్ద విషాదం. 3.5 వెన్న శాతం ఉన్న లీటరు ఆవు పాలకు రైతుకు రూ.34 చెల్లిస్తున్నారు. అవే పాలు మార్కెట్‌లో వినియోగదారులకు వెన్న శాతం తగ్గించి రూ.54కు అమ్ముతున్నారు. 5.5 వెన్న శాతం ఉన్న లీటరు గేదె పాలకు రూ.38 చెల్లిస్తూ అవే పాలను మార్కెట్లో రూ.64కి విక్రయిస్తున్నారు. అంటే రైతుకు చెల్లిస్తున్న సేకరణ ధరకూ వినియోగదారుడికి అమ్ముతున్న ధరకూ వ్యత్యాసం లీటరుకు రూ.20 నుంచి రూ.24 వరకూ ఉంది. నిర్వహణ ఖర్చులు లీటరుకు రూ.8 నుంచి రూ.10 తీసివేసినా ఇంకా లీటరుకు రూ.12 నుంచి రూ.14 మిగులు ఉంటుంది. మిగులు ఉన్న దానిలో రూ.10 రైతుకు ఇవ్వాలని పాల రైతులు, రైతు సంఘాలు చేస్తున్న డిమాండ్‌లో న్యాయం ఉంది. పైగా డెయిరీకి ఉప ఉత్పత్తుల అమ్మకాల వల్ల అదనపు ఆదాయం లభిస్తున్నది. అయినప్పటికీ రైతులకిస్తున్న పాల సేకరణ ధరలు తగ్గించడంలో ఏమాత్రం ఔచిత్యం లేదు. కో ఆపరేటివ్ చట్టం 1964 ద్వారా విశాఖ డెయిరీ ఏర్పడి క్రమంగా అభివృద్ధి చెందింది. గ్రామ గ్రామాన స్థానిక సంఘాలు ఏర్పడి, సహకార స్ఫూర్తితో రైతుల సమిష్టి భాగస్వామ్యంతో 6,720 గ్రామాలకు విస్తరించింది. లాభాలతో నడుస్తున్న ఈ డెయిరీపై 1990 తరువాత దేశంలో అమల్లోకి వచ్చిన నూతన ఆర్థిక విధానాల ప్రభావం పడింది. నూతన ఆర్థిక విధానాలను బలపరిచే లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ వంటి కార్పొరేట్ అనుకూల మేధావుల వాదనలు తోడైనాయి. 1964 కో ఆపరేటివ్ యాక్టు ప్రకారం డెయిరీల స్వేచ్ఛా వ్యాపారం ముందుకు సాగలేదనే వాదనలు అంది పుచ్చుకొని, నాటి ప్రభుత్వం కల్పించిన అవకాశాలతో 1995 మాక్స్ చట్టంలోకి మారిపోయారు. ప్రభుత్వ పర్యవేక్షణ నుంచి లభించిన స్వేచ్ఛను ఉపయోగించుకున్న డెయిరీ పాలకవర్గం వ్యాపారంతో లాభాలు పెంచడం, రైతులకు అదనపు ప్రయోజనాలు సమకూర్చడం వంటి పనులు ముందు చెప్పినట్లుగా చేయలేదు. మ్యాక్స్ చట్టంలోకి మారడం రైతుల ప్రయోజనాల కోసమే అన్నది నిజం కాదని తేలింది. చట్టం ద్వారా లభించిన స్వేచ్ఛను ఉపయోగించుకొని డెయిరీపై చైర్మన్ కుటుంబ పెత్తనం, అజమాయిషీ పెరిగింది. అక్కడితో ఆగకుండా డెయిరీ ఆస్తులు, వనరులపై పట్టు సాధించడం కోసం మ్యాక్స్ చట్టం నుండి కంపెనీ చట్టం 1956 లోకి విశాఖ డెయిరీని మార్పు చేశారు. దీనివల్ల డెయిరీలో సహకార స్ఫూర్తి లేకుండా పోయింది. సొసైటీలకు ఎన్నికలు ఉండవు. కంపెనీ యాక్టు ప్రకారం రొటేషన్ పద్ధతిలో ఎన్నికలు ఉంటాయి. మూడో వంతు సభ్యులకు వంతుల వారీగా జరిగే ఎన్నికల్లో చైర్మన్ హవా కొనసాగుతుంది.

సాధారణ రైతులు ఎన్నికలను ప్రభావితం చేయలేని పరిస్థితి ఉంటుంది. విశాఖ డెయిరీ కంపెనీ చట్టంలోకి మారినప్పటి నుండి చైర్మన్ కుటుంబం పెత్తనం పెరిగింది. డెయిరీ ఆస్తులను, వనరులను పక్కదారి పట్టించడంతో వచ్చిన నష్టాలు రైతులు, కార్మికులపైకి నెడుతున్నారు. ఈ కాలంలో జరిగిన పరిణామాలను గమనిస్తే రైతాంగానికి వచ్చిన ప్రయోజనాలు శూన్యం. అంతవరకూ పొందిన కొన్ని రాయితీలు, సౌకర్యాలు తగ్గిపోయాయి. ఎప్పుడూ లేని విధంగా పాల సేకరణ ధరలూ తగ్గించారు. అలా అని వినియోగదారులకు ధరలు తగ్గించారా అంటే అదీ లేదు. ఏటా పాలు, నెయ్యి, ఉప ఉత్పత్తుల ధరలు పెంచుతున్నారు. పాలకవర్గం, వారి అనుయాయులు చెప్పిన కో ఆపరేటివ్ చట్టం నుంచి కంపెనీ చట్టంలోకి మార్చడం రైతుల, వినియోగదారుల ప్రయోజనం కోసం కాదని తేలిపోయింది. ఈ మార్పు వల్ల చైర్మన్, తన కుటుంబం, వారి అనుయాయులకు డెయిరీ ఆస్తులు, వనరులు కబ్జా చేయడానికి వెసులుబాటు వచ్చింది. ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడం వల్ల వచ్చిన స్వేచ్ఛతో అవినీతి, అక్రమాలను విచ్చలవిడిగా చేశారు. సంవత్సరాల తరబడి ఆడిట్ లేకుండా, రైతులకు, ప్రభుత్వానికి జవాబుదారీ లేకుండా డెయిరీని సొంత కుటుంబ ఆస్తిలా నడుపుతున్నారు. ఈ పరిణామాలు రైతుల్లో ఆగ్రహావేశాలు కల్పించాయి. అక్టోబరు 29న వందలాది మంది రైతులు ఐదు జిల్లాల నుంచి విశాఖ డెయిరీ కేంద్ర కార్యాలయానికి వచ్చి యాజమాన్యాన్ని నిలదీశారు. తగ్గించిన పాల ధర పునరుద్ధరించాలని, సేకరణ ధరకు, అమ్మకం ధరకు ఉన్న వ్యత్యాసంలో రూ.10 రైతుకు కలపాలని, ప్రతి నాలుగు నెలలకు ఒకసారి బోనస్ ఇవ్వాలని, డెయిరీలో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపి, దోషులను శిక్షించాలని, డెయిరీ ఆస్తులను కాపాడాలని, విశాఖ డెయిరీని తిరిగి 1964 సహకార చట్టం పరిధిలోకి తేవాలని, పాల రైతులకు పక్క రాష్ట్రాలు ఇస్తున్నట్లుగా లీటరు పాలకు రూ.5 ప్రోత్సాహాన్ని ప్రభుత్వం ఇవ్వాలని ఆందోళన చేశారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని రైతాంగం కోరుకుంటోంది. చిన్న, పేద రైతుల ఆదాయానికి ప్రధాన వనరుగా ఉన్న పాడి పరిశ్రమను కో ఆపరేటివ్ రంగంలో అభివృద్ధి పరచడంలో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం చూపిస్తోంది. రాష్ట్రంలో పలు కో ఆపరేటివ్ డెయిరీలు మాక్స్, కంపెనీ చట్టాలకు మారిపోయినా రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదు.

చివరికి కేంద్ర ప్రభుత్వం ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా సహకార సంఘాలను తన ఆధిపత్యంలోకి తెచ్చుకునేందుకు బహుళ రాష్ట్ర సహకార సంఘం చట్టం చేసి ప్రత్యేక సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసినా స్పందించలేదు. గత బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం విదేశీ పాల ఉత్పత్తులకు అనుమతి ఇచ్చి, దేశీయ పాల పరిశ్రమకు నష్టం చేకూర్చింది. దేశీయ పాల ఉత్పత్తులపైన 5 శాతం, పాల సేకరణ, శీతలీకరణ, పాల ఉత్పత్తులను తయారు చేసే పరికరాలపైన 18 శాతం జిఎస్‌టి పెంచి, దేశీయ పాల పరిశ్రమపై మోడీ ప్రభుత్వం భారాలు మోపినా రాష్ట్ర ప్రభుత్వాలు కిమ్మనలేదు. కనుక రైతాంగం సహకార రంగంలో పాడి పరిశ్రమను కాపాడుకోవాలి. కార్పొరేట్, కమ్యూనల్ విధానాలను ప్రతిఘటించే పోరాటాలను బలపరుచుకోవాలి.

# ఎందరు పిల్లలను కనాలో కూడా వారే నిర్ణయిస్తారా!

జనాభా తగ్గకుండా ఉండాలంటే ప్రతి మహిళ కనీసం ముగ్గురు పిల్లలను కనాలని ఆర్‌ఎస్‌ఎస్ అధిపతి మోహన్ భగవత్ నాగపూర్‌లో జరిగిన ఒక సభలో చేసిన వ్యాఖ్య పెద్ద దుమారమే రేపింది. అదానీ లంచాలపై మోడీ నోరు విప్పాలంటూ పార్లమెంటును స్థంభింప చేయటం, ధరల పెరుగుదల, రూపాయి విలువ పతనం, దిగజారిన జిడిపి వంటి అనేక సమస్యలు చుట్టుముడుతుండగా వాటి మీద నోరెత్తకుండా ఒక సమావేశంలో ఎక్కువ మంది పిల్లల్ని కనాలన్న పిలుపు ఇవ్వటం ఏమిటన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది. కాళిదాసు కవిత్వానికి తమ పైత్యం జోడించినట్లు జనాభా తగ్గుదల, వృద్ధుల పెరుగుదల గురించి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ముఖ్యమంత్రులు చేసిన వ్యాఖ్యల పూర్వ రంగంలోనే ఇలా మాట్లాడినట్లు ఒక వర్గపు మీడియా భాష్యం చెప్పింది. అసలు విషయం ఏమంటే ఇద్దరు సిఎంలు చెప్పింది మొత్తంగా వృద్ధులు పెరుగుతున్నారని, దాన్ని అవకాశంగా తీసుకొని మోహన్ భగవత్ హిందువులు తగ్గిపోతున్నారని, పెంచాలనే నేపథ్యంలో మాట్లాడారు. జనాభా శాస్త్రం ప్రకారం సంతానోత్పత్తి రేటు 2.1 కంటే తగ్గితే ఎవరూ నాశనం చేయకుండానే సమాజం అంతరించి పోతుందని భగవత్ చెప్పారు.0.1 సంతానం ఉండదు గనుక ముగ్గురు ఉండాలన్నారు. సంతానోత్పత్తి రేటు అంటే ఒక మహిళ జీవిత కాలంలో ఎంత మంది పిల్లలకు జన్మనిచ్చిందో తెలిపే సగటు. ఇది దేశాలను బట్టి, దేశంలోనే ప్రాంతాలు, విశ్వాసాలు, ఇతర అనేక అంశాలను బట్టి మారుతూ ఉంటుంది. అన్నింటినీ కలిపితే ప్రపంచ సగటు వస్తుంది. జనాభా పెరుగుదల లేదా తగ్గుదల గురించి ఎవరైనా తమ వైఖరిని చెప్పవచ్చు. కానీ దానికి మతాన్ని ముడిపెట్టటమే అసలు సమస్య. ఆర్‌ఎస్‌ఎస్ అధిపతి 2022 అక్టోబరులో జనాభా అదుపునకు సమగ్ర విధానం ఉండాలని, మత ప్రాతిపదికన అసమతూకం పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

హిందూ మతం బతికి బట్టకట్టాలంటే హిందువులు పది మంది పిల్లలను కనాలని ఆర్‌ఎస్‌ఎస్ గుంపుకు చెందిన విశ్వహిందూ పరిషత్ నేతలు పిలుపు ఇచ్చారు (ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 2015 జనవరి 19 లక్నో). ఆ సంస్థ ఏర్పాటు చేసిన ఒక సభలో దాని అధ్యక్షుడు ప్రవీణ్ తొగాడియా మాట్లాడుతూ హిందూ మతం పెరగాలంటే ఎనిమిది నుంచి పది మంది పిల్లలను కనాలని చెప్పారు. బిజెపి ఎంపీ సాక్షి మహరాజ్ నలుగురిని కనాలన్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా 2006 ఏప్రిల్ 20వ తేదీన "కాషాయ జనాభా శాస్త్రం" పేరుతో ప్రచురించిన విశ్లేషణ వివరాల ప్రకారం అదే సంస్థ అధ్యక్షుడు అశోక్ సింఘాల్ 2004లో మాట్లాడుతూ హిందువులు ఎక్కువ మంది పిల్లల్ని కనకపోవటం ఆత్మహత్యా సదృశ్యమన్నారు. కుటుంబ నియంత్రణ పాటించ కూడదన్నారు. కుటుంబ నియంత్రణ అన్నది హిందువులకు ఇంకేమాత్రం వ్యక్తిగత సమస్య కాదని, ఒక బిడ్డ చాలని వారు అనుకుంటే ముస్లింలు దేశాన్ని స్వాధీనం చేసుకుంటారని విశ్వహిందూ పరిషత్ నేత చంపత్ రారు 2015లో ఒక పత్రికా గోష్టిలో చెప్పారు. చిత్రం ఏమిటంటే ఇదే విహెచ్‌పి కొత్త పల్లవి అందుకుంది. ఇప్పటి వరకు ఏకరూప పౌరస్మృతిని అమలు జరపాలన్న వారు జనాభా నియంత్రణ అందరికీ ఒకే విధంగా ఉండాలని, ఇద్దరు పిల్లలకు మించి ఏ మతం వారూ కనకూడదని చెబుతోంది. "ఆర్గనైజర్‌లో రాసిన తరువాత ఉమ్మడి జనాభా విధానం, ఏకరూప పౌరస్మృతి ప్రకారం అందరికీ ఇద్దరు పిల్లల నియమం ఉండాలని కోరుతున్న విహెచ్‌పి" అనే శీర్షికతో 2024 జులై 11న "ది ప్రింట్" ఆన్‌లైన్ పత్రిక ఒక వార్తను ప్రచురించింది. జనాభా అసమ తూకాన్ని నిరోధించాలని, ముస్లిం జనాభా పెరుగుదల గణనీయంగా ఉండటమే దీనికి కారణమని ఆర్గనైజర్ (ఆర్‌ఎస్‌ఎస్ పత్రిక) సంపాదకీయం లంకె పెట్టిందని దానిలో వ్యాఖ్యానించారు. విహెచ్‌పి సంయుక్త ప్రధాన కార్యదర్శి సురేంద్ర జైన్ ఆ పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ ఏకరూప పౌరస్మృతిలో ఇద్దరు పిల్లల నిబంధన కూడా చేర్చాలన్నారు.

హిందూ జాతి అంతరిస్తున్నదని, మతానికి ముప్పు వచ్చిందని, త్వరలో ముస్లిం జనాభా మెజారిటీగా మారుతుందని హిందూ మహాసభ నుంచి ఆర్‌ఎస్‌ఎస్ నాయకులంతా పదే పదే చేస్తున్న గోబెల్స్ ప్రచారం తెలిసిందే. అయితే మోహన్ భగవత్ కనీసం ముగ్గుర్ని కనాలంటూ సంఖ్యను తగ్గించారు. గతంలో మాదిరి డజన్ల కొద్దీ సంతానాన్ని కని హిందూ మతాన్ని పెంచాలంటే మొదటికే మోసం వస్తుందని, ఉన్న ఆదరణ కోల్పోతామన్న భయంతోనే ఇలా మాట్లాడుతున్నారన్నది స్పష్టం. జనాభా నియంత్రణ విధానంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, ఇతర పద్ధతులను మన ప్రభుత్వాలు ప్రోత్సహించాయి తప్ప ఒక్క హిందువులు మాత్రమే పాటించాలని, ముస్లింలు, ఇతర మతాలవారికి మినహాయింపులు ఇచ్చినట్లు చెప్పలేదు. అది కూడా స్వచ్ఛందం తప్ప ఎలాంటి నిర్బంధం చేయలేదు. మరి కాషాయ దళాలు దాన్ని ఎందుకు వక్రీకరిస్తున్నట్లు? అన్ని మతాల వారికి ఇద్దరిని మించి కనగూడదని నిబంధనలు పెట్టాలని ఎందుకు కోరుతున్నట్లు? జనాభా సమ తూకం అంటే వీరి దృష్టిలో ఏమిటి? ఏ మతం వారు ఎందరుంటే సమ తూకం ఉంటుంది? అంటే వీరు చెప్పినట్లే జనం మతాన్ని పాటించాలి, ఎందరు పిల్లల్ని కనమంటే ఆ సంఖ్యలోనే కనాలి. ఇలాంటి వారిని సహిస్తే రానున్న రోజుల్లో ఏ కులం వారు ఎంత మంది ఉండాలో కూడా వీరే నిర్దేశిస్తారన్నమాట!

ఇంతకీ ముగ్గురు పిల్లలను కనాలని కేవలం హిందువులకే చెబుతున్నారా లేక జనాభా మొత్తానికా అన్నది మోహన్ భగవత్ చెప్పలేదు. ముస్లింలు, నాలుగు వివాహాలు చేసుకొని ఎక్కువ మందిని కని హిందూ జనాభాను మించిపోవాలని చూస్తున్నారన్న ప్రచారం వాట్సాప్, ఇతర సామాజిక మాధ్యమాలలో చేస్తున్నది హిందూత్వ శక్తులే అని వేరే చెప్పనవసరం లేదు. ఇది నిజమా ? ఈ గుంపు మాటలు వాస్తవమైతే భారత్ ఎప్పుడో ముస్లిం మతస్తులతో నిండిపోయి ఉండాల్సింది. భారత ఉపఖండంలోకి ముస్లింలు, ఇస్లాం మత రాక క్రీస్తుశకం 7వ శతాబ్దంలోనే ప్రారంభమైంది. పన్నెండు వందల నుంచి 1,700 శతాబ్దం వరకు ఐదు వందల సంవత్సరాల పాటు ముస్లిం రాజుల పాలన సాగింది. తరువాత రెండు వందల సంవత్సరాలు క్రైస్తవులైన ఆంగ్లేయుల పాలన ఉంది. అయినప్పటికీ భారత్‌లో ఇప్పటికీ 80 శాతం మంది హిందువులే ఉన్నారు. బలవంతపు మత మార్పిడులు చేశారని, ఎక్కువ మంది పిల్లలను కన్నారని చెప్పిన తరువాత పరిస్థితి ఇది. ఆ ప్రచారం ఇప్పటికీ కొనసాగుతున్నందున హిందూ మతాన్ని నిలబెట్టేందుకే ముగ్గురు పిల్లలను కనాలన్నది మోహన్ భగవత్ మాటలకు అర్థం. ఎందుకంటే ఇదే భగవత్ 2022 అక్టోబరులో అందరికీ వర్తించే సమగ్ర జనాభా విధానం కావాలంటూనే మత ప్రాతిపదికన అసమతూకం ఉందని ఆందోళన వెలిబుచ్చారు. దేశంలో జనాభా పెరుగుదలను మత కోణంలో చూడటం అవాంఛనీయ వైఖరి.

ఇదే గనుక వాస్తవమైతే ముస్లిం ఛాందసులు అధికారంలో ఉన్న ఇరాన్‌లో సంతానోత్పత్తి రేటు ఏడాదికేడాది ఎందుకు తగ్గుతున్నదో ఎవరైనా చెప్పగలరా? విద్య, పట్టణీకరణ, ఆర్థిక, సామాజిక, ఆరోగ్య, శిశుమరణాలు తదితర పరిస్థితులను బట్టి తప్ప ప్రపంచంలో ఎక్కడా మత ప్రాతిపదికన పిల్లలను కనటం లేదు. తమ ఉన్మాద చర్యలకు ఉపయోగించుకోవటం తప్ప ఏ మతమూ పిల్లల బాగోగులకు బాధ్యత తీసుకోవటం లేదు. 2023లో దక్షిణ కొరియాలో సంతానోత్పత్తి 0.7 ఉండగా ఆఫ్రికాలోని నైగర్‌లో 6.1 ఉంది. ఆర్థికాభివృద్ధి, విద్య, పట్టణీకరణ తదితర అనేక అంశాలు దీన్ని ప్రభావితం చేస్తున్నాయి. పారిశ్రామిక విప్లవం ప్రారంభమైన 1,800 సంవత్సర ప్రారంభంలో ప్రపంచంలో 4.5 నుంచి 7.5 వరకు ఉంది, 1960 దశకంలో ఐదు ఉండగా 2023 నాటికి 2.3కు తగ్గింది. 2,100 నాటికి 1.8కి తగ్గుతుందని అంచనా. ఇతర అన్ని దేశాలలో మాదిరే మనదేశంలో కూడా అన్ని చోట్లా ఒకే విధంగా లేదు. కొన్ని వివరాలు చూద్దాం. 2019-21లో జరిగిన ఐదవ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం జాతీయ స్థాయిలో సంతానోత్పత్తి రేటు 2.1 ఉంటే దక్షిణాది రాష్ట్రాలలో 1.64, ఉత్తరాదిన 2.0, పశ్చిమాన 1.81, తూర్పున 2.0, మధ్య ప్రాంతంలో 2.1 ఈశాన్య ప్రాంతంలో 2.15 ఉంది. రాష్ట్రాలన్నింటా ఒకే విధంగా లేదు. బీహార్‌లో 3.02 పక్కనే ఉన్న ఉత్తర ప్రదేశ్‌లో 2.38, దాన్నుంచి ఏర్పాటు చేసిన ఉత్తరాఖండ్‌లో 1.87, పశ్చిమ బెంగాల్‌లో 1.56 పక్కనే ఉన్న ఒడిషాలో 2.14 చొప్పున ఉంది. ఒకే రాష్ట్రంలో చూస్తే గుజరాత్ గ్రామీణంలో 2.15, పట్టణాల్లో 1.63, మధ్యప్రదేశ్‌లో 2.23-1.62, తెలంగాణలో 1.95-1.63, ఆంధ్రప్రదేశ్‌లో 1.74-1.62 ఉంది.

ఎందరు పిల్లల్ని కనాలనే అంశంలో కాషాయ దళాలు మాట ఎందుకు మారుస్తున్నట్లు? సమగ్ర జనాభా విధానం ఉండాలని చెబుతున్నవారు జనాభా గురించి ఒక సమగ్ర దృష్టితో కాకుండా విద్వేష, పాక్షిక దృష్టితో ఎందుకు చూస్తున్నట్లు ? ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే అదే నిజం అవుతుందన్న గోబెల్స్ సిద్ధాంతం కొంతకాలం నడిచింది. ఇప్పుడు అదే అబద్ధాలు చెబితే కుదరదు. దేశంలో వారు ప్రచారం చేసినట్లుగా ముస్లింల జనాభా పెరగలేదు, హిందువులు అంతరించలేదు. కుటుంబ నియంత్రణ పద్ధతులను ప్రవేశ పెట్టిన వెంటనే దేశంలోని అన్ని సామాజిక తరగతులు ఒకే విధంగా స్పందించలేదు. 2015-16 జాతీయ కుటుంబ సర్వే వివరాల ప్రకారం ఎక్కువ విద్యావంతులున్న జైన్ సామాజిక తరగతిలో సంతానోత్పత్తి రేటు 1.2 శాతమే. మొత్తంగా చూసినపుడు అత్యంత పేదల్లో 3.2 ఉండగా ధనికుల్లో 1.5 మాత్రమే ఉంది. ముస్లిం సామాజిక తరగతిలో సంతానోత్పత్తి రేటు ఎక్కువగా ఉండటానికి వారు ఆలశ్యంగా మేలుకోవటమే. దానికి కుట్ర సిద్ధాంతాలతో విద్వేష ప్రచారం చేయటం తగని పని. తాజా సమాచారాన్ని చూసినపుడు సంతానోత్పత్తి రేటు తగ్గుదల హిందువులతో పోల్చితే ముస్లింలలో వేగంగా ఉంది.1992 నుంచి 2021 మధ్య కాలంలో ముస్లింలలో 4.41 నుంచి 2.36కు (2.05 మంది) తగ్గగా హిందువుల్లో 3.3 నుంచి 1.94కు (1.36 మంది) పడిపోయింది. హిందువుల్లోని దళితుల్లో 2.08, గిరిజనుల్లో 2.09, ఓబిసిల్లో 2.02 ఉంది. ఈ మూడు కాని తరగతుల్లో 1.78 ఉంది. సంతానోత్పత్తి రేటు ఎక్కువగా ఉన్న వారిలో విద్య, ఆర్థిక పరిస్థితులు మెరుగుపడే కొద్దీ సంతానోత్పత్తి రేటు తగ్గుతున్నట్లు ప్రతి సర్వే వెల్లడిస్తున్నది. అందువలన ముస్లింలను బూచిగా చూపటం మెజారిటీ ఓట్ల రాజకీయం తప్ప మరొకటి కాదు. కొస మెరుపు ఏమిటంటే ముస్లింల కంటే ఎక్కువగా రాష్ట్ర సగటు సంతానోత్పత్తి రేటు ఉత్తర ప్రదేశ్‌లో 2.47, బీహార్‌లో 3.19 ఉంది. దీని వెనుక ఏదైనా కుట్ర ఉందని ఎవరైనా చెప్పగలరా? ఆ రాష్ట్రాలు దుర్భర దారిద్ర్యంలో ఉండటమే కారణం. మైనారిటీలూ అంతే.

## భారతదేశంలో అత్యంత అందమైన విమానాశ్రయాలు ఏవో తెలుసా?











ఒక్కోసారి గమ్యం కంటే ప్రయాణం చాలా అందంగా ఉంటుందని అంటారు. దేశంలో కొన్ని విమానాశ్రయాలు ఎంతో ఆందంగా, పర్యాటకులను ఆకర్షించేలా ఉన్నాయి. ఈ ప్రదేశాలకు ప్రయాణం చాలా సరదాగా, అందంగా ఉంటుంది. మీరు విమానాలలో ప్రయాణిస్తే, ఈ రోజు మనం భారతదేశంలోని కొన్ని అందమైన విమానాశ్రయాల గురించి తెలుసుకుందాం.

లెంగ్‌పుయ్ విమానాశ్రయం: లెంగ్‌పుయ్ విమానాశ్రయం మిజోరంలో ఉన్న చాలా అందమైన విమానాశ్రయం ఇది. ఈ ఎయిర్‌పోర్ట్ దాని అందానికి చాలా ప్రసిద్ధి చెందింది. ఈ విమానాశ్రయానికి సమీపంలో పెద్ద పర్వతాలు, పచ్చదనం అందరిని ఆకట్టుకుంటుంది.

లెంగ్‌పుయ్ విమానాశ్రయం: లెంగ్‌పుయ్ విమానాశ్రయం మిజోరంలో ఉన్న చాలా అందమైన విమానాశ్రయం ఇది. ఈ ఎయిర్‌పోర్ట్ దాని అందానికి చాలా ప్రసిద్ధి చెందింది. ఈ విమానాశ్రయానికి సమీపంలో పెద్ద పర్వతాలు, పచ్చదనం అందరిని ఆకట్టుకుంటుంది.

గగ్గల్ విమానాశ్రయం: హిమాలయ పర్వత శ్రేణుల ఒడిలో ఉన్న గగ్గల్ విమానాశ్రయం భారతదేశంలోని అందమైన విమానాశ్రయాలలో ఒకటి. ఈ విమానాశ్రయం ధర్మశాల నుండి 14 కిలోమీటర్ల దూరంలో 2525 అడుగుల ఎత్తులో ఉంది. ఈ విమానాశ్రయం అందాలను చూస్తుంటే మిగతా ప్రదేశాలన్నీ మర్చిపోతారు.

గగ్గల్ విమానాశ్రయం: హిమాలయ పర్వత శ్రేణుల ఒడిలో ఉన్న గగ్గల్ విమానాశ్రయం భారతదేశంలోని అందమైన విమానాశ్రయాలలో ఒకటి. ఈ విమానాశ్రయం ధర్మశాల నుండి 14 కిలోమీటర్ల దూరంలో 2525 అడుగుల ఎత్తులో ఉంది. ఈ విమానాశ్రయం అందాలను చూస్తుంటే మిగతా ప్రదేశాలన్నీ మర్చిపోతారు.

ర్ సావర్కర్ అంతర్జాతీయ విమానాశ్రయం, పోర్ట్ బ్లెయిర్: ఇది అండమాన్ -నికోబార్ దీవుల్లో ప్రధాన విమానాశ్రయం. ఇది దాని రాజధాని పోర్ట్ బ్లెయిర్‌లో ఉంది. దీనిని పోర్ట్ బ్లెయిర్ విమానాశ్రయం అని కూడా అంటారు. ఈ విమానాశ్రయం చుట్టూ చాలా పచ్చదనం ఉంటుంది. అటువంటి పరిస్థితిలో ఇక్కడ అందరిని ఆకట్టుకునేలా ఉంటుంది.

వీర్ సావర్కర్ అంతర్జాతీయ విమానాశ్రయం, పోర్ట్ బ్లెయిర్: ఇది అండమాన్ -నికోబార్ దీవుల్లో ప్రధాన విమానాశ్రయం. ఇది దాని రాజధాని పోర్ట్ బ్లెయిర్‌లో ఉంది. దీనిని పోర్ట్ బ్లెయిర్ విమానాశ్రయం అని కూడా అంటారు. ఈ విమానాశ్రయం చుట్టూ చాలా పచ్చదనం ఉంటుంది. అటువంటి పరిస్థితిలో ఇక్కడ అందరిని ఆకట్టుకునేలా ఉంటుంది.

కుషోక్ బకులా రిన్‌పోచే విమానాశ్రయం, లడఖ్: ఇది ప్రపంచంలోని ఎత్తైన విమానాశ్రయాలలో ఒకటి. ఇది సుమారు 3256 మీటర్ల ఎత్తులో ఉంది. ఈ విమానాశ్రయం నుండి చుట్టుపక్కల ప్రదేశాలు చాలా అందంగా ఉంటాయి. చూపురులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. ఈ విమానాశ్రయం దాని అందమైన దృశ్యాల కారణంగా పర్యాటకులలో చాలా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతం చుట్టూ ఉన్న మంచుతో కప్పబడిన పర్వతాల అందమైన దృశ్యాలను మీరు చూడవచ్చు.

కుషోక్ బకులా రిన్‌పోచే విమానాశ్రయం, లడఖ్: ఇది ప్రపంచంలోని ఎత్తైన విమానాశ్రయాలలో ఒకటి. ఇది సుమారు 3256 మీటర్ల ఎత్తులో ఉంది. ఈ విమానాశ్రయం నుండి చుట్టుపక్కల ప్రదేశాలు చాలా అందంగా ఉంటాయి. చూపురులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. ఈ విమానాశ్రయం దాని అందమైన దృశ్యాల కారణంగా పర్యాటకులలో చాలా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతం చుట్టూ ఉన్న మంచుతో కప్పబడిన పర్వతాల అందమైన దృశ్యాలను మీరు చూడవచ్చు.

దబోలిమ్ విమానాశ్రయం, గోవా: ఈ విమానాశ్రయాన్ని గోవా అంతర్జాతీయ విమానాశ్రయం అని కూడా అంటారు. ఈ విమానాశ్రయం దబోలిమ్ గ్రామంలో ఉంది. ఈ విమానాశ్రయం సముద్ర తీరంలో ఉంది. దాని స్థానం కారణంగా ఇది భారతదేశంలోని అందమైన విమానాశ్రయాలలో ఒకటిగా పరిగణిస్తారు.

దబోలిమ్ విమానాశ్రయం, గోవా: ఈ విమానాశ్రయాన్ని గోవా అంతర్జాతీయ విమానాశ్రయం అని కూడా అంటారు. ఈ విమానాశ్రయం దబోలిమ్ గ్రామంలో ఉంది. ఈ విమానాశ్రయం సముద్ర తీరంలో ఉంది. దాని స్థానం కారణంగా ఇది భారతదేశంలోని అందమైన విమానాశ్రయాలలో ఒకటిగా పరిగణిస్తారు.

# 'ప్రార్థనా స్థలాల్లో సర్వే చేపట్టరాదు..' సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా ప్రార్థనా స్థలాల్లో ఎట్టి పరిస్థితుల్లో సర్వే చేయరాదని సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రార్థనా స్థలాల చట్టంపై రెండు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్రాన్ని కోరింది. కింది కోర్టులు కూడా ప్రార్థనా స్థలాల్లో సర్వేకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వరాదని సుప్రీంకోర్టు ఆదేశించింది.ప్రార్థనా స్థలాల చట్టంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశం లోని అన్ని ప్రార్థనా స్థలాల్లో వెంటనే సర్వేలు నిలిపివేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా ఆలయాలు , మసీదుల్లో సర్వేపై ఎలాంటి కొత్త కేసులను విచారణకు స్వీకరించరాదని దేశం లోని అన్ని కోర్టుకు సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. 1991 ప్రార్థనాస్థలాల చట్టంపై సుప్రీంకోర్టులో కీలకవాదనలు జరిగాయి. చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసుపై విచారణ జరిపింది. మతపరమైన అంశాల్లో ఆదేశాలు నిలిపివేయాలని కోర్టు ఆదేశించింది. ప్రార్థనా స్థలాలపై ఉన్న పెండింగ్ కేసుల విషయంలో కూడా సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చింది. కోర్టులు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేసింది.

సుప్రీం ఇచ్చిన తాజా ఆదేశాలను హిందువుల తరపున వాదిస్తున్న అనేక మంది లాయర్లు వ్యతిరేకించారు. తమ వాదనలు వినకుండా ఆదేశాలు ఇవ్వొద్దు అని కోరారు. ప్రార్థనా స్థలాల అంశంపై నాలుగు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్రానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇలాంటి కేసుల్లో పార్టీలుగా ఉన్నవాళ్లకు మరో నాలుగు వారాల అదనపు సమయాన్ని సుప్రీంకోర్టు కేటాయించింది. అశ్విని ఉపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ప్రార్థనా స్థలాల చట్టం లోని 2,3, 4 సెక్షన్లను తొలగించాలని అశ్విని ఉపాధ్యాయ పిటిషన్ వేశారు. ఉత్తరప్రదేశ్ లోని సంబాల్ జామా మసీదులో సర్వే వివాదం, మథుర శ్రీకృష్ణ జన్మభూమి వివాదం వేళ సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.

# కదల్లేకపోతున్నా.. ఆరోగ్యం క్షీణిస్తోంది.. పించన్ ఇవ్వండి





**న్యూఢిల్లీ:** 'నేను పాండవని జానపద గాయని తిజాన్ బాయిని..' అంటూ దీనంగా రాసిన లేఖ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. దేశంలోనే ప్రతిష్టాత్మక పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అవార్డులు పొందిన అంతర్జాతీయ కళాకారిణి తిజాన్ బాయి, మహాభారత ఇతిహాసంలోని పాండవుల కథలను సాంప్రదాయక గాన శైలిలో పాడారు. పాండవని శక్తివంతమైన మనోహరమైన ప్రదర్శనలకు పేరుగాంచిన తీజన్ బాయి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమె ఆర్థిక పరిస్థితి క్షీణించింది. రోజు రోజుకీ ఆమె ఆరోగ్యం క్షీణిస్తోంది. అయితే ప్రభుత్వం నుంచి అందాల్సిన పింఛన్ గత 9 నెలలుగా రావడం లేదు. దీంతో ఆమె చికిత్సపై కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ మేరకు జానపద గాయని తీజన్ బాయి స్వయంగా ప్రభుత్వానికి లేఖ రాశారు.తీజాన్ బాయి గత కొన్నేళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తీజన్ బాయి కుటుంబ సభ్యులు తెలిపారు. గత రెండు రోజుల నుంచి ఆమెకు బీపీ కూడా పెరిగింది. అయితే చికిత్స చేయించేందుకు ఆర్థిక స్తోమత లేక కుటుంబసభ్యులు నానావస్థలు పడుతున్నారు. దీనికి తోడు గత మార్చి నుంచి రూ.5వేలు పింఛను అందలేదు. ఇన్ని నెలలుగా పింఛన్ రాకపోవడంతో సరైన వైద్యం చేయించలేకపోతున్నామని కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలోనే తీజాన్ బాయి పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే రాయ్‌పూర్‌లోని సాంస్కృతిక శాఖకు లేఖ ఇంకా చేరలేదు. ఆమెకు చికిత్స అందించేందుకు ప్రత్యేక వైద్యుల బృందాన్ని నియమించామని, అయితే వారు కూడా సక్రమంగా రావడం లేదని, అప్పుడప్పుడు మాత్రమే వస్తున్నారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

ఈ క్రమంలోనే మరోసారి కలెక్టర్‌కు ఇచ్చిన దరఖాస్తులో, "నేను పాండ్వానీ జానపద గాయని పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ శ్రీమతి తీజన్ బాయి, వయస్సు 78 సంవత్సరాలు, ఛత్తీస్‌గఢ్‌లోని గనియారి, జిల్లా దుర్గ్‌కు చెందిన వారు. గత రెండు సంవత్సరాలుగా పక్షవాతం కారణంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాను. మధుమేహం, ఇతర వ్యాధుల కారణంగా నడవలేకపోతున్నాను. దినచర్యను బెడ్‌పై మాత్రమే చేయవలసి వస్తుంది. వృద్ధాప్యం, అనారోగ్య కారణాల వల్ల స్టేజ్ ప్రజెంటేషన్ ఇవ్వలేకపోతున్నాను. దీంతో తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాను. కుటుంబం, ఢిల్లీ సంగీత నాటక అకాడమీ కళాకారుల మద్దతుతో చికిత్స కష్టంగా జరుగుతోంది. ప్రస్తుతం, నా కొడుకు చనిపోవడంతో కుమార్తె భర్త అల్లుడు మీద ఆధారపడి ఉన్నాను. అతని పొదుపు కూడా చికిత్స కోసం ఖర్చు చేయాల్సి వస్తోంది. ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మందులు కొనుక్కోలేక వైద్యం చేయించుకోలేకపోతున్నాను. కావున, దయచేసి నా జీవనం, చికిత్స కోసం కళాకారులకు ఇచ్చే పెన్షన్, నెలవారీ సహాయం మొత్తాన్ని ఆమోదించవలసిందిగా వినమ్రంగా అభ్యర్థిస్తున్నాను." అంటూ పాండ్వానీ జానపద గాయని తీజన్ బాయి లేఖలో పేర్కొన్నారు.డిసెంబర్ 10వ తేదీన తన నివాసానికి వచ్చిన రాయ్‌పూర్‌లోని సాంస్కృతిక శాఖ అసిస్టెంట్ గ్రేడ్-2 రాబర్ట్‌సన్ దాస్‌కు తీజన్ బాయి ఈ దరఖాస్తును అందించారు. తీజాన్‌బాయి తన పాండ్వానీ గానంతో ప్రపంచాన్ని మైమరిపిచారు. సొంత రాష్ట్రం ఛత్తీస్‌గఢ్ తోపాటు భారతదేశానికి కీర్తి తీసుకువచ్చారు. అయితే ప్రస్తుతం గత రెండేళ్లుగా పక్షవాతం రావడంతో మంచంపై నుంచి లేచి నడవలేకపోతున్నారు. కనీస మాట్లాడలేకపోతున్నారు. తన కోడలు వేణు చేతిరాతతో రాసిన దరఖాస్తుపై బొటన వేలి ముద్ర వేసి అధికారికి విజ్ఞప్తి చేశారు.

ఈ లేఖ తర్వాత, సాంస్కృతిక శాఖ ప్రతినిధులు కోడలు వేణు నుండి ఇప్పటివరకు తీజన్ చికిత్సకు అయిన ఖర్చుల గురించి సమాచారం తీసుకున్నారు. చికిత్సకు సంబంధించిన పత్రాలు, మందుల కొనుగోలుకు సంబంధించిన ఒరిజినల్ బిల్లులను కూడా అధికారులు అడిగారు. దీంతో పాటు ఆదాయ ధృవీకరణ పత్రం, అఫిడవిట్, ఇతర ముఖ్యమైన పత్రాలను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు.. ఇక ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ రిచా ప్రకాష్ చౌదరి స్పందించారు. తీజాన్ బాయి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతుందని, ఆమెకు గత 9 నెలలుగా పింఛను అందడం లేదని తెలిపారు. ఇప్పుడు అది కూడా అందుబాటులోకి రానుంది. వీరికి ప్రభుత్వం నుంచి రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. ఆమె ఆరోగ్యంపై శ్రద్ధ వహించేందుకు హెల్త్ టీమ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. రోజూ వెళ్లి ప్రత్యేక వైద్యునితో ఫిజియోథెరపీ చేయిస్తామన్నారు. తీజాన్ బాయికి పింఛను వస్తోందని, మధ్యలో ఆమె ఖాతాలో ఏదో సమస్య ఉందని, ఇది పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర తెలిపారు.

# ఇదో రియల్ నాగిని.. తన జంట పాముని చంపేసిన యువకుడిని వెంటాడి కాటేస్తున్న పాము..



**న్యూఢిల్లీ:** పాము పగ సైన్స్ కు నమ్మకానికి సంబంధించిన వాదనలు, ప్రతి వాదనలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్‌లో ఓ విచిత్రమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇక్కడ ఓ పాము ఓ యువకుడిని వేధిస్తోంది. ఒకే పాము తమ కుమారుడిని నాలుగుసార్లు కాటేసిందని యువకుడి కుటుంబీకులు పేర్కొన్నారు. ఈ పాము కాటు ఘటన ఆ ప్రాంతమంతా చర్చనీయాంశంగా మారింది.ఇదో రియల్ నాగిని.. తన జంట పాముని చంపేసిన యువకుడిని వెంటాడి కాటేస్తున్న పాము..పాములు పగబడతాయని..తమా ప్రతీకారం తీర్చుకునే వరకూ మనుషులను వెంటాడి వేధిస్తాయని కథలు విని ఉంటారు. సినిమాల్లో చూసి ఉంటారు. అయితే ఇలాంటి నిజమైన సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్ నుంచి వెలుగులోకి వచ్చింది. ఆ గ్రామంలోని ఒక యువకుడు కర్రతో పొలంలోని జంట పాములపై దాడి చేశాడు. అయితే ఈ దాడిలో గాయ పడకుండా ఒక పాము పారిపోయింది. మరొక పాము చనిపోయింది. అప్పటి నుంచి పారిపోయిన పాము కర్రతో దాడి చేసిన యువకుడిని పదే పదే కాటేస్తూనే ఉంది. ఇప్పటి వరకు ఆ పాము యువకుడిని నాలుగు సార్లు కాటు వేసింది. దీంతో యువకుడు.. అతని కుటుంబసభ్యులు భయాందోళనకు గురవుతున్నారు.పాము భయంతో ఆ యువకుడు సొంత గ్రామం విడిచి బంధువుల ఊరికి వెళ్ళిపోయాడు. అయితే కొన్ని నెలలకు తిరిగి రాగానే పాము ఆ యువకుడిని మళ్లీ కాటు వేసింది. ఇది సవాజ్‌పూర్ కొత్వాలిలోని దేవ్‌పూర్ గ్రామానికి చెందినది. ఇక్కడ నివసించే ఆనంద్ లాల్ కుమారుడు చంద్రశేఖర్ (18) నాలుగు సార్లు పాము కాటుకు గురయ్యాడు. కొద్దిరోజుల క్రితం పొలంలో ఉన్న ఒక జంట పాములను కర్రతో కొట్టానని.. అప్పుడు ఒక పాము చనిపోయిందని.. మరొక పాము పొదల్లో దాక్కుందని చంద్రశేఖర్ చెప్పాడు.అయితే పాముని కొట్టిన విషయాన్నీ చంద్రశేఖర్ మరచిపోయాడు. అయితే పాము మాత్రం తమపై దాడి చేసిన చంద్ర శేఖర్ ని మరచిపోనట్లు ఉంది.. సమయం కోసం చూసింది. ఆగస్టు 29న పొలానికి వెళ్తుండగా దారిలో పాము కాటేసింది. వెంటనే వైద్య కళాశాలలో చికిత్స పొంది ఆరోగ్యవంతుడయ్యాడు. అక్టోబరు 15న చంద్ర శేఖర్ ఇంట్లో నిద్రిస్తుండగా పాము మళ్ళీ కాటు వేసింది. అప్పుడు మాత్రం చంద్ర శేఖర్ పరిస్థితి విషమం అయింది. దీంతో వైద్యులు లక్నోకు తరలించి చికిత్స అందించారు. కోలుకున్న తర్వాత చంద్ర శేఖర్ తన కుటుంబ సభ్యులకు తను పాముని కొట్టడం.. చనిపోవడం గురించి సమాచారం అందించాడు.కుటుంబ సభ్యులు అతనిని గ్రామం నుంచి బంధువుల వద్దకు పంపారు. అక్కడ అతను నెల రోజుల పాటు ఉండి తిరిగి వచ్చి పొలాలకు వెళుతుండగా.. నవంబర్ 21న మూడోసారి పాము కాటు వేసింది. ఈసారి కూడా సకాలంలో వైద్యం అందడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. ఆ తర్వాత కుటుంబ సభ్యులు చంద్ర శేఖర్ కు కాపలాగా ఉండి.. దోమతెరలో పడుకోబెట్టడం మొదలుపెట్టారు, అయితే డిసెంబర్ 3న ఇంట్లో దోమతెరలో నిద్రిస్తున్న సమయంలో నాలుగోసారి పాము అతని వేలిపై కాటు వేసింది. వెంటనే హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పదే పదే పాము దాడి చేయడంతో యువకుడితోపాటు అతని కుటుంబసభ్యుల్లో కలకలం రేగుతోంది.

# పిల్లల కోసం పదవీవిరమణ పథకం ఇది.. ఎలా ప్రారంభించాలంటే..



న్ సిస్టమ్(ఎన్‌పీఎస్)వాత్సల్య. ఇది పిల్లలకు ఉద్దేశించిన పథకం. పదవీవిరమణ ప్రయోజనాలను అందించే పథకం. సింపుల్ గా చెప్పాలంటే మైనర్ల కోసం ప్రారంభించిన రిటైర్ మెంట్ స్కీమ్. దీనిని ప్రారంభించేందుకు ఆన్ లైన్ ప్లాట్ ఫారం ను కూడా ఫైనాన్స్ మినిస్ట్రీ ప్రారంభించింది.

పిల్లల కోసం ఓ అద్భుతమైన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల దానిని ప్రారంభించింది. ఆ పథకం పేరు నేషనల్ పెన్షన్ సిస్టమ్(ఎన్‌పీఎస్)వాత్సల్య. ఇది పిల్లలకు ఉద్దేశించిన పథకం. పదవీవిరమణ ప్రయోజనాలను అందించే పథకం. సింపుల్ గా చెప్పాలంటే మైనర్ల కోసం ప్రారంభించిన రిటైర్ మెంట్ స్కీమ్. దీనిని ప్రారంభించేందుకు ఆన్ లైన్ ప్లాట్ ఫారం ను కూడా ఫైనాన్స్ మినిస్ట్రీ ప్రారంభించింది. ఇందు కోసం మైనర్లైన ఖాతాదారులకు పర్మినెంట్ రిటైర్ మెంట్ అకౌంట్ నంబర్(పీఆర్ఏఎన్)ను ఇస్తోంది. ఈ కొత్త పథకం భారతదేశ పదవీ విరమణ వ్యవస్థలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. ప్రారంభ దశలోనే పిల్లల ఆర్థిక భవిష్యత్తును సురక్షితం చేసే లక్ష్యంతో ఇది పనిచేస్తుంది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్డీఏ) దీనిని నిర్వహిస్తుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఎన్పీఎస్ వాత్సల్య అంటే..

తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం రిటైర్‌మెంట్ ఖాతాలో పెట్టుబడి పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకమే ఎన్పీఎస్ వాత్సల్య. ఇది చక్రవడ్డీ శక్తితో దీర్ఘకాలంలో మంచి సంపదను అందిసతుంది. ఎన్పీఎస్ వాత్సల్య ఖాతాదారులకు అనువైన విధంగా పెట్టుబడి పెట్టేందుకు అవకాశం కల్పిస్తుంది. ఇది తల్లిదండ్రులు పిల్లల తరపున సంవత్సరానికి రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టడానికి వీలు కల్పిస్తుంది. ఇది అన్ని ఆర్థిక వర్గాల కుటుంబాలకు అందుబాటులో ఉంటుంది.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ ప్రకారం, విద్య, కొన్ని వ్యాధులు, వైకల్యం కోసం 3 సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధి తర్వాత కంట్రిబ్యూషన్‌లో 25% వరకు గరిష్టంగా 3 సార్లు ఉపసంహరణ చేసుకోవచ్చు. ఖాతాదారుడికి 18 సంవత్సరాలు పూర్తయిన తర్వాత, ఎన్పీఎస్ టైర్ %- ×% సులభంగా మార్చుకోవచ్చు.

18 సంవత్సరాలు పూర్తయిన తర్వాత ఖాతాను క్లోజ్ చేయొచ్చు. అయితే మీ కార్పస్ రూ. 2.5 లక్షల కంటే ఎక్కువ ఉంటే.. కార్పస్‌లో 80% యాన్యుటీని కొనుగోలు చేయడానికి ఉపయోగించాల్సి ఉంటుంది. 20% మొత్తాన్ని ఏకమొత్తంగా విత్‌డ్రా చేసుకోవచ్చు. అదే మీ కార్పస్ రూ. 2.5 లక్షల కంటే తక్కువ లేదా సమానంగా ఉంటే మొత్తం బ్యాలెన్స్‌ను ఏకమొత్తంగా విత్‌డ్రా చేసుకోవచ్చు.

ఖాతాదారుడి మరణం సంభవించినట్లయితే, మొత్తం కార్పస్ సంరక్షకుడికి ఇస్తారు.

ఖాతాను ఎక్కడ తెరవాలి?

ఎన్పీఎస్ వాత్సల్య ఖాతాని ప్రధాన బ్యాంకులు, ఇండియన్ పోస్ట్ ఆఫీస్, పెన్షన్ ఫండ్స్ మొదలైన వాటితో కూడిన పాయింట్స్ ఆఫ్ ప్రెజెన్స్ (పీఓపీ) ద్వారా, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్ ఈ-ఎన్పీఎస్ ద్వారా తెరవవచ్చు. ఎన్పీఎస్ వాత్సల్య స్కీమ్ నకు సంబంధించిన వివరాలను ఐసీఐసీఐ బ్యాంక్ ఓ ప్రకటనలో తెలిపింది. ఖాతా ఎలా ప్రారంభించాలి? దానిలోని ఫీచర్స్ ఏమిటి అనే విషయాన్ని వివరించింది. అవేంటంటే..

అర్హత ప్రమాణాలు: పాన్ కార్డ్, ఆధార్ కార్డ్ కలిగి ఉన్న 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఏ మైనర్ అయినా అర్హులు.

కనీస సహకారం: కనీస పెట్టుబడి సంవత్సరానికి రూ. 1,000, గరిష్ట పెట్టుబడిపై పరిమితి లేదు.

పిల్లల పేరు మీద తల్లిదండ్రులు/సంరక్షకులు తమ పిల్లల తరపున పెట్టుబడి పెట్టొచ్చు.

18 సంవత్సరాల వయస్సు పూర్తయిన తర్వాత అవసరమైన కేవైసీ పత్రాలను సమర్పిస్తే.. మైనర్ ఎన్పీఎస్ ఖాతా ప్రామాణిక ఎన్పీఎస్ ఖాతాగా మారుతుంది.

ఖాతా తెరవడానికి అవసరమైన పత్రాలు..

సంరక్షకుని గుర్తింపు, చిరునామా రుజువు

సంరక్షకుడు ఎన్ఆర్ఐ అయితే మైనర్ ఎన్ఆర్ఈ/ఎన్ఆర్ఓ బ్యాంక్ ఖాతా (సింగిల్ లేదా జాయింట్).

# వ్యాపారం

## పిల్లల సంపాదనపై ఎవరు పన్ను చెల్లిస్తారు? ట్యాక్స్ నిబంధనలేంటి?




నేటి కాలంలో పిల్లలు కూడా మంచి మొత్తంలో డబ్బు సంపాదించగల అనేక మార్గాలు ఉన్నాయి. ఇన్‌కమ్ ట్యాక్స్ స్లాబ్ ప్రకారం పిల్లల సంపాదనపై ట్యాక్స్ చెల్లించాలా వద్దా? అనే ప్రశ్న తలెత్తుతుంది. మరి పిల్లల సంపాదనపై ఎలాంటి పన్ను చెల్లించాల్సి ఉంటుంది. పిల్లల సంపాదనపై తల్లిదండ్రుల బాధ్యత ఏమిటి? ఆదాయపు పన్నుకు సంబంధించిన నియమ నిబంధనలు ఏంటి? పూర్తి వివరాలు తెలుసుకుందాం..మన దేశంలో బాల కార్మికులను చట్టవిరుద్ధంగా పరిగణిస్తారు. కానీ నేడు పిల్లలు కూడా చాలా సంపాదించగలిగే అనేక మార్గాలు ఉన్నాయి. టీవీలో టాలెంట్ షోల నుండి యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫారమ్‌ల వరకు పిల్లలు చాలా సంపాదిస్తున్నారు. అయితే ఇన్‌కమ్ ట్యాక్స్ స్లాబ్ ప్రకారం.. ఈ పిల్లల సంపాదనపై ఏదైనా రకమైన పన్ను బాధ్యత తలెత్తితే, ఆ పిల్లవాడు లేదా అతని తల్లిదండ్రులు చెల్లించాల్సి ఉంటుందా? దీని గురించి ఆదాయపు పన్ను శాఖ నియమం ఏమి చెబుతుందో చూద్దాం. మైనర్‌కు రెండు రకాల ఆదాయం ఉంటుంది. మొదటిది సంపాదించిన ఆదాయం అంటే స్వయంగా సంపాదించినది. రెండవది తాను సంపాదించని ఆదాయం, కానీ పిల్లవాడికి యాజమాన్య హక్కులు ఉన్నాయి. పిల్లవాడు పోటీ లేదా రియాలిటీ షో ద్వారా, సోషల్ మీడియా ద్వారా లేదా మరేదైనా సంపాదిస్తే, అది అతని సంపాదించిన ఆదాయంగా పరిగణిస్తారు. కానీ పిల్లవాడు ఏదైనా ఆస్తి, భూమి, ఆస్తి మొదలైనవాటిని ఎవరైనా బహుమతిగా పొందినట్లయితే, అది అతని సంపాదించని ఆదాయంగా పరిగణిస్తారు. తల్లిదండ్రులు పిల్లల పేరుతో ఏదైనా పెట్టుబడి పెడితే, దానిపై వచ్చే వడ్డీని కూడా పిల్లల సంపాదించిన ఆదాయంగా పరిగణిస్తారు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 64 (మైనర్ ఆదాయానికి సంబంధించిన నియమాలను తెలియజేస్తుంది. నియమం ప్రకారం, మైనర్ సంపాదించినట్లయితే, అతను పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. అతని ఆదాయం అతని తల్లిదండ్రుల ఆదాయానికి జోడించబడింది. అప్పుడు తల్లిదండ్రులు నిర్దేశించిన పన్ను శ్లాబ్ ప్రకారం మొత్తం ఆదాయంపై ఆదాయపు పన్ను చెల్లించాలి. సెక్షన్ 10(32) ప్రకారం.. పిల్లల సంవత్సరానికి రూ. 1500 వరకు ఆదాయం పన్ను నుండి మినహాయింపు ఉంది. సెక్షన్ 64(1%ూ%) కింద అతని తల్లిదండ్రుల ఆదాయానికి ఇంతకు మించిన ఆదాయం కలుపుతారు. తల్లి, తండ్రి ఇద్దరూ సంపాదిస్తే, ఇద్దరి ఆదాయం కంటే పిల్లల ఆదాయాన్ని జోడించడం ద్వారా పన్ను లెక్కించబడుతుంది. మైనర్ లాటరీని గెలిస్తే, దానిపై 30 శాతం %ఱూ% నేరుగా కట్ చేస్తారు. అప్పుడు ఈ టీడీఎస్‌పై 10 శాతం సర్‌చార్జి విధిస్తారు. 4 శాతం సెస్ కూడా చెల్లించాల్సి ఉంటుంది.

# ఈ ఏడాది టీ20ఐలో తోపులు వీళ్లే.. లిస్ట్‌లో ముగ్గురు మనోళ్లు..




చెన్నైలో బంగ్లాదేశ్‌ను 4 రోజుల్లోనే ఓడించిన తర్వాత, ఇప్పుడు కాన్పూర్‌లో జరగనున్న సిరీస్‌లోని రెండవ, చివరి టెస్ట్ మ్యాచ్ వంతు వచ్చింది. ప్రశ్న ఏమిటంటే, కాన్పూర్‌లో భారతదేశం సాధించే రికార్డు ఏమిటి? విరాట్ కోహ్లీ ప్రదర్శన ఎలా ఉండనుంది? విరాట్ కోహ్లీ తనకు అత్యంత సన్నిహితంగా ఉన్న కాన్పూర్‌లో ఆ 5 పెద్ద రికార్డులను త్యాగం చేయగలడా? ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలంటే, కాన్పూర్ టెస్ట్‌కు సంబంధించిన మొత్తం గణాంకాలను అర్థం చేసుకోవడం ముఖ్యం.

కాన్పూర్‌లో భారత టెస్టు రికార్డ్..

కాన్పూర్‌లో భారత్ ఇప్పటివరకు 23 టెస్టులు ఆడగా, అందులో 7 మ్యాచ్‌లు గెలిచి 3 మ్యాచ్‌ల్లో ఓడింది. అంటే ఇక్కడ 13 టెస్టులు డ్రాగా ముగిశాయి. బంగ్లాదేశ్‌తో భారత్ ఇంతకు ముందు ఇక్కడ ఏ టెస్టు ఆడలేదు. అంటే కాన్పూర్‌లో రెడ్ బాల్ క్రికెట్‌లో భారత్, బంగ్లాదేశ్ తలపడడం ఇదే తొలిసారి.

కాన్పూర్‌లో విరాట్ కోహ్లీ టెస్టు ప్రదర్శన..

ఇప్పుడు కాన్పూర్‌లో భారత్ ఆడిన 23 టెస్టుల్లో విరాట్ కోహ్లి అక్కడ ఎన్ని ఆడాడు అనేది ప్రశ్న. సమాధానం 1 టెస్ట్ మ్యాచ్ మాత్రమేనని వస్తోంది. విరాట్ కోహ్లీ కాన్పూర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన ఏకైక టెస్టు ఆడాడు. అందులో అతను రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 27 పరుగులు మాత్రమే చేశాడు. అంటే, విరాట్ తొలి ఇన్నింగ్స్‌లో 9 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 18 పరుగులు చేశాడు. ఇప్పుడు కాన్పూర్‌లో కింగ్ కోహ్లి ఈ ప్రదర్శనతో రికార్డును బద్దలు కొడతాడని అస్సలు ఊహించలేం. ప్రస్తుత సిరీస్‌లో ఆడిన చివరి టెస్టులో కూడా అతని ఆటతీరు బాగాలేదు. చెన్నై టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ కలిపి 23 పరుగులు మాత్రమే చేశాడు. స్వదేశంలో 12000 పరుగులు పూర్తి చేయడమే అతను సాధించిన ఏకైక ఘనత.

కాన్పూర్‌లో ఈ రికార్డులను బద్దలు కొట్టే ఛాన్స్..

అయితే, నాణానికి మరొక వైపు ఏమిటంటే, ఇక్కడ మనం విరాట్ కోహ్లీ గురించి మాట్లాడుతున్నాం. అతను గత 20 ఇన్నింగ్స్‌లలో ఎటువంటి అంతర్జాతీయ సెంచరీని సాధించకలేదు. పేలవమైన ఫామ్‌లో ఉన్న విరాట్.. ఓ భారీ ఇన్నింగ్స్ ఆడడం ద్వారా రీఎంట్రీ ఇవ్వాల్సి ఉంటుంది. విరాట్ కాన్పూర్‌లో ఇలా చేస్తే, అతను తన పేరు మీద కొన్ని భారీ రికార్డులను సృష్టించగలడు. కాన్పూర్ మైదానంలో భారీ ఇన్నింగ్స్ ఆడడం ద్వారా డాన్ బ్రాడ్‌మాన్ 29 టెస్టు సెంచరీలను దాటేస్తాడు. ప్రస్తుతం విరాట్ టెస్టుల్లో 29 సెంచరీలు సాధించాడు. కానీ, కాన్పూర్‌లో సెంచరీ చేసిన వెంటనే బ్రాడ్‌మన్‌ను వదిలేస్తాడు. రెండో రికార్డు సచిన్‌కు సంబంధించినది. కాన్పూర్‌లో సెంచరీల పరంగా బ్రాడ్‌మన్‌ను విరాట్ అధిగమించగలిగితే, క్యాచ్‌ల పరంగా సచిన్ టెండూల్కర్‌ను అధిగమించే అవకాశం ఉంటుంది. టెస్టుల్లో సచిన్ 115 క్యాచ్‌లు అందుకున్నాడు. కాగా, విరాట్ ఇప్పటివరకు 113 క్యాచ్‌లు అందుకున్నాడు. అంటే 3 క్యాచ్‌లు పట్టిన వెంటనే విరాట్ సచిన్‌ను ఓవర్‌టేక్ చేస్తాడు.

కాన్పూర్‌లో 600 కంటే తక్కువ ఇన్నింగ్స్‌లో 27000 అంతర్జాతీయ పరుగులు చేసిన తొలి క్రికెటర్‌గా విరాట్ కోహ్లీ నిలిచే అవకాశం ఉంది. ఈ రికార్డుకు విరాట్ కేవలం 35 పరుగుల దూరంలో ఉన్నాడు. ప్రస్తుతం ఈ రికార్డు 623 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనత సాధించిన సచిన్ టెండూల్కర్ పేరిట ఉంది. టెస్టు క్రికెట్‌లో 1000 ఫోర్లు కొట్టే అవకాశం కూడా విరాట్ కోహ్లీకి ఉంది. కాన్పూర్‌లో 7వ ఫోర్ కొట్టడం ద్వారా అతను ఈ ఘనత సాధించగలడు.

# క్రీడలు

## భారత పర్యటనకు ఇంగ్లండ్ జట్టు ప్రకటన.. వన్డే, టీ20 సిరీస్ షెడ్యూల్ ఇదిగో







భారత్‌లో జరగనున్నవన్డేలు, టీ20 సిరీస్ కోసం ఇంగ్లాండ్ తమ జట్టును ప్రకటించింది. జోస్ బట్లర్ కెప్టెన్‌గా ఉన్న ఈ జట్టులో హ్యారీ బ్రూక్, లియామ్ లివింగ్‌స్టోన్ మరియు జో రూట్ వంటి కీలక ఆటగాళ్లు చోటు దక్కించుకున్నారు. ఈ పర్యటనలో ఇంగ్లండ్ జట్టు మొత్తం 5 టీ20లు, మూడు వన్డే మ్యాచ్ లు ఆడనుంది.

%ప్రస్తుతం ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ ఆడుతున్న టీమిండియా ఆ తర్వాత 2025 జనవరిలో ఇంగ్లండ్‌తో వన్డే, టీ20 సిరీస్‌లు ఆడనుంది. జనవరి 22న ప్రారంభమయ్యే టీ20 సిరీస్‌తో భారత్‌లో ఇంగ్లండ్ పర్యటన మొదలై ఫిబ్రవరి 12న చివరి వన్డేతో ముగుస్తుంది. ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. కాబట్టి ఇంగ్లండ్ మరియు వేల్స్ క్రికెట్ బోర్డు ఇప్పుడు భారత పర్యటన అలాగు ఛాంపియన్స్ ట్రోఫీకి తన జట్టును ప్రకటించింది. జట్టు కెప్టెన్సీని జోస్ బట్లర్‌కు అప్పగించగా, స్టార్ ఆటగాళ్లు హ్యారీ బ్రూక్, లియామ్ లివింగ్‌స్టోన్, ఆదిల్ రషీద్, జో రూట్, ఫిల్ సాల్ట్, మార్క్ వుడ్‌లకు కూడా జట్టులో చోటు దక్కింది. భారత్, ఇంగ్లండ్ మధ్య 3 వన్డేలు, 5 టీ20ల సిరీస్ జరగనుంది. టీ20 సిరీస్‌లో తొలి మ్యాచ్ జనవరి 22న కోల్‌కతాలో జరగనుంది. ఈ సిరీస్‌లో చివరి మ్యాచ్ ఫిబ్రవరి 2న ముంబైలో జరగనుంది. దీని తర్వాత ఫిబ్రవరి 6 నుంచి ఫిబ్రవరి 12 వరకు మూడు వన్డేల సిరీస్ జరగనుంది. తొలి వన్డే నాగ్‌పూర్‌లో, రెండో వన్డే కటక్‌లో, మూడో వన్డే అహ్మదాబాద్‌లో జరుగుతాయి. ఆ తర్వాత ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ కూడా వన్డే పద్ధతిలో జరగనుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఇరు జట్లకు ఈ సిరీస్ మంచి ప్రాక్టీస్‌గా మారనుంది.

జోస్ బట్లర్ (కెప్టెన్), జోఫ్రా ఆర్చర్, గుస్ అట్కిన్సన్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడెన్ కార్సే, బెన్ డకెట్, జామీ ఓవర్టన్, జామీ స్మిత్, లియామ్ లివింగ్‌స్టోన్, ఆదిల్ రషీద్, జో రూట్, సాకిబ్ మహమూద్, ఫిల్ సాల్ట్, మార్క్ వుడ్.

భారత్‌తో టీ20 సిరీస్ కోసం ఇంగ్లండ్ జట్టు

జోస్ బట్లర్ (కెప్టెన్), రెహాన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రేడెన్ కోర్స్, బెన్ డకెట్, జామీ ఓవర్టన్, జామీ స్మిత్, లియామ్ లివింగ్‌స్టోన్, ఆదిల్ రషీద్, సాకిబ్ మహమూద్, ఫిల్ సాల్ట్, మార్క్ వుడ్.

# సిరియా: అసద్ ప్రభుత్వం తమను వ్యతిరేకించినవారిని బంధించిన భూగర్భ చీకటి గదులు ఎలా ఉన్నాయో చూశారా



సిరియన్లు భయపడినట్లే, ప్రభుత్వ వ్యతిరేకుల్ని బంధించి హింసించారు. బీబీసీ ప్రతినిధి ఫెరస్ కిలాని, గత ప్రభుత్వం అండర్‌గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన రహస్య ప్రాంతాల్ని పరిశీలించారు. కేవలం కొద్దిమందికి మాత్రమే అనుమతి ఉన్న ప్రపంచం ఇది.సిరియా రక్షణ ప్రధాన కేంద్రంలో దేశపు నిఘా విభాగం రహస్యంగా నిర్వహించిన నెట్‌వర్క్‌ను బీబీసీ గుర్తించింది. ఒళ్లు జలదరించేలా ఉన్న ఈ నెట్‌వర్క్, దశాబ్దాల పాటు దేశాన్ని పాలించిన వారి అరాచకానికి సాక్ష్యంగా కనిపిస్తోంది.ఇందులో ఏర్పాటు చేసిన చిన్న చిన్న గదులకు బలమైన మందపాటి ఇనుప తలుపులు ఉన్నాయి. ఒకదాని తర్వాత మరొకటి వరుసగా ఉన్న గదుల్లో ఖైదీలను ఉంచేవారు.ఒక గది లోపలకు చూస్తే, అది కేవలం రెండు మీటర్ల పొడవు, ఒక మీటరు వెడల్పుతో మురికి గోడల మీద, ఎండిపోయిన మరకలు కనిపిస్తాయి.గది పైన ఏర్పాటు చేసిన చిన్న కిటికీల ద్వారా వచ్చే సూర్యరశ్మి వల్ల కొద్దిపాటి వెలుతురు వస్తుంది.బందీలను నెలల తరబడి ఈ గదుల్లోనే ఉంచి విచారణ పేరుతో హింసించేవారు.సిరియా రాజధాని డమాస్కస్‌లో రద్దీగా ఉండే కాఫర్ సౌసా డిస్ట్రిక్ట్‌లో ఇది వీధికి కొంత దిగువ భాగంలో ఉంది.ప్రతీరోజూ ఈ మార్గం గుండా వందల మంది సాధారణ సిరియన్ పౌరులు వెళుతూ వస్తూ ఉంటారు. తమ తోటి పౌరులను బంధించి, హింసించిన ప్రదేశానికి కొన్ని మీటర్ల దూరంలోనే వారు తమ రోజువారీ జీవితాన్ని గడుపుతున్నారు.నేల మాళిగలోని వరండాలో పదవి కోల్పోయిన బషర్ అల్ అసద్ చిరిగిపోయిన చిత్రాలు ఉన్నాయి. దేశంలోని గూఢచార సంస్థలు లక్షల మంది పౌరుల కార్యకలాపాలను పర్యవేక్షించడానికి ఉపయోగించే ఫైళ్లు కుప్పలు కుప్పలుగా ఉన్నాయి.ఖైదీలను ఇక్కడ కొంత కాలం ఉంచిన తర్వాత, వారిని డమాస్కస్ శివార్లలో ఉన్న భయంకరమైన సేడ్నేయా జైలులాంటి లాంగ్ టర్మ్ డిటెన్షన్ సెంటర్లకు తరలించేవారు.ఇది సిరియా గత ప్రభుత్వం నిర్వహించిన విస్తృతమైన నెట్‌వర్క్‌లో ఒక భాగం మాత్రమే.

సిరియా, డమాస్కస్, బషర్ అల్ అసద్, రెబల్స్, ఇంటెలిజెన్స్

ఫొటో క్యాప్షన్,సిరియాలో ఉన్నత వర్గాలకు చెందిన వ్యక్తుల చిరిగిన చిత్రాలు ఇప్పటికీ గోడలకు వేలాడుతున్నాయి.

2011లో అల్ అసద్‌కు వ్యతిరేకంగా పోరాటం మొదలైనప్పటి నుంచి 2024 జులై వరకు 15,102 మందిని ఈ జైళ్లలో చిత్రహింసలు పెట్టి చంపేసినట్లు స్వతంత్ర పర్యవేక్షణ గ్రూప్ సిరియన్ నెట్‌వర్క్ ఫర్ హ్యూమన్ రైట్స్ తెలిపింది.2024 ఆగస్టులోనే లక్ష 30వేల మందిని అరెస్ట్ చెయ్యడం లేదా బలవంతంగా అదుపులోకి తీసుకోవడంలాంటివి జరిగి ఉండొచ్చని ఆ సంస్థ అంచనా వేసింది.అసమ్మతిని అణచివేసేందుకు చిత్రహింసలు పెట్టడం లేదా కనిపించకుండా చెయ్యడాన్ని అల్ అసద్ ప్రభుత్వం దశాబ్దాలుగా ఒక పాలసీలాగా అమలు చేసిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ చెప్పింది.సిరియాలోని నిఘా వర్గాలు జవాబుదారీతనం లేకుండా వ్యవహరించాయని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ అభివర్ణించింది.బషర్ అల్ అసద్: కంటి డాక్టర్ 'కఠిన పాలకుడు' ఎలా కాగలిగారు.. చివరకు దేశం నుంచి ఎందుకు పారిపోయారుషర్ అల్ అసద్, రెబల్స్, ఇంటెలిజెన్స్

ఫొటో క్యాప్షన్,సర్వర్ రూమ్‌ను పరిశీలిస్తున్న బీబీసీ ప్రతినిధి ఫెరస్ కిలానిదేశ రక్షణ ప్రధాన స్థావరం నుంచి కొన్ని వందల మీటర్ల దూరంలో ఈ సంస్థ ప్రజల దైనందిన వ్యవహారాల్లో ప్రతీ చిన్న అంశం మీద కూడా నిఘా పెట్టేదని అసద్ ప్రభుత్వ వ్యతిరేకులు ఆరోపించేవారు.లోపల, మేమ ఒక కంప్యూటర్ సర్వర్ రూమ్‌ను గుర్తించాం. ఈ రూమ్‌లో నేల, గోడలు తెల్లగా ఉన్నాయి. ఇందులో ఒక దాని తర్వాత మరొకటి డేటాను నిల్వ చేసే యూనిట్లు ఉన్నాయి.డమాస్కస్‌లోని అనేక ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అయితే ఈ ప్రాంతం ముఖ్యమైనది కావడంతో దీనికి స్వీయ విద్యుత్ సరఫరా వ్యవస్థ ఉంది.డేటాను డిజిటల్‌గా స్టోర్ చేసే వ్యవస్థలు ఉన్నప్పటికీ, పేపర్ రికార్డులు కూడా భారీగా ఉన్నాయి. అవన్నీ చక్కగా అమర్చినట్లు కనిపించాయి.

గదిలో వరుసగా ఏర్పాటు చేసిన ఇనుప అరల్లో ఫైల్స్ నిండిపోయి ఉన్నాయి. మరి కొన్ని అరల్లో గది పైకప్పు వరకు నోట్‌బుక్స్ పెట్టారు.అల్ అసద్ ప్రభుత్వం కూలిపోయిన తర్వాత ఆయన పారిపోవడానికి ముందు ఇక్కడ పని చేసిన వారికి ఈ పత్రాలు, రికార్డులను ధ్వంసం చేయడానికి కూడా సమయం లేనట్లు అనిపించింది.కొన్నేళ్లుగా ఉన్న ఈ రికార్డుల్లో దేన్నీ కూడా ధ్వంసం చెయ్యలేదు. అంతే కాకుండా ఇక్కడ ఉపయోగించిన బుల్లెట్ల కాట్రిడ్జ్‌లున్న పెట్టెలను మేం గుర్తించాం.డమాస్కస్‌ను స్వాధీనంలోకి తీసుకున్న ఇస్లామిక్ మిలిటెంట్ గ్రూప్ హెచ్‌టీఎస్ ఫైటర్లు మాకు తోడుగా వచ్చారు. ఆయుధాలు ఇక్కడ ఎందుకు ఉన్నాయని నేను వారిలో ఒకరిని అడిగాను.అసద్ పాలనాకాలంలో రష్యా సహకారంతో "ప్రభుత్వ వ్యవస్థలన్నీ సిరియన్ ప్రజలకు వ్యతిరేకంగా పోరాడటంలో ప్రధాన కేంద్రాలుగా మారాయి" అని అతను మాతో చెప్పారు.సిరియా ప్రజల్ని బంధించి, చిత్రహింసలు పెట్టిన వారిపై భవిష్యత్‌లో విచారణ జరిగితే జనరల్ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ కార్యాలయం గదుల్లో గుట్టలుగా పోగు పడిన పత్రాలు, కంప్యూటర్ రికార్డులు కీలకంగా మారతాయి.అల్ అసద్ ప్రభుత్వ పాలనా కాలంలో ప్రజల్ని హింసించడం, బందీలను చంపెయ్యడంలో భాగస్వాములైన వారిని వేటాడతామని, వారికి క్షమాభిక్ష ప్రసక్తే లేదని హెచ్‌టీఎస్ నాయకుడు ఒక ప్రకటనలో వెల్లడించినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది."సిరియాలో వాళ్లెక్కడ ఉన్నా పట్టుకుంటాం. విదేశాలకు పారిపోయిన వారిని మాకు అప్పగించాలని అడుగుతాం. వాళ్లను అప్పగిస్తేనే బాధితులకు న్యాయం జరుగుతుంది" అని ఆయన టెలిగ్రామ్‌లో ఒక సందేశం పోస్ట్ చేశారు.అయితే సిరియన్ సెక్యూరిటీ నెట్‌వర్క్ విధ్వంసం దేశ సరిహద్దులను దాటి విస్తరించింది.

ఇరాక్, లెబనాన్, జోర్డాన్‌కు చెందిన అనేక ఫైళ్లను మేము అక్కడ గుర్తించాం.ఈ పత్రాలన్నీ బహిర్గతమైతే, అసద్ పాలనాకాలంలో ప్రముఖ వ్యక్తుల మధ్య సంబంధాలు, అసద్ సెక్యూరిటీ సర్వీసెస్ మధ్య సంబంధాలు కూడా బయటకు వస్తాయి. అవి ఈ ప్రాంతాన్ని కుదిపివెయ్యవచ్చు.

బషర్ అల్ అసద్ మాజీ భద్రత విభాగానికి సంబంధించి మరికొన్ని అంశాలు బహిర్గతమైతే పరిణామాలు తీవ్రంగా మారే అవకాశం ఉంది.

# సెడ్నేయా జైలు: 'ఎటుచూసినా ఉరితాళ్లు, రోజుకు 50 మందిని ఉరి తీశారు..



సిరియాలో బషర్ అల్ అసద్ పాలన అంతం కావడంతో ఇకనైనా తమ ఆత్మీయుల ఆచూకీ తెలుస్తుందేమోనన్న ఆశతో దేశంలోనే అత్యంత క్రూరమైన జైలుగా ముద్రపడిన సెడ్నేయాకు పెద్ద ఎత్తున జనం వస్తున్నారు.రాజధాని డమాస్కస్‌కు ఉత్తరాన 30 కిలోమీటర్ల దూరంలోని ఒక చిన్న పట్టణంలో 1980ల ప్రారంభంలో ఈ జైలు ఏర్పాటైంది. తమ పాలనను వ్యతిరేకించిన వారిని దశాబ్దాలుగా అసద్ కుటుంబం ఈ జైల్లో నిర్బంధించేది.ఈ జైలును హక్కుల సంస్థలు 'మానవ కబేళా'గా అభివర్ణించాయి. ఈ జైలులో 2011 సిరియా అంతర్యుద్ధం నాటి నుంచి వేలాది మంది నిర్బంధానికి, హింసకు గురయ్యారు.ఇక్కడ ఎంతో మందిని ఉరితీశారు.

సెడ్నేయా జైలును చాలా రహస్యంగా ఉంచారు, గతంలో ఎప్పుడూ ఈ జైలు లోపలి చిత్రాలు బయటికి రాలేదు.అక్కడ పనిచేసిన మాజీ గార్డులు, ఖైదీలు చెప్పిన వివరాల ఆధారంగా ఆ జైలు ఎలా ఉండేదో తెలిసేది.కానీ, హక్కుల సంఘాలు, అమెరికా విదేశీ వ్యవహారాల శాఖ సమాచారం ప్రకారం.. ఈ జైలు అసద్‌ల క్రూరమైన అణచివేతకు చిహ్నమని చెప్పొచ్చు.దశాబ్దాల పాటు సిరియన్ మిలటరీ పోలీస్, ఇంటెలిజెన్స్ నిర్వహణలో ఉంది ఈ జైలు. దీని నిర్మాణం 1980లలో ప్రారంభంలో మొదలైంది. సుమారు 1.4 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ జైలులో 1987 నుంచి ఖైదీలను నిర్బంధించడం ప్రారంభమైంది. బషర్ తండ్రి హఫీజ్ అల్ అసద్ పాలనలో తొలిసారి ఖైదీలను ఈ జైలుకి తరలించారు.ఈ జైలులో ప్రధానంగా రెండు బ్లాకులు ఉండేవి. వాటిలో ఒకటి వైట్ బిల్డింగ్. హక్కుల సంఘాలు తెలిపిన వివరాల ప్రకారం.. తమ పాలనపై విధేయత ప్రకటించని సైనిక అధికారులు, బలగాలను ఇందులో నిర్బంధించేవారు. ఆగ్నేయ దిశలో ఎల్ ఆకారంలో ఈ బ్లాక్ ఉంటుంది.రెండోది రెడ్ బిల్డింగ్. దీన్ని ప్రధాన జైలుగా చెబుతారు. తమ రాజకీయ ప్రత్యర్థుల (తొలినాళ్లలో ఇస్లామిస్ట్ గ్రూపుల సభ్యులు)ను నిర్బంధించేవారు. వై ఆకారంలో ఉండే ఈ భవన సముదాయం.. మధ్యలో కేంద్రంలా ఉండి, మూడు భాగాలు ఫ్యాన్ రెక్కల్లా విస్తరించినట్లు కనిపిస్తుంది. ఈ రెండు భవన సముదాయాల మధ్య కనీసం 10 వేల నుంచి 20 వేల మంది ఉండొచ్చని జైలు నుంచి విడుదలైన ఖైదీలు చెప్పినట్లు హక్కుల సంఘాలు తెలిపాయి.డజన్ల కొద్దీ జైలు గదులు, సీసీటీవీ స్క్రీన్‌లతో నిండిన ఒక పెద్ద నిఘా గది ఉన్నట్లు చూపుతున్న జైలు వీడియోలు ఆదివారం నుంచి ఆన్‌లైన్‌లో కనిపిస్తున్నాయి.2011 సిరియా అంతర్యుద్ధం ప్రారంభమైన తర్వాత బషర్ అల్ అసద్ పాలనకు వ్యతిరేకంగా నిరసనల్లో పాల్గొన్న వారిని నిర్బంధించడం కోసం వైట్ బిల్డింగ్ నుంచి ఖైదీలను ఖాళీ చేయించారని జైల్లో పనిచేసిన మాజీ గార్డులు చెప్పినట్లు 2017లో విడుదల చేసిన నివేదికలో ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ పేర్కొంది.'2011 తర్వాత సెడ్నేయా సిరియాలో ప్రధాన రాజకీయ జైలుగా మారింది" అని మాజీ అధికారి ఒకరు చెప్పారని ఆమ్నెస్టీ తెలిపింది.రెడ్ బిల్డింగ్‌లో బందీలుగా ఉన్నవారిని తరచూ హింసించేవారని, తీవ్రంగా కొట్టడంతో పాటు రేప్ చేయడం, ఆహారం, వైద్యసాయం అందకుండా చేయడం వంటివి చేసేవారని మాజీ ఖైదీలు సాక్ష్యం చెప్పినట్లు ఆమ్నెస్టీ తన నివేదికలో పేర్కొంది.రెడ్ బిల్డింగ్‌లో ఉన్న ఖైదీలను ఉరి తీసేందుకు వైట్ బిల్డింగ్ కిందనున్న గదికి తీసుకెళ్లేవారని, దానిని వారు "ఎగ్జిక్యూషన్ రూమ్(ఉరితీసే గది)"గా చెప్పారని ఆమ్నెస్టీ తెలిపింది."మధ్యాహ్నం భోజనం సమయానికి ఉరి తీయాల్సిన వారి జాబితా వచ్చేది. ఉరి తీయాల్సిన వారిని బలగాలు బేస్‌మెంట్‌లోని ఒక సెల్‌కు తీసుకెళ్తాయి, కొన్నిసార్లు 100 మంది వరకు ఉండేవారు, అక్కడ వారిని కొట్టేవారు" అని అక్కడి మాజీ గార్డు చెప్పారు.రెడ్ బిల్డింగ్‌లోని బందీలను అర్ధరాత్రి నుంచి తెల్లవారుజామున 3 గంటల మధ్యలో అక్కడికి తీసుకెళ్లేవారని ఖైదీలు ఆమ్నెస్టీకి చెప్పారు.ఖైదీల కళ్లకు గంతలు కట్టి, మెట్లు దించుతూ వైట్ బిల్డింగ్‌లో ఆగ్నేయం వైపునున్న "ఉరితీసే గది"కి తీసుకెళ్లి, అక్కడ పది తాళ్లు బిగించి వున్న ఒక మీటర్ ఎత్తైన ప్లాట్‌ఫాంపైకి తీసుకెళ్లి ఉరితీసేవారని చెప్పారు.2012లో ఆ గదిని మరింత విస్తరించినట్లు, మరో 20 ఉరితాళ్లతో రెండో ప్లాట్‌ఫాం నిర్మించినట్లు ఆమ్నెస్టీ పేర్కొంది.అసద్ పాలన అంతమైన తర్వాత రెబల్స్ అనుబంధ మీడియా విడుదల చేసిన ఫుటేజీలో అక్కడి గదుల్లోని డజన్ల కొద్దీ ఉరితాళ్లు కనిపించాయి.2011 నుంచి 2018 మధ్యకాలంలో దాదాపు 30 వేల మందికి పైగా ఖైదీలు ఉరి, చిత్రహింసలు, వైద్యసాయం అందకపోవడం, ఆకలితో అలమటించడం వంటి కారణాలతో చనిపోయి ఉంటారని మానవ హక్కుల సంఘాలు అంచనా వేశాయి.2018 నుంచి 2021 మధ్య కనీసం 500 మందిని ఉరితీసి ఉంటారని ఇటీవల జైలు నుంచి విడుదలైన వారు చెప్పిన దానిని బట్టి అర్థమవుతోందని ది అసోసియేషన్ అండ్ డీటెయినీస్ ఇన్ సిరియా ప్రిజన్ (ఏఎండీఎస్‌పీ) 2022లో తెలిపింది.మృతదేహాల దహనానికి 2017లో అక్కడ ఒక స్మశానవాటికను కూడా నిర్మించినట్లు అమెరికా విదేశీ వ్యవహారాల శాఖ చెబుతోంది.వైట్ బిల్డింగ్‌కు ఆనుకుని ఉన్న ఒక చిన్న రెక్కలాంటి నిర్మాణాన్ని పైచిత్రంలో చూడొచ్చు.సెడ్నేయా జైల్లో జరుగుతున్న సామూహిక హత్యలను కప్పిపుచ్చే ప్రయత్నాల్లో భాగంగా దీనిని నిర్మించినట్లు విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు.అమెరికన్ నిఘా వర్గాలు విడుదల చేసిన శాటిలైట్ చిత్రాలు ఒక నిర్మాణాన్ని చూపుతున్నాయి. అందులో కనిపిస్తున్న చిన్న భవనాన్నే స్మశానవాటికగా మార్చినట్లు వారు చెబుతున్నారు.భవనంపై మంచు కరిగిపోయిన ఆనవాళ్లు కూడా తమ వాదనలకు బలం చేకూరుస్తున్నాయని అమెరికా అధికారులు తెలిపారు. అప్పట్లో, ఆ జైలులో రోజుకు కనీసం 50 మందిని ఉరితీసి ఉంటారని అంటున్నారు.ఏఎండీఎస్‌పీ 2022లో విడుదల చేసిన నివేదిక ప్రకారం.. జైలు లోపల అంతర్గత భద్రతను మిలటరీ పోలీసు విభాగం పర్యవేక్షిస్తుండగా, జైలు వెలుపల 200 మంది మిలటరీ సిబ్బందితో పాటు 250 మంది మిలటరీ ఇంటెలిజెన్స్ బలగాలు పెట్రోలింగ్ విధుల్లో ఉండేవి.పాలకులకు అత్యంత విధేయులైన ఆర్మీ మూడో డివిజన్‌లోని 21వ బ్రిగేడ్ బలగాలను జైలు రక్షణ కోసం ఎంపిక చేశారు. అధ్యక్షుడు బషర్ అల్ అసద్ వర్గమైన అలవైట్ మైనారిటీ వర్గానికి చెందిన వారు ఆ సైనికులకు కమాండింగ్ అధికారులుగా ఉండేవారు.అసద్ పాలన ముగిసిన తర్వాత జైలు సరిహద్దుల దగ్గరికి వెళ్లవద్దని ప్రజలకు హెచ్చరికలు వచ్చాయి. జైలు బయట భారీగా తవ్వకాలు జరుగుతున్నాయని మానవ హక్కుల సంఘాలు చెబుతున్నాయి. జైలు చుట్టూ యాంటీ ట్యాంక్ మైన్స్, లోపల యాంటీ పర్సనల్ మైన్స్ ఉన్నాయి.జైలు చుట్టూ ముళ్ల తీగలతో ఎత్తైన గోడలు ఉన్నాయని సిరియన్ సివిల్ డిఫెన్స్ గ్రూప్ వైట్ హెల్మెట్స్ షేర్ చేసిన చిత్రాలు చూపిస్తున్నాయి. చుట్టూ గార్డు టవర్లు కూడా ఉన్నాయి. అంతర్జాతీయ గ్రూపుల నుంచి వచ్చిన ఆరోపణలను అసద్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ఖండిస్తూ ఉండేది. అవన్నీ అవాస్తవమని, రుజువులు లేకుండా చేస్తున్న ఆరోపణలని పేర్కొనేది.తమ కుటుంబీకులను సెడ్నేయాలో ఉంచారని చాలామంది నమ్ముతున్నారు. అసద్ పాలన అంతం కావడంతో ఇకనైనా తమ ఆత్మీయుల ఆచూకీ తెలుస్తుందేమోనన్న ఆశతో బంధువులు ఎదురుచూస్తున్నారు.

## ప్రపంచంలోని చివరి రహదారి.. ఒంటరిగా ప్రయనించడంపై నిషేధం.. కారణం తెలిస్తే షాక్



ఐరోపా: ఓ దేశంలోని రోడ్డుపై ఒంటరిగా ప్రయాణించడం నిషేధం. ప్రమాదకరమైన వాతావరణం, భౌగోళిక స్థానం కారణంగా ఒంటరిగా ఆ రోడ్డుమీద ప్రయాణించడాన్ని ప్రభుత్వం నిషేధించింది. 129 కి.మీ పొడవైన రహదారి నార్వే లో ఉంది. ఇది 69 హైవే .. దీనిని ప్రపంచం చివరి రహదారిగా పిలుస్తారు. దీనికి కారణం తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఉత్తర ధ్రువానికి దగ్గరగా ఉన్న ఈ రహదారి శీతాకాలంలో మంచుతో కప్పబడి ఉంటే వేసవిలో భారీ వర్షాలు కురుస్తుంది. భద్రతా కారణాల దృష్ట్యా ఈ రహదారిపై ప్రయాణించే విషయంలో నిషేధాజ్ఞలు ఉన్నాయి.%ఒంటరిగా ప్రయాణించాలంటే భయపడే రహదారి ఒకటి ఉందని మీకు తెలుసా.. ఈ రహదారిపై ఎవరూ ఒంటరిగా వెళ్లడానికి అనుమతించరు. ఇలాంటి రోడ్డు ప్రపంచంలో ఒకటే ఉంది. అది నార్వేలోని %జు%-69 రహదారి. ఇది ప్రపంచంలోని చివరి రహదారిగా పరిగణించబడుతుంది. ఈ రహదారి పశ్చిమ ఐరోపాకు ఉత్తరాన ఉంది. దీని పొడవు 129 కిలోమీటర్లు. ఈ రహదారి ఐరోపాలోని చివరి బిందువు అయిన నార్త్ కేప్‌కు దారి తీస్తుంది. ఇక్కడ వాతావరణం చాలా అనూహ్యంగా మారుతుంది. అత్యంత ప్రమాదకరమైనదిగా పరిగణించబడుతుంది. కనుక ఈ రహదారిపై ఒంటరిగా ప్రయాణించడం నిషేధించబడింది. ఈ రోడ్డు ప్రత్యేకత ఏంటంటే..ఈ రహదారి ఉత్తర ధ్రువానికి చాలా దగ్గరగా ఉంటుంది. శీతాకాలంలో ఇది పూర్తిగా మంచుతో కప్పబడి ఉంటుంది. కనుక ప్రయాణం కొంచెం కష్టంగా ఉంటుంది.ఈ దారిలో నడుస్తుంటే చుట్టూ మంచుతో పాటు సముద్రం ఆకాశాన్ని తాకుతున్నట్లు ఉండే దృశ్యాన్ని చూడవచ్చు. వేసవిలో భారీ వర్షాలు కురుస్తాయి. శీతాకాలంలో మంచు కురుస్తుంది. ఈ రహదారిని 1999 జూన్‌లో నిర్మించారు. ఇక్కడికి చేరుకోవాలంటే ముందుగా పడవ సాయం తీసుకోవాలి. నార్వేలో 6 నెలలు సూర్యుడు ఉదయించడు. కనుక 6 నెలలు చీకటిగా ఉంటుంది. మిగిలిన 6 నెలలు సూర్యుడు కనిపిస్తాడు.ఇది చాలా ప్రమాదకరమైన ప్రదేశం కావడంతో పాటు వాతావరణంలో వేగంగా వచ్చే మార్పుల కారణంగా ఈ రోడ్డులో ఒంటరిగా వెళ్లడం నిషేధమని.. ఈ రోడ్డులో ప్రయాణించాలనుకుంటే ముగ్గురు లేదా నలుగురు ఇలా కొంత మంది కలిసి బృందంగా వెళ్ళాలని అధికారులు సూచిస్తారు.

## యునెస్కో సాంస్కృతిక వారసత్వ హోదాను సొంతం చేసుకున్న వెయ్యి ఏళ్ల నాటి డ్రింక్.. ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా..



జపనీస్ సుషీ గురించి ప్రతి ఒక్కరికీ తెలుసు. అయితే యునెస్కో కల్చరల్ హెరిటేజ్ హోదా పొందిన జపాన్‌కు చెందిన ప్రసిద్ధ పానీయం గురించి మీకు తెలుసా..! వెయ్యి ఏళ్ల క్రితం నాటి ఈ ఆల్కహాల్ బేస్డ్ డ్రింక్ తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి.%ప్రపంచంలోని వివిధ దేశాలకు సొంత సంప్రదాయాలు, విభిన్న వంటకాలు ఉన్నాయి. అటువంటి దేశాలకు చెందిన కొన్ని వంటకాలను ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల వారు ఇష్టపడతారు. చైనా స్ప్రింగ్ రోల్స్, ఇటలీ పిజ్జా, జపాన్ సుషీ వంటివి. అయితే జపాన్‌లో సుషీ మాత్రమే కాదు.. చాలా ఇష్టపడే పానీయం కూడా ఉంది. ఈ పానీయానికి యునెస్కో బుధవారం సాంస్కృతిక వారసత్వ హోదాను ఇచ్చింది. దీన్ని బట్టి జపాన్ పానీయం ఎంత ప్రసిద్ధి చెందిందో.. ఎంత మంది ఎంతగా ఇష్టపడుతున్నారో ఊహించవచ్చు.

అవును జపాన్ లోని ఈ ప్రసిద్ధ పానీయం పేరు 'సాకే'. ఈ పానీయం యునెస్కో నుంచి సాంస్కృతిక వారసత్వ హోదా జాబితాలో చోటు సంపాదించుకుంది. ఈ జపాన్ కు చెందిన సాక్ డ్రింక్ ని చాలా ఇష్టపడతారు. అక్కడ జరిగే చాలా ఈవెంట్‌లలో ఈ డ్రింక్ తప్పనిసరి. దీనిని సాంప్రదాయ పద్ధతిలో తయారు చేస్తారు. దీనిని తాగడానికి ఓచోకో (చిన్న గాజు)ని ఉపయోగిస్తారు. ఒక్క సిప్‌లో సాకే ను తాగేస్తారు.సాకే డ్రింక్ అనేది ఒక రకమైన మద్యం. దీని తయారీకి జపాన్‌కు చెందిన బ్రౌన్ రైస్‌ని ఉపయోగిస్తారు. దీనిని తయారుచేయడానికి.. బియ్యం పై పొర తొలగిస్తారు. దీని తరువాత బియ్యాన్ని కడుగుతారు. బియ్యాన్ని కడిగిన తర్వాత ఆ బియ్యాన్ని పులియబెడతారు. ఈ మొత్తం ప్రక్రియ తర్వాత ఆల్కహాల్ పులిసిన బియ్యానికి జోడిస్తారు.జపనీస్ సాకే డ్రింక్.. ఒక రకమైన మద్యం. అయితే ఈ మద్యాన్ని తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ సాకే డ్రింక్ లో అధిక మొత్తంలో అడెనోసిన్ ఉంటుంది, ఇది రక్త నాళాల సంకోచాన్ని తగ్గిస్తుంది. అంతేకాదు ఇందులో గ్లుటామైడ్ ఆమ్లం, అర్జినిన్ ఉన్నాయి. ఇది రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. దీనిలో లభించే పెప్టైడ్స్ రక్తపోటు, మధుమేహాన్ని సమతుల్యంగా ఉంచడంలో కూడా సహాయపడతాయి. దీనితో పాటు ఈ డ్రింక్ ను తాగడం వల్ల చర్మానికి గ్లో వస్తుంది. చర్మం రంగు మారకుండా చేస్తుంది. జపాన్‌లో ఇది చాలా ఇష్టపడటానికి.. ఎక్కువగా ఈ డ్రింక్ ప్రజాదరణ పొందటానికి ఇదే కొన్ని కారణాలు అని చెప్పవచ్చు.

## 2025లో పెను యుద్ధాలు.. భయపెడుతున్న బాబా వంగా జోస్యాలు ఇవే!

'బాబా వంగా'గా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన వాంజెలియా పాండేవా గుష్టెరోవా అనే బల్గేరియా అంధ ఆధ్యాత్మికవేత్త గురించి అందరికీ తెలిసిందే. ఆమె చెప్పే జోస్యాలు నిజమవుతాయనే భావన ఇందుకు కారణంగా ఉంది. కాగా, మరికొన్ని రోజుల్లోనే ఆరంభమవనున్న నూతన సంవత్సరం 2025కి సంబంధించి బాబా వంగా చెప్పిన జోస్యాలు చర్చనీయాంశంగా మారాయి. అంతర్జాతీయంగా అశాంతిని రాజేసేవి, విధ్వంసాలకు మూలమయ్యే అంచనాలు ఉండడం ఆందోళన కలిగిస్తోంది.

పశ్చిమ దేశాల్లో యుద్ధం పుడుతుందని, పెను విధ్వంసం జరుగుతుందని బాబా వంగా అంచనా వేశారు. "సిరియా పతనం ముగిసిన వెంటనే పశ్చిమ, తూర్పు దేశాల మధ్య భారీ యుద్ధం ఉండొచ్చు. వసంతకాలంలో యుద్ధం ఆరంభమవుతుంది. మూడవ ప్రపంచ యుద్ధం ఉంటుంది. తూర్పులో మొదలయ్యే యుద్ధం పశ్చిమాన్ని నాశనం చేస్తుంది" అని బాబా వంగా జోస్యం చెప్పినట్టు 'డైలీ స్టార్' కథనం పేర్కొంది. సిరియా విజేత కాళ్ల మీద పడుతుందని, అయితే ఒక్కరు కాదని పేర్కొంది.

2025లో గ్రహాంతర వాసులతో మానవులకు కాంటాక్ట్ ఏర్పడవచ్చని బాగా వంగా అంచనా వేశారు. ఈ పరిణామం బహుశా ప్రపంచ సంక్షోభానికి లేదా అంతానికి దారి తీయవచ్చని హెచ్చరించారు. కాగా, గ్రహాంతర వాసులకు సంబంధించిన అన్ని ఫైల్స్‌ను విడుదల చేస్తానంటూ డొనాల్డ్ ట్రంప్ వాగ్దానం చేసిన నేపథ్యంలో ఈ జోస్యానికి ప్రాధాన్యత ఏర్పడింది.ఇక 2025 చివరి నాటికి టెలిపతి అందుబాటులో వస్తుందని, మనుషులు నేరుగా మెదడు నుంచి మెదడు మధ్య సంభాషణ జరుపుకుంటారని పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ విప్లవాత్మక మార్పులు తీసుకొస్తుందని బాగా వంగా పేర్కొన్నారు. అంతేకాదు 2025లో ముఖ్యమైన శాస్త్రీయ ఆవిష్కరణలు ఉంటాయని పేర్కొన్నారు.